ప్రతి నిత్యం తాజా వార్తలతో నిజాలు నిగ్గు తేలుస్తూ, సమకాలీన అంశాలను విశ్లేశిస్తూ ముస్తాబయి మీ ముందుకు వస్తున్న అక్షరం తెలుగు దినపత్రిక
సుఫల అక్షరం
తెలుగు దినపత్రిక సామాన్యుడి అస్త్రం
Your Ad Here.
ప్రకటనలకు (అడ్వర్టైస్‌మెంట్) కొరకు సంప్రదించండి
EDITOR & PUBLISHER: 9391690609, OFFICE: 7893003409.
aksharamtsnews@gmail.com .... www.aksharamtelugudaily.com

www.aksharamtelugudaily.com RNI NO: TELTEL/2018/75419

# సుఫల అక్షరం
సామాన్యుడి అస్త్రం తెలుగు దినపత్రిక
SUPHALA AKSHARAM

WEDNUSDAY 26TH NOVEMBER 2025 EDITOR : SHAIK YACOOB PASHA PAGES : 12 VOLUME : 08 ISSUE : 236 COST : 3\- KHAMMAM, TELANGANA

బుధవారం 26 నవంబర్ 2025 ఎడిటర్ : షేక్ యాకూబ్ పాషా పేజీలు : 12 సంపుటి : 08 సంచిక : 236 వెల : రూ.3/- ఖమ్మం, తెలంగాణ

CIRCULATED BY : ADILABAB,, A SIFABAD, BHADRADRI KOTHAGUDEM, HYDERABAD, JAGITYAL, JAYASHANKER, JOGULABMA, KAMAREDDY, KHAMMAM, MAHABUBABAD, MAHABOODNAGAR, MANCHIRYAL, MEDCHAL, MALKAJGIRI, NAGARKARNOOL, NALGONDA, NIRMAL, NIJAMABAD, RAJANNA SIRICILLA, RANGAREDDY, SANGA REDDY, SIDDIPET, SURYAPET, VIKARABAD, WANAPARTHY, WARANGAL (RURAL), WARANGAL (URBAN), YADADRI

## ఢిల్లీ పేలుడు ఘటనలో కీలక విషయాలు

**బర్హాన్ వని మృతికి ప్రతీకారంలో ఉమర్**

న్యూఢిల్లీ,నవంబర్25 దేశ రాజధాని ఢిల్లీలోని ఎర్రకోట వద్ద నవంబర్ 10వ తేదీన కారు బాంబు దాడి జరిగిన ఘటనలో ఉమర్ ఉన్ నబీ అనే డాక్టర్ ఆత్మాహుతి దాడికి పాల్పడ్డాడు. దర్యాప్తు అధికారులు ఇప్పటి వరకు అరెస్ట్ అయిన టెర్రరిస్టులను విచారించగా పలు సంచలన విషయాలు వెలుగులోకి వచ్చినట్లు తెలుస్తోంది. 2016లో

➤ 2వ పేజిలో..

## జిహెచ్ఎంసి పరిధి మరింత విస్తరణ

- ఓఆర్ఆర్ లోపలా, బయట ఉన్న మున్సిపాలిటీల విలీనం
- మొత్తం 27 మున్సిపాలిటీలను జిహెచ్ఎంసిలో విలీనం
- కొత్తగా మరో విద్యుత్ డిస్కమ్ ఏర్పాటుకు నిర్ణయం
- ఎన్‌టిపిసి ఆధ్వర్యంలో రామగుండంలో పవర్ ప్లాంట్ ఏర్పాటు
- పంప్డ్ స్టోరేజ్ విద్యుత్ విభాగంలో పెట్టుబడులకు ఆహ్వానం
- తెలంగాణ కేబినేట్ కీలక నిర్ణయాలు



హైదరాబాద్,నవంబర్25 అక్షరం న్యూస్)

జీహెచ్ఎంసీని విస్తరించేందుకు తెలంగాణ కేబినెట్ ఆమోదం తెలిపింది. హైదరాబాద్‌ను ఆనుకుని ఉన్నా 27 మున్సిపాలిటీలను జీహెచ్ఎంసీలో విలీనం చేయాలని నిర్ణయించింది. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అధ్యక్షతన సమావేశమైన మంత్రివర్గం సుమారు 4 గంటలకుపైగా వివిధ అంశాలపై చర్చించింది. రాష్ట్ర మంత్రి వర్గం తీసుకున్న నిర్ణయాలను డిప్యూటి సిఎం,మంత్రి శ్రీధర్‌బాబు,జూపల్లి కృష్ణారావులు మీడియాకు వెల్లడించారు. హైదరాబాద్ తెలంగాణ కోర్ అర్బన్ ఏరియా పరిధిలోని మున్సిపాలిటీలు, కార్పొరేషన్లన్నీ జీహెచ్ఎంసీలో విలీనం చేయాలని కేబినెట్ నిర్ణయం తీసుకుంది. ఔటర్ రింగ్ రోడ్ లోపల, బయట, ఓఆర్ఆర్‌ను ఆనుకొని ఉన్న 27 అర్బన్ లోకల్ బాడీస్ (మున్సిపాలిటీ, కార్పొరేషన్లను) జీహెచ్ఎంసీలో విలీనం చేసేందుకు కేబినెట్ ఆమోదం తెలిపింది. పెద్ద అంబర్‌పేట్, జల్‌పల్లి, శంషాబాద్, తుర్కయంజాల్, మణికొండ, నార్సింగి, ఆదిభట్ల, మేడ్చల్, నాగారం, దమ్మాయిగూడ, పోచారం, ఘట్‌కేసర్, గుండ్లపోచంపల్లి, తూం కుంట, తుక్కుగూడ, కొంపల్లి, దుండిగల్, బొల్లారం, తెల్లాపూర్, అమీన్‌పూర్, బడంగ్‌పేట్, బండ్లగూడ జాగీర్, మీర్‌పేట, బోడుప్పల్, నిజాంపేట్, పీర్జాదిగూడ, జవహర్‌నగర్ మున్సిపాలిటీలను జీహెచ్ఎంసీలో విలీనం చేయాలని నిర్ణయించినట్లు తెలిపారు. దీంతో హైదరాబాద్ పరిధి మరింత పెరుగుతందన్నారు. అంతేకాకుండా మరో విద్యుత్ డిస్కమ్ ఏర్పాటుకు క్యాబినెట్ ఆమోదం తెలిపిందని మంత్రులు తెలిపారు. కొత్త డిస్కమ్ పరిధిలోకి లిఫ్ట్ ఇరిగేషన్ కనెక్షన్లు, హైదరాబాద్ మెట్రో వాటర్ సప్లై, వ్యవసాయ కనెక్షన్లు, మిషన్ భగీరథ కనెక్షన్లు వస్తాయన్నారు. వచ్చే పదేళ్లలో విద్యుత్ డిమాండ్‌కు అవసరమైన ఏర్పాట్లపై చర్చినట్లు వివరించారు. ఈ క్రమంలోనే 3వేల మెగావాట్ల సోలార్ విద్యుత్ కొనుగోలు చేయాలని, ఈ మేరకు త్వరలోనే టెండర్లు పిలవాలని నిర్ణయించినట్లు చెప్పారు. ఈ క్రమంలో 2 వేల మెగావాట్ల పంప్డ్ స్టోరేజ్ విద్యుత్ కొనుగోలుకు కేబినేట్ ఆమోదించింది. పంప్డ్ స్టోరేజ్ విద్యుత్ విభాగంలో పెట్టుబడుల ఆహ్వానించాలన ఇనిర్ణయించారు. రాష్ట్రంలో పలు

➤ మిగతా 2వ పేజిలో..




## మోగిన స్థానిక ఎన్నికల నగారా

- మూడు విడతల్లో ఎన్నికల నిర్వహణ
- డిసెంబర్ 11, 14, 17 తేదీల్లో పోలింగ్
- అమల్లోకి వచ్చిన ఎన్నికల కోడ్
- రాష్ట్ర ఎన్నికల కమిషనర్ రాణి కుముదిని వెల్లడి

హైదరాబాద్,నవంబర్25అక్షరం న్యూస్)

తెలంగాణలో పంచాయతీ ఎన్నికల నగారా మోగింది. మూడు దశల్లో ఎన్నికలు నిర్వహించనున్నారు. ఈ మేరకునోటిఫికేషన్‌ను రాష్ట్ర ఎన్నికల కమిషన్ విడుదల చేసింది. మంగళవారం సాయంత్రం నిర్వహించిన మీడియా సమావేశంలో రాష్ట్ర ఎన్నికల కమిషనర్ రాణి కుముదిని ఈ మేరకు వివరాలు వెల్లడించారు. మొత్తం మూడు విడతల్లో ఎన్నికలు నిర్వహించబోతున్నట్లు చెప్పారు. డిసెంబర్ 11, 14, 17 తేదీల్లో పోలింగ్

➤ మిగతా 2వ పేజిలో..



## భారతీయ సాంస్కృతిక చైతన్యానికి సాక్షి అయోధ్య

- రామాలయ నిర్మాణ యజ్ఞానికి నేటితో పూర్ణాహుతి
- ధర్మ ధ్వజం భారతీయ సంస్కృతి పునర్వికాసానికి చిహ్నం
- ధ్వజారోహణతో శతాబ్దాల నాటి గాయాలు మానిపోయాయి
- అయోధ్య రామాలయ ధ్వజారోహణంలో ప్రధాని మోడీ

అయోధ్య,నవంబర్25 భారతీయ సాంస్కృతిక చైతన్యానికి సాక్షిగా అయోధ్య నిలిచిందని దేశ ప్రధాని నరేంద్ర మోదీ తెలిపారు.

అయోధ్య రామాలయం శిఖరంపై జెండాను ఎగురవేసిన అనంతరం ప్రధాని నరేంద్ర మోదీ ప్రసంగించారు. జై శ్రీరామ్ నినాదంతో ప్రధాని మోదీ తన ప్రసంగాన్ని ప్రారంభిం చారు. రామభక్తుల సంకల్పం

➤ మిగతా 2వ పేజిలో..

## భారతీయుల 500 ఏళ్ల కల నెరవేరింది

- అయోధ్య కోసం ఎందరో త్యాగాలు ..బలిదానాలు
- వారి ఆత్మలకు నేటితో శాంతి చేకూరుతుంది
- ధ్వజారోహణ్ కార్యక్రమంలో ఆర్ఎస్ఎస్ చీఫ్ మోహన్ భగవత్



అయోధ్య,నవంబర్25( అక్షరం న్యూస్)

అయోధ్య రామాలయ నిర్మాణం కోసం ఎందరో త్యాగాలు చేశారని, వారి ఆత్మలు ఈరోజు సంతోషంగా ఉంటాయని రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ చీఫ్ మోహన్ భాగవత్ అన్నారు. అయోధ్యలో బాలరాముడి ఆలయ శిఖరంపై ప్రధానమంత్రి మోదీతో కలిసి కాషాయ జెండాను ఆయన ఆవిష్కరించారు. అనంతరం మాట్లాడుతూ, ఈరోజు ఎంతో శుభదినమని, ఈ క్షణాల కోసం, రామాలయ నిర్మాణం కోసం ఎందరో త్యాగాలు చేశారని, వారి ఆత్మలకు నేటితో శాంతి చేకూరిందని అన్నారు. 'మహంత్ రాజచంద్ర దాస్ మహరాజ్, దాల్మియా, అశోక్ సింఘాల్ సహా అనేక మంది సాధువులు, విద్యార్థులు, అన్నిరంగాలకు చెందిన ప్రజలు ప్రాణత్యాగాలు చేశారు. ఆలయ నిర్మాణం కోసం వారు కన్న కలలు నేటికి ఫలించాయి' అని మోహన్ భాగవత్ అన్నారు. ఈరోజుతో ఆలయ శాస్త్రీయ పక్రియ పూర్తయిందని, ధ్వజారోహణ నిర్వహించుకున్నామని పేర్కొన్నారు. రామాలయ నిర్మాణం కోసం 500 ఏళ్ల సుదీర్ఘ నిరీక్షణ అనంతరం కాషాయ జెండా, భగవధ్వజం, ధర్మధ్వజం ఈరోజు ఆలయ శిఖరంపై ఆవిష్కృతమైందని మోహన్ భాగవత్ అన్నారు. హిందువులు తమ సత్వగుణాన్ని 500 ఏళ్లుగా చాటుకుంటూ వచ్చారని, ఎట్టకేలకు రామ్‌లల్లా మందిర నిర్మాణం జరిగి బాలరాముడు మన కళ్లముందు ఉన్నారని అన్నారు. సత్యం, ధర్మానికి రామాలయం ప్రతీక అని పేర్కొన్నారు. మన పూర్వీకులు మనపై ఉంచిన నమ్మకానికి కృతజ్ఞతలు చెప్పుకునే రోజు ఇదని అన్నారు. ఈదేశంలో పుట్టిన వారంతా మన

➤ మిగతా 2వ పేజిలో..

## ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్‌కు త్రుటిలో తప్పిన ప్రమాదం

వేములవాడ,నవంబర్25 అక్షరం న్యూస్)

ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్‌కు త్రుటిలో ప్రమాదం తప్పింది. కాంగ్రెస్ నేతలు, అధికారులతో కలిసి వేములవాడ మున్సిపల్ పరిధిలోని డబుల్ బెడ్ రూమ్ ఇళ్లను మంగళవారం ఉదయం ఆయన పరిశీలించారు. ఇన్‌ఛార్జ్ కలెక్టర్ గరీమ అగర్వాల్, పార్టీ నేతలతో కలిసి గృహ సముదాయం వద్ద బేస్‌మెంట్‌పై నిల్చొని పరిశీలిస్తున్న క్రమంలో ఒక్కసారిగా అది కుంగింది. ఈ ఘటనతో అధికారులు ఒక్కసారిగా ఆందోళనకు గురయ్యారు. వెంటనే అప్రమత్తమైన కాంగ్రెస్ నేతలు.. ఆది శ్రీనివాస్ కింద పడిపోకుండా పట్టుకోవడంతో ప్రమాదం తప్పింది.

➤ మిగతా 2వ పేజిలో..

## చెక్ డ్యామ్ కూల్చివేత ఇసుక మాఫియా పనే

**గుంపుల వద్ద డ్యామ్‌ను పరిశీలించిన హరీష్ రావు**



పెద్దపల్లి,నవంబర్25అక్షరం న్యూస్)

కెసిఆర్ హయాంలో ప్రాజెక్టుల గురించి మాట్లాడుతున్న సిఎం రేవంత్ రెడ్డి మల్లన్న సాగర్ ఎవరు కట్టారని సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు ప్రశ్నించారు. పెద్దపల్లి జిల్లా ఓదెల మండలం గుంపుల వద్ద పేల్చిన చెక్ డ్యామ్‌ను పార్టీ ఎమ్మెల్యేలు గంగుల కమలాకర్, పాడి కౌశిక్ రెడ్డి, దాసరి మనోహర్ రెడ్డి, రసమయి

➤ మిగతా 2వ పేజిలో..

## మలక్కా ప్రాంతంలో అల్పపీడనం కేంద్రీకృతం

- మరో వాయుగుండం ఏర్పడే అవకాశం
- రెండు అల్పపీడనాలతో భారీ వర్షాలకు ఛాన్స్

విశాఖపట్నం,నవంబర్25అక్షరం న్యూస్)

బంగాళాఖాతంలో నెలకొంటున్న పరిస్థితులు వాతావరణ నిపుణులను ఆశ్చర్యపరుస్తున్నాయి. ఒక అల్పపీడనం కొనసాగుతుండగానే.. మరోటి ఏర్పడే సూచనలు కనిపిస్తున్నాయి. ఈ రెండు అల్పపీడనాలూ మనుగడ కోసం పోటీ పడనున్నాయి. రాబోయే రోజుల్లో రెండూ కలిసిపోయే అవకాశముంది. మలక్కా జలసంధి సమీపంలో ప్రస్తుతం తీవ్ర అల్పపీడనం కొనసాగుతోంది. ఇది పశ్చిమ-వాయవ్య దిశగా కదులుతూ మంగళవారం నాటికి వాయుగుండంగా, గురువారంలోగా తుపానుగా

➤ మిగతా 2వ పేజిలో..

# భారతీయ సాంస్కృతిక చైతన్యానికి సాక్షి అయోధ్య

➢ మొదటి పేజీ తరువాయి

సిద్ధించిందన్నారు. రామాలయ నిర్మాణ యజ్ఞానికి నేడు పూర్ణాహుతి జరిగిందని చెప్పారు. ధర్మ ధ్వజం కేవలం జెండా కాదని..భారత సంస్కృతి పునర్వికాసానికి చిహ్నమని ప్రధాని మోదీ అభివర్ణించారు. సంకల్పం, సఫలతకు ఈ ధ్వజం చిహ్నమని పేర్కొన్నారు. ధర్మ ధ్వజం శ్రీరాముడి సిద్దాంతాలను ప్రపంచానికి చాటుతుందన్నారు. ధర్మ ధ్వజం ప్రపంచానికి ఒక స్ఫూర్తి, ప్రేరణ ఇస్తుందని స్పష్టం చేశారు. కర్మ,కర్తవ్యాల ప్రాముఖ్యాన్ని ధర్మ ధ్వజం వివరిస్తుందన్నారు. పేదలు, దుఃఖితులు లేని సమాజాన్ని మనం ఆకాంక్షిస్తున్నామని ప్రధాని మోదీ తెలిపారు. ఈ ధ్వజారోహణ కార్యక్రమంతో శతాబ్దాల నాటి గాయాలు మానిపోయాయన్నారు. ఒక వ్యక్తి పురుషోత్తముడిగా ఎలా ఎదిగారో అయోధ్య చెబుతుందని ప్రధాని మోదీ పేర్కొన్నారు. ప్రసిద్ధ పుణ్యక్షేత్రం అయోధ్యలో ధ్వజారోహణ కార్యక్రమంతో శతాబ్దాల నాటి గాయాలు మానిపోయానని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అన్నారు. భారతీయ సాంస్కృతిక చైతన్యానికి అయోధ్య సాక్షిగా నిలిచిందన్నారు. రామభక్తుల సంకల్పం సిద్ధించింది. కోట్లాది మంది కల సాకారమైంది. శతాబ్దాల నాటి గాయాలు, బాధల నుంచి నేడు ఉపశమనం లభించింది. 500 ఏళ్లుగా ఉన్న సమస్య పరిష్కారమైంది. ఈ ఆలయ నిర్మాణానికి సహకరించిన ప్రతి ఒక్కరికీ నమస్కరిస్తున్నా. రామాలయ నిర్మాణ యజ్ఞానికి నేడు పూర్ణాహుతి జరిగింది. ధర్మధ్వజం కేవలం జెండా కాదు.. భారతీయ సంస్కృతి పునర్వికాసానికి చిహ్నం. సంకల్పం, సఫలతకు ఈ ధ్వజం ప్రతీక. శ్రీరాముడి సిద్దాంతాలను ఈ జెండా ప్రపంచానికి చాటుతుంది. స్ఫూర్తి, ప్రేరణను ఇస్తుంది. కర్మ, కర్తవ్యాల ప్రాముఖ్యాన్ని ధర్మధ్వజం చెబుతుందని మోదీ పేర్కొన్నారు. రాముడు కులం చూడడు.. కేవలం భక్తి మాత్రమే చూస్తాడు. ధర్మధ్వజంపై కోవిదార్ వృక్షం మన ఇతిహాసాల వైభవానికి ప్రతీకగా నిలుస్తుందని ప్రధాని తెలిపారు. అయితే మన చుట్టూ కొందరు ఇంకా బానిస భావజాలంతో ఉన్నారు. రాముడు ఓ కాల్పనిక వ్యక్తి అని వారు అంటున్నారు. అలాంటి బానిస భావజాలం ఉన్న వ్యక్తులకు చోటు ఇవ్వొద్దు. భారత్‌లో ప్రతి ఇంట్లో, ప్రతి మనసులో రాముడు ఉన్నాడు. ప్రజాస్వామ్యానికి భారత్ పుట్టినిల్లు. ఇది మన డీఎన్ఏలోనే ఉంది. శతాబ్దాల క్రితమే భారత్‌లో ప్రజాస్వామ్య విధానం ఉంది. తమిళనాడులోని ఉత్తర మేరూర్ శాసనం ప్రజాస్వామ్యం గురించి చెబుతోంది. వచ్చే వెయ్యేళ్లు భారత్ తన శక్తిని ప్రపంచానికి చాటాలి. మానవ వికాసానికి అయోధ్య కొత్త నమూనా ఇస్తుందని మోదీ వ్యాఖ్యానించారు. కాషాయ జెండా సూర్యవంశానికి చిహ్నమని, ఓం అక్షరం.. కోవింద వృక్షం .. రామరాజ్యానికి సంకేతంగా నిలుస్తుందన్నారు. సంకల్పానికి, సక్సెస్‌కు ఈ జెండా చిహ్నమన్నారు. వందేళ్ల పోరాటానికి.. రాబోయే వేల శతాబ్దాలకు ఈ జెండా రాముడి విలువలను చాటుతుందన్నారు. సత్యమే ధర్మం అని ప్రధాని మోదీ అన్నారు. వివక్ష, బాధ ఉండకూడదని, శాంతి.. సంతోషం ఉండాలన్నారు. పేదరికం ఉండకూడదని, ఎవరూ నిస్సహాయంగా

ఉండరాదన్నారు. గుడికి రాలేని వారు, గుడిపై ఎగురుతున్న జెండాను చూసినా.. వారికి అంతే పుణ్యం దక్కుతుందని మన గ్రంధాలు చెబుతాయని, చాలా దూరం నుంచి కూడా జెండాను చూసి రామ్‌లల్లా పుట్టిన ప్రదేశం ఇదే అన్న ప్రేరణ పొందవచ్చు అన్నారు. ఈ అద్భుతమైన సందర్భంలో కోట్లాది మంది రామ భక్తులకు హృదయ పూర్వక గ్రీటింగ్స్ చెబుతున్నట్లు ప్రధాని మోదీ వెల్లడించారు. రామాలయ నిర్మాణం కోసం సహకరించిన ప్రతి ఒక్కరికీ ధన్యవాదాలు తెలిపారు. రామాలయ నిర్మాణంలో పాల్గొన్న ప్రతి ఒక్క కార్మికుడు, కళాకారుడు, ప్లానర్, ఆర్కిటెక్ట్, వర్కర్‌కు ప్రధాని మోదీ అభినందనలు తెలిపారు.

## ఉద్భవ్-2025' పేరుతో డిసెంబర్‌లో జాతీయ స్థాయి

అమరావతి,నవంబర్25 'ఉద్భవ్-2025' పేరుతో డిసెంబర్‌లో ఏపీలో జాతీయ స్థాయి ఉత్సవాలు నిర్వహించనున్నారు. దీనికి సంబంధించిన పోస్టర్, లోగోను మంత్రి గుమ్మిడి సంధ్యారాణి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. రాష్ట్రంలో తొలిసారి జాతీయ స్థాయి ఉద్భవ్-2025 పోటీలు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. డిసెంబర్ 3, 4, 5 తేదీల్లో పోటీలు వైభవంగా నిర్వహిస్తున్నాం. 22 రాష్ట్రాల నుంచి 1800 మంది విద్యార్థులు పోటీల్లో పాల్గొంటున్నారు. గిరిజన ప్రాంతాల్లో ప్రతిభను వెలికితీసి ప్రోత్సహించడమే లక్ష్యంగా ఈ పోటీలు నిర్వహిస్తున్నాం. కేఎల్ యూనివర్సిటీలో 12 వేదికలు ఏర్పాటు చేసి ఉత్సవాలు నిర్వహిస్తాం అని సంధ్యారాణి తెలిపారు.

## మోగిన స్థానిక ఎన్నికల నగారా

➢ మొదటి పేజీ తరువాయి

నిర్వహించబోతున్నట్లు చెప్పారు. ఉదయం 7 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు పోలింగ్, మధ్యాహ్నం 2 గంటల నుంచి ఓట్ల లెక్కింపు చేపడతామన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ఎన్నికల కోడ్ నేటి నుంచే అమల్లోకి వస్తుందని స్పష్టం చేశారు. సెప్టెంబర్ 29న ఎన్నికల షెడ్యూల్ ప్రకటించాం. కొన్ని కారణాల వల్ల అక్టోబర్ 9న షెడ్యూల్‌పై స్టే విధించారు. రాష్ట్ర వ్యాప్తంగా గ్రామ ఓటర్లు 1.66 కోట్ల మంది ఉన్నారు. 4,200 సర్పంచ్ స్థానాలకు, 37,440 వార్డులకు తొలి దశలో ఎన్నికలు నిర్వహిస్తాం అని ఎన్నికల కమిషనర్ రాణి కుముదిని తెలిపారు. గురువారం నుంచి తొలి విడత పోలింగ్‌కు సంబంధించిన నామినేషన్లు స్వీకరించనున్నారు. రెండో విడత ఎన్నికలకు ఈ నెల 30 నుంచి, మూడో విడత ఎన్నికలకు డిసెంబర్ 3 నుంచి నామినేషన్లు స్వీకరించనున్నారు. రెండో విడతలో 4,333 సర్పంచ్ స్థానాలు, 38,350 వార్డులకు పోలింగ్ జరగనుండగా.. మూడో విడతలో 4,159 సర్పంచ్ స్థానాలు, 36,452 వార్డులకు పోలింగ్ నిర్వహించనున్నారు.

## మలక్కా ప్రాంతంలో అల్పపీడనం కేంద్రీకృతం

➢ మొదటి పేజీ తరువాయి

బలపడుతుందని భారత వాతావరణ విభాగం అంచనా వేస్తోంది. ఇది తుపానుగా బలపడేందుకు పరిస్థితులు అనుకూలంగా ఉన్నాయని నిపుణులు చెబుతున్నారు. ఈ క్రమంలో రాష్ట్రంపై మరోసారి వరణుడు తన ప్రతాపం చూపనున్నాడు. ఈనెలాఖరున రాష్ట్రంలోని పలు ప్రాంతాల్లో మోస్తరు నుంచి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని ఏపీ రాష్ట్ర విపత్తుల నిర్వహణ సంస్థ వెల్లడించింది. రైతులు, మత్స్యకారులు అప్రమత్తంగా ఉండాలని హెచ్చరికలు జారీ చేసింది. మలక్కా జలసంధి ప్రాంతంలో తీవ్ర అల్పపీడనం కేంద్రీకృతమై ఉందని పేర్కొంది. రాగల 6 గంటల్లో ఇది పశ్చిమ - వాయవ్య దిశగా కదులుతూ అదే ప్రాంతంలో వాయుగుండంగా మారే అవకాశం ఉందని వెల్లడించింది. ఆ తదుపరి 48 గంటల్లో దక్షిణ బంగాళాఖాతంలో తుఫానుగా బలపడే అవకాశం ఉందని పేర్కొంది. అలాగే ఉపరితల ఆవర్తన ప్రభావంతో కొమోరిన్, నైరుతి బంగాళాఖాతం, శ్రీలంక పరిసర ప్రాంతాల్లో మరో అల్పపీడనం ఇప్పటికే కేంద్రీకృతమై ఉన్నట్లు చెప్పింది. రాబోయే 24 గంటల్లో అల్పపీడనం బలపడే అవకాశం ఉందని తెలిపింది. దీని ప్రభావంతో శనివారం నుంచి మంగళవారం వరకు కోస్తాంధ్ర, రాయలసీమలో అక్కడక్కడ మోస్తరు వర్షాలు... పలు చోట్ల భారీ వర్షాలు కూడా కురిసే అవకాశం ఉందని తెలిపింది. గురువారం నుంచి మత్స్యకారులు సముద్రంలో వేటకు వెళ్ళరాదని విపత్తుల నిర్వహణ సంస్థ హెచ్చరించింది. వేటకు వెళ్లిన మత్స్యకారులు వెంటనే తిరిగి రావాలని అధికారులు సూచించారు. వర్షాల నేపథ్యంలో రైతులకు కూడా వాతావరణ అధికారులు కీలక సూచనలు చేశారు. మరో మూడు రోజుల్లో వర్షాలు పడే అవకాశం ఉన్నందున రైతులు అప్రమత్తమై వ్యవసాయ పనుల్లో తగిన జాగ్రత్తలు తీసుకోవాలని విపత్తుల నిర్వహణ సంస్థ

అధికారులు హెచ్చరించారు. అయితే తుఫాన్ తదుపరి కదలికలపై మరింత స్పష్టత రావాల్సి ఉంది. గత గణాంకాల ప్రకారం.. నవంబరులో ఏర్పడే తుపాన్లు చాలావరకు పశ్చిమబెంగాల్, బంగ్లాదేశ్ వైపు వెళుతుంటాయి. కొన్ని మాత్రం ఏపీ, తమిళనాడు తీరాలను తాకాయి. సాధారణంగా అల్పపీడనం ఏర్పడ్డాక దాని గమనంపై దాదాపు స్పష్టత వస్తుంది. ఇప్పటివరకు దీనిపై సరైన స్పష్టత లేదని, తుపానుగా బలపడిన తర్వాతే దీని దిశ, గమనం, తీరాన్ని తాకే కేంద్రంపై అంచనాకు రాగలమని నిపుణులు తెలిపారు.

కొమొరిన్ ప్రాంతంలో ఉపరితల ఆవర్తనం కొనసాగుతోంది. దీని ప్రభావంతో మంగళవారం నైరుతి బంగాళాఖాతంలో కొమొరిన్, శ్రీలంక పరిసరాల్లో అల్పపీడనం ఏర్పడే అవకాశముందని ఐఎండీ తెలిపింది. తర్వాత ఇది మరింత బలపడుతుందని అంచనా వేస్తోంది. వీటి ప్రభావంతో మంగళ, బుధవారాల్లో కేరళ, తమిళనాడు రాష్ట్రాల్లో భారీ వర్షాలు కురవొచ్చని ఐఎండీ తెలిపింది. 29న రాయలసీమ, దక్షిణ కోస్తా జిల్లాల్లో భారీ వర్షాలు, 30న బాపట్ల, ప్రకాశం, శ్రీపొట్టిశ్రీరాములు నెల్లూరు, వైఎస్సార్ కడప, అన్నమయ్య, తిరుపతి, చిత్తూరు జిల్లాల్లో భారీ నుంచి అతిభారీ వర్షాలు కురుస్తాయని అంచనా వేస్తోంది. సముద్రం అలజడిగా మారనున్న నేపథ్యంలో గురు, శుక్రవారాల్లో మత్స్యకారులు వేటకు వెళ్లరాదని సూచించింది. ఇప్పటికే వెళ్లిన మత్స్యకారులు గురువారం లోగా ఒడ్డుకు చేరుకోవాలని విజ్ఞప్తి చేసింది. మలక్కా జలసంధి సమీపంలో కొనసాగుతున్న తీవ్ర అల్పపీడనం.. వాయుగుండంగా బలపడుతుందని, ఈ నెల 30 నాటికి బలహీనడపతుందని పలు వాతావరణ నమూనాలు అంచనా వేస్తున్నాయి.

## చెక్ డ్యామ్ కూల్చివేత ఇసుక మాఫియా పనే



➢ మొదటి పేజీ తరువాయి

బాలకిషన్, నారదాసు లక్ష్మణ్‌రావుతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మానేరు నదిపై నిర్మించిన చెక్ డ్యామ్‌ను కూల్చివేసింది కాంగ్రెస్ నేతలేనన్నారు. కాంగ్రెస్ హయంలో చెరువులు, చెక్ డ్యామ్‌ల పేల్చివేత నిత్య చర్యగా మారిందన్నారు. గతంలో పెద్దపల్లి భోజన్న పేట వద్ద హుస్సేన్ మియావాగుపై కూడా చెక్ డ్యామ్ పేల్చివేశారని ఆరోపించారు. గుంపుల వద్ద చెక్ డ్యామ్ కూడా కులలేదని.. పేల్చారని ఇక్కడి రైతులే చెప్తున్నారన్నారు. ఇసుక మాఫియానే కూల్చివేసిందని, కాంగ్రెస్ పాలనలో వేల కొద్ది లారీల్లో ఇసుక తరలిస్తున్నారన్నారు. రాత్రికి రాత్రి చెక్ డ్యామ్ పేల్చేశారని.. భోజన్నపేటలో హుస్సేన్ మియావాగుపై చెక్ డ్యామ్ పేల్చివేస్తుంటే రైతులే పట్టుకున్నారన్నారు. అప్పుడు రైతులే కేసులు పెట్టారని.. పోలీసులు ఇప్పటివరకు దోషులను పట్టుకోలేదని ఆరోపించారు. తాజాగా మరో చెక్ డ్యామ్ పేల్చారని.. అప్పుడే పోలీసులు దోషులను శిక్షిస్తే.. ఈ రోజు గుంపుల చెక్ డ్యామ్‌కు ఈ పరిస్థితి రాకుండేదన్నారు. ఈరోజు వరకు పోలీసులు వాళ్లను పట్టుకోలేదని.. మూడు రోజులు అయిన ఇక్కడి పేల్చివేత దోషులను పోలీసులు పట్టుకోలేకపోయారని ఆరోపించారు. కాంగ్రెస్ పార్టీ వాళ్లను కాపాడుతుందని.. ఆనాడు గుండాలను అరెస్ట్ చేస్తే ఈ రోజు ఇక్కడి చెక్ డ్యామ్ పేల్చకపోయేవాళ్లని.. హైదరాబాద్‌లో ఇండ్లు, ఇక్కడ చెరువులు, చెక్ డ్యామ్‌లు కూలగొడుతున్నారన్నారు.

కేసీఆర్ కట్టుడు.. కాంగ్రెసోళ్ల కూలగొట్టుడని.. మానేరు నది మీద చెక్ డ్యామ్‌లు కట్టి సస్యశ్యామలం చేశామన్నారు. పొంగులేటి శ్రీనివాస్‌కు చెందిన రాఘవ కన్‌స్టక్షన్ కట్టిందని.. చర్యలు తీసుకోవాలంటే పొంగులేటిపై తీసుకోవాలన్నారు. రాఘవ కంపెనీని బ్లాక్ చేయాలన్నారు. పొంగులేటి నుంచి రికవరీ చేయాలని డిమాండ్ చేశారు. ఏడాదికి 6 లక్షల ఎకరాలు నీళ్లు ఇస్తామని ఉత్తమ్ కుమార్ చెప్పిండని.. ఎక్కడ ఇచ్చారో చెప్పాలన్నారు. కమిషన్ల పేరిట కాలయాపన చేస్తున్నారని.. రెండేళ్లు అయిన కాళేశ్వరం రిపేర్ చేయడం లేదని.. కాళేశ్వరం కింద ఉన్న కాలువలు తవ్వడం లేదన్నారు. కాలువలు తవ్వితే కేసీఆర్‌కు పేరు వస్తుందని రైతును గోసపెడుతున్నారన్నారు. కాళేశ్వరం కూలిందని రేవంత్ రెడ్డి అంటున్నాడని.. మల్లన్న సాగర్ నుంచి హైదరాబాద్‌కు తీసుకుపోతున్న నీళ్లు కాళేశ్వరంవికావా అంటూ ప్రశ్నించారు. ఈ బ్లాస్టింగ్స్ చూస్తే కాళేశ్వరం కూడా పేల్చారని అనుమానం వస్తుందన్నారు. పెద్దపల్లిలో జిలిటెన్ స్టిక్స్‌తో కాంగ్రెస్ నాయకులు రెడ్ హ్యాండెడ్‌గా దొరికారని.. ఇసుక మాఫియాతో రూ.24 కోట్లు రికవరీ చేయాలన్నారు. ఎండాకాలం లోపే చెక్ డ్యామ్ నిర్మించాలని.. ఇసుక మాఫియాలో మంత్రుల వాటా ఉందని.. రాత్రిపూట పెద్దశబ్దం వినపడిందని అని మత్స్యకారులు చెప్తున్నారన్నారు. లక్ష క్యూసెక్కుల వరద వస్తే కూడా ఈ చెక్ డ్యామ్ చెక్కు చెదరలేదన్నారు. కూలితే రాత్రే ఎందుకు కూలింది? కూలలేదు కూల్చారు అంటూ ఆరోపించారు. కాంగ్రెస్‌కు రైతుల కన్నా ఇసుక మాఫియా ముఖ్యమన్నారు. టెర్రరిస్టులు కూడా ఇలాంటి పనులు చేయరని, టెర్రరిస్టులకు మించిపోయారని.. ఇసుక మాఫియా దోషులను శిక్షించకుంటే రాష్ట్రంలో మరిన్ని చెక్ డ్యామ్‌లు పేలుస్తారన్నారు. కేసీఆర్‌పై కోపంతో రాష్ట్ర రైతుల నోట్లో మట్టికొడుతున్నారని.. కాళేశ్వరం కూలిందని రేవంత్‌రెడ్డి అంటున్నాడని.. కాళేశ్వరంలో భాగంగా కట్టిన మల్లన్న సాగర్ నుంచి రూ.8వేల కోట్లతో హైదరాబాద్‌కు పైపులైన్ వేస్తా అంటున్నాడన్న హరీశ్‌రావు.. మల్లన్న సాగర్ ఎవరు కట్టారు నీ తాత కట్టిండా..? కేసీఆర్ కాదా? అంటూ ప్రశ్నించారు. ఇసుక మాఫియాపై ఉన్నత స్థాయి విచారణ జరగాల్సిందేనన్నారు. నిందితులు ఎవరైనా వారి నుంచి రూ.24కోట్లు రికవరీ చేయాలని డిమాండ్ చేశారు.

## భారతీయల 500 ఏళ్ల కల నెరవేరింది

➢ మొదటి పేజీ తరువాయి

పెద్దసోదరులని, ఎన్నో అంచనాలతో ప్రపంచం మనవైపు చూస్తోందని, వాటిని సాకారం చేయాల్సిన బాధ్యత మనపై ఉందని అన్నారు. ఈ నిర్మాణం కోసం ఎంతో మంది ఆశతో ఎదురుచూశారని.. వారి సంకల్పం నేటితో నెరవేరిందని చెప్పుకొచ్చారు. ప్రపంచానికి శాంతి, శ్రేయస్సును వ్యాపింపజేసిన రామరాజ్య 'ధ్వజం' ఇప్పుడు శిఖరంపై కూర్చుందని తెలిపారు. ధ్వజం అనేది ఒక చిహ్నం అని చెప్పారు. 500 సంవత్సరాల కల ఇన్నాళ్లకు నెరవేరిందని తెలిపారు.ఇక ధ్వజారోహణ కార్యక్రమానికి ముందు ప్రధాని మోడీ, ఆర్ఎస్ఎస్ చీఫ్ మోహన్ భగవత్ ప్రత్యేక పూజలు చేశారు. యూపీ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్, గవర్నర్ ఆనందిబెన్ పటేల్ హాజరయ్యారు.రామ జన్మభూమి ట్రస్ట్ సభ్యుల సమక్షంలో జెండా ఆవిష్కరణ జరిగింది. సాధువులు, ప్రముఖులు ఈ కార్యక్రమానికి పెద్ద ఎత్తున హాజరయ్యారు.'ధ్వజ్ ఆరోహణ్' కార్యక్రమంలో భాగంగా జెండా ఆవిష్కరణ జరిగింది. ఈ జెండా లంబకోణ త్రిభుజాకారంలో సూర్యుని చిహ్నాన్ని కలిగి ఉంది. శాశ్వత శక్తి, దైవిక తేజస్సు, ధర్మం, జ్ఞానోదయాన్ని సూచిస్తుంది. శ్రీరాముడితో సంబంధం ఉన్న అన్ని లక్షణాలు ఈ జెండాలో కనిపిస్తాయి. 'ఓం' చిహ్నంతో చెక్కబడిన జెండాను ఆలయ 'శిఖర్' పైన ఉంచారు.

## అంగరంగ వైభవంగా ధ్వజారోహణ కార్యక్రమం

### 22 అడుగుల కాషాయ జెండా ఆవిష్కరణ

అయోధ్య,నవంబర్25 అయోధ్యలో కాషాయ ధ్వజారోహణ కార్యక్రమం అంగరంగ వైభవంగా ప్రారంభమైంది. ఈ కార్యక్రమం సందర్భంగా ప్రధాని నరేంద్ర మోదీ.. అయోధ్యకు చేరుకున్నారు. రామ మందిర నిర్మాణ పనుల్లో భాగంగా ఆలయ శిఖరంపై కాషాయ ధ్వజాన్ని ప్రధాని మోదీ ఆవిష్కరించారు. ఆలయ పనులు పూర్తయ్యాయనడానికి గుర్తుగా ఈ ధ్వజారోహణ కార్యక్రమం నిర్వహించారు. అయోధ్య శ్రీరామ్‌లల్లా ప్రధాన ఆలయంలో ధ్వజారోహణం కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి ప్రధాని మోడీ, ఆర్ఎస్ఎస్ చీఫ్ మోహన్ భగవత్ హాజరై ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం రామాలయంపై 22 అడుగుల కాషాయ జెండాను మోడీ ఆవిష్కరించారు. రామ జన్మభూమి ట్రస్ట్ సభ్యుల సమక్షంలో జెండా ఆవిష్కరణ జరిగింది. సాధువులు, ప్రముఖులు ఈ కార్యక్రమానికి పెద్ద ఎత్తున హాజరయ్యారు.'ధ్వజ్ ఆరోహణ్' కార్యక్రమంలో భాగంగా జెండా ఆవిష్కరణ జరిగింది. ఈ జెండా లంబకోణ త్రిభుజాకారంలో సూర్యుని చిహ్నాన్ని కలిగి ఉంది. శాశ్వత శక్తి, దైవిక తేజస్సు, ధర్మం, జ్ఞానోదయాన్ని సూచిస్తుంది. శ్రీరాముడితో సంబంధం ఉన్న అన్ని లక్షణాలు ఈ జెండాలో కనిపిస్తాయి. 'ఓం' చిహ్నంతో చెక్కబడిన జెండాను ఆలయ 'శిఖర్' పైన ఉంచారు.

## జిహెచ్ఎంసి పరిధి మరింత విస్తరణ

➢ మొదటి పేజీ తరువాయి

చోట్ల పంప్డ్ స్టోరేజ్ పవర్ ప్లాంట్లను ఏర్పాటు చేసేందుకు అనువైన ప్రాంతాలున్నాయి. పంప్డ్ స్టోరేజీ పవర్ ప్లాంట్లను నెలకొల్పేందుకు ముందుకొచ్చే కంపెనీలు, పెట్టుబడిదారులకు అనుమతి ఇచ్చేందుకు కేబినెట్ ఆమోదం తెలిపింది. ఇప్పటికే డిస్కమ్‌ల వద్ద ఉన్న ఎంవోయూలను కూడా పరిశీలించాలని నిర్ణయం తీసుకుంది. రాష్ట్రంలో 10 వేల మెగావాట్ల పంప్డ్ స్టోరేజ్ విద్యుత్తు ఉత్పత్తి ప్లాంట్లను ఏర్పాటు చేసేందుకు అనుమతులు ఇవ్వాలని మంత్రివర్గం నిర్ణయించింది. ఈ ప్లాంట్ల ఏర్పాటుకు ఆసక్తి ప్రదర్శించే కంపెనీలకు ప్రభుత్వమే అవసరమైన భూమిని కేటాయించి, నీళ్లను అందిస్తుంది. ఈ ప్లాంట్లలో ఉత్పత్తి చేసే విద్యుత్‌ను ముందుగా మన డిస్కమ్‌లకే అమ్మాలనే షరతుతో ప్రభుత్వం ఒప్పందం చేసుకుంటుంది.కొత్త పరిశ్రమలకు సొంతగా విద్యుత్ తయారీ చేసుకునేందుకు అనుమతి ఇవ్వనున్నారు. ఎన్టీపీసీ ఆధ్వర్యంలో రామగుండంలో 800 మెగావాట్ల ప్లాంట్ నిర్మాణం కోసం కేబినేట్ ఆమోదించింది. పాల్వంచ, మక్తల్‌లోనూ ప్లాంట్ల నిర్మాణ అవకాశాలపై పరిశీలన చేయాలని నిర్ణయించారు. హైదరాబాద్‌ను 3 సర్కిళ్లుగా విభజించి భూగర్భ కేబుల్ విద్యుత్ వ్యవస్థ ఏర్పాటుకు నిర్ణయించారు. భూగర్భ విద్యుత్ వ్యవస్థతోపాటు టీ ఫైబర్ కేబుళ్ల ఏర్పాటు చేయనున్నారు. భద్రాద్రి జిల్లా దుమ్ముగూడెం మండలం పెద్దనల్లవెల్లిలో యంగ్ ఇండియా స్కూల్ ఏర్పాటుకు 20 ఎకరాల స్థలం కేటాయింపునకు ఆమోదించారు. అలాగే ములుగు జిల్లా జగ్గన్నపేటలో స్పోర్ట్స్ స్కూల్‌కు 40 ఎకరాలు కేటాయింపు ఇవ్వనున్నారు. జూబ్లీహిల్స్‌తోపాటు రాష్ట్రంలో మరికొన్ని అడ్వాన్స్‌డ్ ట్రైనింగ్ ఇన్‌స్టిట్యూట్‌ల ఏర్పాటుకు నిర్ణయించారు.

## ఢిల్లీ పేలుడు ఘటనలో కీలక విషయాలు

➢ మొదటి పేజీ తరువాయి

భద్రతా దళాల కాల్పుల్లో టెర్రరిస్ట్ బుర్హాన్ వని చనిపోయాడు. అతడి మరణానికి ప్రతీకారం తీర్చుకోవాలని ఉమర్ భావించినట్లు సమాచారం. అతడు ఆత్మాహుతి దాడికి పాల్పడటానికి ఇది ఫరీదాబాద్ అల్ ఫలా యూనివర్సిటీకి చెందిన టెర్రరిస్ట్ డాక్టర్ ముజమిల్ షకీల్.. ఉమర్‌కు 'ఎమిర్' అన్న బిరుదు ఇచ్చాడు. ఇక, అప్పటినుంచి ఉమర్ తనను తాను మిగిలిన టెర్రరిస్టులకు ఓ పరిపాలకుడిగా.. నాయకుడిగా.. యువరాజుగా చెప్పుకునే వాడని సమాచారం. పోలీసుల అదుపులో ఉన్న షాహీన్ సాయీద్ కూడా దర్యాప్తు అధికారులకు కీలక సమాచారం ఇచ్చినట్లు తెలుస్తోంది. ముజమిల్ షకీల్ కూడా పోలీసుల అదుపులో ఉన్నాడు. ఉమర్‌కు తమ గ్రూపులో మంచి గౌరవం ఉందని, అతడి అనుభవం కూడా ఎక్కువేనని ముజమిల్ చెప్పినట్లు సమాచారం. ఉమర్‌తో పోల్చుకుంటే తాను ఓ సాధారణ కూలీలాంటి వాడినని ముజమిల్ చెప్పాడట. 'ఆపరేషన్ ఎమిర్' పేరుతోటే ఆత్మాహుతి దాడికి వ్యూహ రచన జరిగినట్లు ముజమిల్ వెల్లడించినట్లు తెలుస్తోంది. ముజమిల్ చెబుతున్న దాని ప్రకారం.. ఉమర్‌కు 9 భాషలు తెలుసు. టెర్రరిస్టుల గ్రూపులో అతడే తెలివైన వాడు. చనిపోయే వరకు తను మతం కోసమే ఇదంతా చేస్తున్నట్లు భావించేవాడు.

## ఏపీ లాజిస్టిక్స్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ కార్పొరేషన్ ఏర్పాటు

### రాష్ట్ర ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్

అమరావతి,నవంబర్25లాజిస్టిక్స్ రంగంలో పెద్ద ఎత్తున పెట్టుబడులు వచ్చేలా ప్రభుత్వం కృషి మొదలు పెట్టింది. ఇందుకోసం ప్రత్యేకంగా కార్పొరేషన్ ఏర్పాటు చేయనుంది. ఈ మేరకు సిఎం చంద్రబాబు ఆదేశాలు ఇచ్చారు. ఏపీ లాజిస్టిక్స్ ఇన్ఫ్రాస్టక్చర్ కార్పొరేషన్ ఏర్పాటుకు రాష్ట్ర ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. ఏపీ-లింక్ ద్వారా లాజిస్టిక్స్ రంగంలో పెద్ద ఎత్తున పెట్టుబడులు వచ్చేలా చూడాలని సీఎం చంద్రబాబు సూచించారు. మొత్తంగా ఐదు రంగాలను ఈ కార్పొరేషన్ అనుసంధానించనుంది. పోర్టులు, ఎయిర్ పోర్టులు, రోడ్లు, అంతర్గత జలరవాణా, గిడ్డంగులను అనుసంధానిస్తూ లాజిస్టిక్స్ వ్యయం తగ్గించడంపై ఈ ఏపీ-లింక్ దృష్టి పెట్టబోతోంది. రాష్ట్రంలోని లాజిస్టిక్స్ మౌలిక సదుపాయాల ప్రాజెక్టుల అమలు, సమన్వయం, పర్యవేక్షణకు ఏపీ లింక్ నోడల్ ఏజెన్సీగా వ్యవహరించనుంది. ఈ కార్పొరేషనుకు ఒక ఎండీతో పాటు, వివిధ అనుబంధ శాఖలకు చెందిన ఉన్నతాధికారులు సేవలిందిస్తారు. అలాగే సలహా కమిటీని, క్షేత్రస్థాయిలో ప్రాజెక్టులను అమలు చేయడానికి జిల్లా స్థాయి సెల్స్ ఏర్పాటు చేయనున్నారు .ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఆధ్వర్యంలో పనిచేసే హోల్డింగ్ కంపెనీ తరహాలో ఏపీ-లింక్ వ్యవహరించనుంది. ఏపీ లింక్ ద్వారా లాజిస్టిక్స్ రంగంలో పెద్ద ఎత్తున పెట్టుబడులు వచ్చేలా చూడాలని, అలాగే క్షేత్ర స్థాయిలో వివిధ రంగాలకు అవసరమైన లాజిస్టిక్స్ అందించే విషయంలో సమన్వయం చేసుకోవాలని ముఖ్యమంత్రి చంద్రబాబు అధికారులను ఆదేశించారు.

## ఇందిరమ్మ చీరలు పంపిణీ చేసిన జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు లింగాల



జనగామ జిల్లా/రఘునాథపల్లి/( అక్షరం న్యూస్) నవంబర్ 25:

కాంగ్రెస్ ప్రభుత్వం అందిస్తున్న ఇందిరమ్మ చీరల పంపిణి కార్యక్రమంలో భాగంగా మంగళవారం మండలంలోని పతే షాపూర్ గ్రామంలో ఐకేపీ ఆధ్వర్యంలో నిర్వహించగా ఈ కార్యక్ర మానికి ముఖ్య అతిథిగా జనగామ జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు లింగాల జగదీష్ చందర్ రెడ్డి పాల్గొని మహిళలకు ఇందిరమ్మ చీరలు పంపిణి చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ సంప్రదాయంలో ఆడబిడ్డలకు చీరసారె పెట్టడం ఆనవా యితీగా వస్తున్న ఆచారమన్నారు. సీఎం రేవంత్ రెడ్డి ప్రజా పాలన ప్రభుత్వం మహిళలకు ఇచ్చిన మాట ప్రకారం కోటి మంది మహిళల కళ్లల్లో ఆనందం నింపేందుకు, స్వయం సహాయక సంఘాలలో ఉన్న మహిళ సభ్యులకు ఇందిరమ్మ చీరలు పంపిణి చేయడం జరుగుతుం దన్నారు కార్యక్రమంలో కార్యక్రమంలోమండల పార్టీ అధ్యక్షుడు కోళ్ల రవి గౌడ్ జిల్లా నాయకులు గొట్టం భాస్కర్ రెడ్డి, ఏపీఎం ఎల్ల స్వామి గ్రామ మాజీ సర్పంచ్ ఎండి హయత్ అలీ గ్రామ అధ్యక్షుడు గాజులపాటి విరోజి ,ఫ్లాక్స్ డైరెక్టర్ గొట్టం కరుణాకర్ రెడ్డి, మాజీ కో ఆప్షన్ మెంబర్ షబ్బీర్ మియా, సత్యనారాయణ, నేతాజీ, మహేందర్, నరసయ్య, నానాజీ, శ్యాంసుందర్, మోహన్,వీరేష్, సాదక్

## ఆర్జీ వన్ సెక్యూరిటీ విభాగాన్ని తనిఖీ చేసిన కార్పొరేట్ జిఎం



జ్యోతి నగర్ ఎన్టిపిసి నవంబర్ 25 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్

జిఎం సెక్యూరిటి కార్పోరేట్, కొత్తగూడెం సి.హెచ్ లక్ష్మి నారయణ రామగుండము ఏరియా.1 తనిఖీలో భాగముగా మంగళవారం యస్.అండ్.పి.సి సెక్యూరీటి విభాగాన్ని తనిఖీ చేసారు. ఈ సందర్భంగా వారు అనంతరం జియం కార్యాలయం నందు అధికారులతో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఆర్జీ.1 నందు 60 చెక్ పోస్ట్ లను ఏర్పాటు చేయబోతున్నట్లు తెలిపారు. ఇట్టి చెక్ పోస్ట్ లలో హై సెక్యురిటి సిసి కెమరాలు అమర్చి నిఘా వ్యవస్థలో కట్టు దిట్టమైన భద్రత చర్యలు చేపట్టబోతున్నట్లు తెలిపారు ప్రత్యేకంగా సెక్యురిటి సిబ్బందికి లాటీలు మరియు రాత్రి బదిలీ చేయు వారికి టార్చి లైట్స్ సమకూర్చడం జరిగినదని తెలిపారు ఈ సందర్భంగా కొత్తగా జమేదర్ అయినవారికి వెబ్ కౌన్సిలింగ్ ద్వారా పోస్టింగ్ ఇవ్వడం జరిగినదని మరియు త్వరలో ఖాలిలుగా ఉన్న జూనియర్ ఇన్స్పెక్టర్ పోస్టులకు పరిక్షలు కూడా పెట్టడం జరుగుటుందని తెలిపారు. మరియు భద్రత విషయంలో సౌకర్యాలు కల్పించడంలో కంపెనీ ముందుంటుందని విధుల్లో కూడా ప్రతి ఒక్కరు నిబద్ధతతో పనులు నిర్వహించాలని తెలిపారు.అనంతరం వారు ఈ నెల చివరన పదవి విరమణ పొందుతున్న సందర్భంగా వారిని రామగుండం ఏరియా-1 జియం కార్యలయం నందు యస్.ఓ.టు జియం శ్రీ చంద్ర శేఖర్ గారి అధ్యక్షతన వివిధ డిపార్ట్మెంట్ ఉన్నతాధికారులు వారిని పూలమాలలు మరియు శాలువాలతో సన్మానించి వారికి జ్ఞాపికను అందజేసి వారు చేసిన పనులను కొనియాడారు.మరియు గతంలో పర్సనల్ డిపార్ట్ మెంట్ నందు ఎజియం పర్సనల్ గా పని చేసిన దానిని దృష్టిలో ప్రత్యేకించి పర్సనల్ డిపార్ట్ అధికారులు ఉద్యోగులు మరియు సెక్యూరిటీ సిబ్బంది ఘనంగా సన్మానించడం జరిగింది.ఈ కార్యక్రమంలో యస్ ఓ టు జియం చంద్రశేఖర్, ఏజియం ఐఇడి ఆంజనేయులు, డిజియం సివిల్ వర ప్రసాద్, పర్సనల్ మేనేజర్ రవీందర్ రెడ్డి, ఇతర అధికారులు అఫ్రీన్ సుల్తాన్, సురేష్, లక్ష్మిరాజు, వేణు, శ్రావణ్ కుమార్, హనుమంతరావు, సాంబశివరావు, వీరారెడ్డి, యస్.అండ్.పి.సి సెక్యూరీటి అధికారులు జూనియర్ ఇన్స్పెక్టర్స్ చంద శ్రీనివాస్, మహమ్మద్ అక్బర్ అలీ, భాస్కర్, జమెదర్స్, సెక్యూరిటీ సిబ్బంది మరియు ప్రైవేట్ సెక్యూరి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ జాగృతి ఆధ్వర్యంలో జనం బాట బాయి బాట కార్యక్రమ నిర్వహణకు సన్నాహక సమావేశం



జ్యోతి నగర్ ఎన్టిపిసి నవంబర్ 25 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్

పెద్దపల్లి జిల్లాలో డిసెంబర్ 3, 4 తేదీలలో తెలంగాణ జాగృతి ఆధ్వర్యంలో నిర్వహించనున్న జాగృతి జనం బాట, బాయి బాట కార్యక్రమానికి సంబంధించి సన్నాహక సమావేశము మంగళవారం గోదావరిఖని ప్రధాన చౌరస్తాలోని హెచ్ఎంఎస్ కార్యాలయంలో జరిగింది. జాగృతి జిల్లా అధ్యక్షులు కోదాటి శ్రీనివాస్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి పరిశీలకులుగా రియాజ్ అహ్మద్, బాలాజీ రావు, నిట్టూరి రాజు, వెంకట్ హాజరయ్యారు. ఈ సందర్భంగా పరిశీలకులు మాట్లాడుతూ.. జాగృతి జనం బాట కార్యక్రమం విజయవంతం కోసం కార్యకర్తలు శక్తి వంచన లేకుండా కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో జాగృతి బాధ్యులు హారిక, రాజేష్ యాదవ్, సకినాల ప్రతాప్, రాజిరెడ్డి, శంకర్ గౌడ్, సదానందం, అజిత్ తదితరులు పాల్గొన్నారు.

# అన్నపూర్ణ కాలనీలో ఆరెస్సెస్ జన జాగరణ కార్యక్రమం





జ్యోతి నగర్ ఎన్టిపిసి నవంబర్ 25 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్

రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ (ఆరెస్సెస్) సంస్థ స్థాపనకు 100 సంవత్సరాలు పూర్తైన నేపథ్యంలో దేశవ్యాప్తంగా నిర్వహిస్తున్న "జన జాగరణ" కార్యక్రమాల భాగంగా, మంగళవారం ఎన్టిపిసి అన్నపూర్ణ కాలనీ పరిధిలో గృహ సంపర్క ప్రచార కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా స్వయంసేవకులు ఇంటింటికీ వెళ్లి ప్రజలతో మాట్లాడి స్వదేశీ ఉత్పత్తుల వినియోగాన్ని ప్రోత్సహించాలని, అలాగే ప్లాస్టిక్ వస్తువుల వినియోగాన్ని తగ్గించి పర్యావరణ రక్షణకు తోడ్పడాలని హితబోధ చేశారు. హిందూ బంధువులకు సామాజిక బాధ్యత, స్వచ్ఛత, కుటుంబ విలువలు, సమాజాభివృద్ధి వంటి అంశాలపై మార్గదర్శనం చేశారు.కార్యక్రమంలో మిట్టపెల్లి సతీష్ కుమార్, ఈదునూరి చిరంజీవి, కేశవ్, వెంకటేష్, రవి, నరేష్, సాయి, శివ తదితర హిందూ యువ కార్యకర్తలు పాల్గొన్నారు. స్వయంసేవకుల జనజాగరణ యాత్ర పట్ల స్థానికులు సానుకూల స్పందన వ్యక్తం చేశారు.

### గోదావరిఖని సబ్‌డివిజన్‌లో పెద్దపల్లి డీసీపీ

## సుడిగాలి పర్యటన ప్రజాభద్రత, పోలీస్ స్టేషన్ కార్యకలాపాలపై ప్రత్యేక పరిశీలన






జ్యోతి నగర్ ఎన్టిపిసి నవంబర్ 25 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్

నూతనంగా బాధ్యతలు స్వీకరించిన పెద్దపల్లి జోన్ డీసీపీ భూక్యా రామ్ రెడ్డి గోదావరిఖని ఏసిపి ఎం రమేష్ తో కలిసి గోదావరిఖని సబ్‌డివిజన్ పరిధిలోని లిగోదావరిఖని 2 టౌన్, కమాన్ పూర్, రామగిరి, మంథని, మంథని ముత్తారంలి పోలీస్ స్టేషన్‌లను మంగళవారం సందర్శించారు. స్టేషన్‌లలో నమోదైన కేసుల వివరాలు, సమస్యలు, ప్రజల జీవన విధానం, ముఖ్యమైన ప్రాంతాలు, సంస్థలు, ప్రాజెక్ట్ లు, చట్ట వ్యతిరేకమైన కార్యకలపాలు, సిబ్బంది పనితీరు, ప్రజలతో పోలీసుల వ్యవహార శైలి వంటి అంశాలను వివరంగా అధికారులతో సమీక్షించారు.

ఈ సందర్భంగా డీసీపీ మాట్లాడుతూ..

ప్రజల భద్రత, శాంతి భద్రత నిర్వహణ, నేరాల నియంత్రణ చర్యలు, స్టేషన్ పరిధిలోని సమస్యలు, పెండింగ్ కేసులు, లా అండ్ ఆర్డర్ అంశాలపై మాట్లాడారు. అలాగే పోలీస్ స్టేషన్ పరిసరాలు, రికార్డు నిర్వహణ, రిసెప్షన్ విధులు, పెట్రోలింగ్, బ్లూ క్లోట్స్ సిబ్బంది విధులు, డయాల్ 100 కాల్ స్పందన పై సిబ్బంది తో మాట్లాడారు. సీసీ కెమెరాల పనితీరు, తదితర అంశాలను పరిశీలించి అవసరమైన సూచనలు ఇచ్చారు.. ప్రజాభద్రత కోసం ఎల్లప్పుడూ ప్రజల మధ్యలో ఉంటూ సమస్యలు తెలుసుకొని చట్టపరదిలో పరిష్కరిస్తూ ముందుండి క్షేత్ర స్థాయిలో సేవలందించాలని తెలిపారు.డీసీపీ గారి వెంట గోదావరిఖని టూ టౌన్ ఇన్స్పెక్టర్ ప్రసాద్ రావు, మంథని సిఐ రాజు, ఎస్ ఐ లు ఉన్నారు.



## జనగామ జిల్లాలో 3 దశల్లో ఎన్నికలు




జనగామ జిల్లా/ రఘునాథపల్లి /( అక్షరం న్యూస్) నవంబర్ 25:

జనగామ జిల్లాలోని 280 పంచాయతీలు, 2534 వార్డులకు మూడు దశల్లో ఎన్నికలు జరగనున్నాయి. మొదటి దశలో చిల్పూరు, స్టేషన్ ఘనాపూర్ , రఘునాథపల్లి, జఫర్ గఢ్, లింగాల ఘనపురంలోని 110 జీపీలకు ఎన్నికలు జరుగనున్నాయి. 2వ దశలో జనగామ, నర్మెట్ట, తరిగొప్పుల, బచ్చన్నపేటలోని 79 జీపీలకు, 3వ దశలో దేవరుప్పుల, పాలకుర్తి, కొడకొండ్లలోని 91 పంచాయతీలకు జరుగనున్నాయి.

## సిపిఎం 4వ డివిజన్ శాఖ సభ్యులు కామ్రేడ్ డి శ్రీనివాస్ కి ఘనంగా నివాళులు



జ్యోతి నగర్ ఎంపీటీసీ నవంబర్ 25 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్

ఎన్టిపిసిలో లిఫ్ట్ ఆపరేటర్గా పని చేస్తున్న దేవరకొండ శ్రీనివాస్ సోమవారం రోజు రాత్రి షిఫ్ట్ కి వెళ్తూ మార్గమధ్యంలోనే అకస్మాత్తుగా గుండెపోటుతో మరణించాడు. శ్రీనివాస్ వయసు 54 ఎన్టిపిసిలో పనిచేస్తూనే రామగుండం ఇండస్ట్రియల్ వర్కర్స్ సిఐటియు కార్యకర్త గా సిపిఎం 4వ డివిజన్ శాఖ పార్టీ సభ్యుడుగాను గత 15 ఏళ్లుగా కొనసాగుతున్నారు. అకస్మాత్తుగా మరణించిన కామ్రేడ్ డి శ్రీనివాస కి పార్థివ దేహంపై పార్టీ జెండాను కప్పి సిపిఎం ఎన్టిపిసి రామగుండం ఏరియా కమిటీ ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా సిపిఎం నాయకులు మాట్లాడుతూ, కామ్రేడ్ శ్రీనివాస్ ఆకస్మిక మరణం వారి కుటుంబానికి తీరని లోటు. వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని ప్రకటిస్తూ వారి కుటుంబానికి అండగా నిలుస్తామని, శ్రీనివాస మరణం వారి కుటుంబానికే కాక పార్టీకి కూడా తీరని లోటు అని అన్నారు. శ్రీనివాస్ అంతిమయాత్రలో సిపిఎం నాయకులు పాడే మోసారు. ఈ కార్యక్రమంలో సిపిఎం ఎన్టిపిసి రామగుండం ఏరియా కమిటీ ఏరియా కార్యదర్శి కామ్రేడ్ ఎం రామాచారి, జిల్లా కమిటీ సభ్యులు ఎన్ బిక్షపతి, 4వ డివిజన్ శాఖ కార్యదర్శి కామ్రేడ్ పి నాగలక్ష్మి, సిఐటియు ఎన్టిపిసి రామగుండం ఏరియా కన్వీనర్ గీట్ల లక్ష్మారెడ్డి, నాయకులు డి శంకరాచారి, అక్కపాక శంకర్, తోట రవీందర్, మహిపాల్ రెడ్డి, తిరుపతి రెడ్డి, నవీన్ గార్లతో పాటు సిఐటియు, సిపిఎం నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## చెక్ డ్యామ్ కుల్చివేత ఇసుక మాఫియా పనే

- వారికి ఎమ్మెల్యే విజయ రమణారావు మద్దతు
- మాజీమంత్రి తన్నీరు హరీష్ రావు
- ఓదెల మండలం గుంపులలో కూలిపోయిన చెక్‌డ్యామ్‌ను పరిశీలించిన హరీష్ రావు , మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి



పెద్దపల్లి ప్రతినిధి నవంబర్ 25 అక్షరం న్యూస్‌బీ

“రైతులకు ఉపయోగపడే చెక్‌డ్యామ్‌ను ఇసుక మాఫియా ప్రయోజనాల కోసం స్థానిక కాంగ్రెస్ ఎమ్మెల్యే ప్రోత్సాహంతో కూల్చేశారు%ా% ఇది క్షమించరాని నేరం.” అని మాజీ మంత్రి, సిద్దిపేట్ శాసనసభ్యులు తన్నీరు హరీష్ రావు తీవ్రస్థాయిలో వ్యాఖ్యానించారు.మానేరు నదిపై గుంపుల గ్రామ పరిధిలో నిర్మించిన చెక్‌డ్యామ్ అనుమానాస్పదంగా కూలిపోయిన ఘటనపై ఆయన, పెద్దపల్లి మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డితో కలిసి పరిశీలన చేపట్టారు.

“నాణ్యత లోపం అంటూ తప్పించుకోవద్దు” హరీష్ రావుఈ సందర్భంగా హరీష్ రావు మాట్లాడుతూ,“ఈ చెక్‌డ్యామ్ నిర్మాణం గతంలో ప్రస్తుత ప్రభుత్వ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి పర్యవేక్షణలో జరిగినదే. నాణ్యత లోపం అంటూ తప్పించుకోవడానికి ప్రయత్నించకూడదు. ఇసుక మాఫియాను అడ్డుకునే బదులు, వారి కోసం ప్రభుత్వమే పనిచేస్తోంది. రాఘవ కన్స్ట్రక్షన్స్‌పై వెంటనే కేసులు నమోదు చేసి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలి.” అని తెలిపారు.

రైతుల ప్రయోజనాల విషయంలో ఏ మాత్రం రాజీ లేదని ఆయన స్పష్టంచేశారు.

“ఇది కాంగ్రెస్ నాయకుల ప్రోత్సాహంతో జరిగిన విధ్వంసం”

మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి

పెద్దపల్లి మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి మాట్లాడుతూ,

“ఈ చెక్‌డ్యామ్ కూల్చడంలో ఇసుక మాఫియా పాత్ర స్పష్టంగా కనిపిస్తోంది. స్థానిక కాంగ్రెస్ నాయకుల మద్దతుతో జరిగిన ఈ ధ్వంసం రైతులపై నేరం.” అని తీవ్రంగా ఆరోపించారు.

ప్రభుత్వం రైతుల ఆస్తిని రక్షించడంలో పూర్తిగా విఫలమైందని అన్నారు.

ఈ సందర్శన కార్యక్రమంలో మాజీ మంత్రి గంగుల కమలాకర్, హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి, కోరుట్ల ఎమ్మెల్యే సంజయ్ కుమార్, పెద్దపల్లి మాజీ గ్రంధాలయ చైర్మన్ రఘువీర్ సింగ్, జిల్లా మాజీ రైతు సమన్వయ అధ్యక్షుడు అశోక్ రెడ్డి, ఓదెల మాజీ జెడ్పీటీసీ గంట రాములు యాదవ్, శ్రీరాంపూర్ మాజీ జెడ్పీటీసీ వంగల తిరుపతి రెడ్డి, మాజీ ఎంపీపీ నూనెటి సంపత్ యాదవ్, మాజీ ఎంపీపీ స్రవంతి మోహన్ రావు, సింగిల్ విండో చైర్మన్లు, మండల అధ్యక్షులు, పట్టణ అధ్యక్షులు, మాజీ సర్పంచులు, మాజీ ఎంపీటీసీలు, గ్రామ శాఖ అధ్యక్షులు, కౌన్సిలర్లు, నాయకులు పాల్గొన్నారు .

## ఎట్టకేలకు రామగుండంలో 800 మెగావాట్ల విద్యుత్ ప్లాంటు ఏర్పాటుకు క్యాబినెట్ ఆమోదం

- శాసనసభ్యులు రాజ్ ఠాకూర్ మక్కాన్ సింగ్ కల సాకారం...
- గోదావరిఖనిలో కాంగ్రెస్ పార్టీ శ్రేణుల సంబరాలు...



జ్యోతి నగర్ ఎన్టిపిసి నవంబర్ 25 పెద్దపల్లి జిల్లా అక్షర న్యూస్

: హైదరాబాదులో (మంగళ వారం) జరిగిన మంత్రివర్గ క్యాబినెట్ సమావేశంలో రామగుండంలో ఎనిమిది వందల మెగావాట్ల సామర్థ్యం కలిగిన కొత్త విద్యుత్ ప్లాంటు ఏర్పాటుకు గ్రీన్ సిగ్నల్ లభించింది. దీంతో రామగుండం జెన్కో ఉద్యోగులు ఊపిరి పీల్చుకున్నారు. ఈ విద్యుత్ యూనిట్. వస్తుందో రాదో అనుకునే దశలో రామగుండం శాసనసభ్యులు మక్కాన్సింగ్ పట్టుదలతో ఇది సాధ్యమైంది. దీనితో రెండు సంవత్సరాలుగా ఎమ్మెల్యే శ్రీ రాజ్ ఠాకూర్ మక్కాన్ సింగ్ కల సాకారమైంది. తద్వారా పారిశ్రామిక ప్రాంతంలో అర్హత కలిగిన యువతకు ఉపాధి అవకాశాలు కలిగే అవకాశం ఉందని ఆయన పేర్కొన్నారు. ఈ సందర్భంగా గోదావరిఖని పట్టణ చౌరస్తాలో కాంగ్రెస్ పార్టీ శ్రేణులు పెద్ద ఎత్తున సంబరాలు నిర్వహించారు. టపాసులు పేల్చి, స్వీట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు బొంతల రాజేష్, దీటి బాలరాజు మాట్లాడుతూ గత రెండు సంవత్సరాలుగా రామగుండంలోని బి- పవర్ హౌస్ లో 800 మెగావాట్ల కొత్త విద్యుత్ ప్లాంటు ఏర్పాటు కోసం ఎమ్మెల్యే చేసిన ప్రయత్నం సాకారమైందని అన్నారు. రామగుండం కు భవిష్యత్తులో మహార్దశ ఉందని పేర్కొన్నారు. ఇటీవల 900 కోట్లతో నియోజకవర్గంలో ఎమ్మెల్యే సారధ్యంలో అన్ని విధాల అభివృద్ధి పనులు చేస్తున్నామని పేర్కొన్నారు. కొత్త విద్యుత్ ప్లాంటు పూర్తి అయితే స్థానికంగా ఉన్న యువతకు ఉపాధి అవకాశాలు వస్తాయన్నారు. గత బి ఆర్ ఎస్ ప్రభుత్వం చేతగానితనంతో ఈ ప్రాంతం అభివృద్ధికి నోచుకోలేదని పేర్కొన్నారు. చిల్లర మాటలతో ప్రజలను మభ్య పెట్టారని పేర్కొన్నారు. బీఆర్ఎస్, బిజెపి పార్టీలు ఉనికి కోసం నిరసన కార్యక్రమాలు చేస్తున్నారని ఎద్దేవా చేశారు. ప్రజలే వారికి బుద్ధి చెప్తారని హితువు పలికారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రులతో పాటు స్థానిక మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు కు కి కృతజ్ఞతలు తెలిపారు.



# తెలంగాణ సూపర్ థర్మల్ ప్లాంట్ వద్ద టెర్రరిస్ట్ అటాక్ మాక్‌డ్రిల్





- సజావుగా నిర్వహించిన సిఐఎస్ఎఫ్ ఎన్ టి పి సి పోలీసులు

జ్యోతి నగర్ ఎన్టిపిసి నవంబర్ 25 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్

ఎన్టిపిసి 1600 మెగావాట్ల

ప్లాంట్ ప్రధాన గేట్ వద్ద మంగళవారం సాయంత్రం 5.15 గంటల నుండి 5.45 గంటల వరకు “టెర్రరిస్ట్ అటాక్” అంశంపై సిఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో మాక్‌డ్రిల్ నిర్వహించారు. టెర్రరిస్టులు ప్లాంట్ పై అటాక్ చేసినప్పుడు ఏవైనా అత్యవసర పరిస్థితుల్లో స్పందించే విధానాలను మెరుగుపరచడం, బృందాల మధ్య సమన్వయాన్ని పరీక్షించడం లక్ష్యంగా ఈ డ్రిల్ చేపట్టినట్టు అధికారులు వెల్లడించారు.రామగుండం ఎన్టిపిసి సిఐఎస్ఎఫ్ సీనియర్ కమాండెంట్ అర్విండ్ కుమార్ పర్యవేక్షణలో, డిప్యూటీ కమాండెంట్ ఎస్. అంజనేయ రాజు నాయకత్వంలో జరిగిన ఈ వ్యాయామంలో సిఐఎస్ఎఫ్ సిబ్బంది, ఎన్టిపిసి సేఫ్టీ విభాగం, ఫస్ట్ ఎయిడ్ యూనిట్, ఎన్ టి పి సి పోలీసు బృందాలు పాల్గొన్నారు.డ్రిల్ సందర్భంగా ప్లాంట్ పరిసరాలను వేగంగా కార్డన్ చేయడం, అతి త్వరిత ఎవాక్యువేషన్ చర్యలు, గాయపడిన వారిని రక్షించి ప్రాథమిక చికిత్స అందించడం, సమాచార ప్రసారం, అలాగే సిఐఎస్ఎఫ్ ఎన్టిపిసి విభాగాల మధ్యబాహ్య శాఖల మధ్య సమన్వయం వంటి కీలక ఆపరేషన్లను బృందాలు విజయవంతంగా ప్రదర్శించాయి.అత్యవసర పరిస్థితుల్లో స్పందన వేగం, సిబ్బంది సిద్ధస్థితి, శాఖల మధ్య సమన్వయ సామర్థ్యాన్ని అంచనా వేసే అవకాశం ఈ మాక్‌డ్రిల్‌లో లభించింది. పూర్తిగా నియంత్రిత పరిస్థితుల్లో జరిగిన మాక్ డ్రిల్ ఎటువంటి అవాంఛనీయ ఘటనలు లేకుండానే విజయవంతంగా ముగిసిందని అధికారులు తెలిపారు.



## పెద్దపల్లి జిల్లాలో గ్రామపంచాయతీ ఎన్నికల షెడ్యూల్ ఖరారు

- మూడు దశల్లో పోలింగ్
- మొత్తం 263 పంచాయతీలు




పెద్దపల్లి ప్రతినిధి నవంబర్ 25 అక్షరం న్యూస్‌బీ

2025 గ్రామ పంచాయతీ ఎన్నికల నిర్వహణకు సంబంధించి పెద్దపల్లి జిల్లాలో మొత్తం 263 పంచాయతీలకు చెందిన 2,432 వార్డుల్లో పోలింగ్ జరగనున్నది. జిల్లా ఎన్నికల శాఖ విడుదల చేసిన షెడ్యూల్ ప్రకారం మూడు దశల్లో ఎన్నికలు నిర్వహించేందుకు ఏర్పాట్లు చేపట్టారు. అన్ని మండలాల్లో పోలింగ్ కేంద్రాలు, సిబ్బంది, భద్రత అంశాలపై సమగ్ర ప్రణాళికలు సిద్ధం చేస్తున్నట్టు అధికారులు తెలిపారు.

### మొదటి దశ౹ 99 పంచాయతీలు


మొదటి దశలో శ్రీరాంపూర్, కమాన్పూర్, రామగిరి, ముత్తారం, మంథని మండలాలకు చెందిన 99 గ్రామ పంచాయతీలు పోలింగ్‌కు వెళ్తాయి. ఈ దశలో మొత్తం 896 వార్డులు, 896 పోలింగ్ స్టేషన్లు ఏర్పాటు చేస్తున్నారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని పోలింగ్ కేంద్రాల్లో తగిన సదుపాయాలను ఏర్పాటు చేస్తున్నట్లు అధికారులు తెలిపారు.

### రెండో దశ 73 పంచాయతీలు

రెండో దశలో బొగ్గుగని ప్రాంతమైన రామగుండం, ధర్మారాం, జూలపల్లి, అంతర్గాం మండలాల్లోని 73 గ్రామ పంచాయతీలు ఎన్నికలకు వెళ్తాయి. ఈ దశలో 684 వార్డులు, 684 పోలింగ్ స్టేషన్లు ఏర్పాటయ్యాయి. పోలింగ్ నిర్వహణలో అత్యంత కీలకంగా భావించే ధర్మారాం మండలంలో ప్రత్యేక ఫోకస్ పెట్టనున్నట్లు తెలిపారు.

### మూడో దశ 91 పంచాయతీలు

మూడో దశలో సుల్తానాబాద్, ఎలిగేడు, పెద్దపల్లి, ఓదెల మండలాల్లోని 91 గ్రామ పంచాయతీలు పోలింగ్‌కు వెళ్తాయి. మొత్తం 852 వార్డులు, 852 పోలింగ్ స్టేషన్లు ఏర్పాటు చేశారు. పెద్దపల్లి, సుల్తానాబాద్ మండలాలు జనసాంద్రత అధికంగా ఉండటంతో అదనపు సిబ్బందిని నియమించేందుకు అధికారులు చర్యలు తీసుకుంటున్నారు. మొత్తం జిల్లా వివరాలుమొత్తం పంచాయతీలు: 263మొత్తం వార్డులు: 2,432మొత్తం పోలింగ్ స్టేషన్లు: 2,432పోలింగ్ కేంద్రాల సంఖ్య: 274ఎన్నికల సందర్భంగా చట్టం-సమాధాన నిర్వహణ, నియమావళి అమలు, మోడల్ కోడ్ పరిరక్షణపై ప్రత్యేక పర్యవేక్షణ బృందాలను ఏర్పాటు చేశారు. ప్రజాస్వామ్య పండుగను శాంతియుతంగా నిర్వహించేందుకు ఎన్నికల శాఖ అన్ని ఏర్పాట్లను పూర్తి వేగంగా చేపడుతున్నారు.




## కొనసాగుతున్న బడి బయట పిల్లల సర్వే



పెద్దపల్లి టౌన్ నవంబర్ 25 అక్షరం న్యూస్

పెద్దపల్లి పట్టణంలోని అన్ని ప్రాంతాలలో బడి బయట పిల్లల సర్వే నిర్వహిస్తున్నట్లు పెద్దపల్లి క్లస్టర్ సి ఆర్ పి బాలసాని వెంకటేశం తెలిపారు. బడి మధ్యలో మానేసిన పిల్లల తో పాటు వివిధ కారణాలతో పాఠశాలకు వెళ్లకుండా ఇంటి వద్ద ఉంటున్న విద్యార్థులను గుర్తించి వారి తల్లిదండ్రుల తో మాట్లాడి తిరిగి పాఠశాలకు వెళ్లేలా ప్రోత్సహిస్తున్నట్లు పేర్కొన్నారు. పెద్దపల్లి లోని రంగంపల్లి రోడ్ లో జరిగిన సర్వేలో వెంకటేశం తో పాటు హన్మంతుని పేట క్లస్టర్ సిఆర్పి ఈ. శ్రీనివాస్ పాల్గొన్నారు

## కళాశాల విద్యార్థులకు షిటీము అవగాహన




పెద్దపల్లి టౌన్ నవంబర్ 25 అక్షరం న్యూస్

పెద్దపల్లి జిల్లాలోని గాయత్రి జూనియర్ కళాశాలలో

రామగుండం సి.పి ఆదేశాల మేరకు పెద్దపెల్లి షీ టీమ్ వారు క్రిస్టియన్ కాలనీ లోని గాయత్రి జూనియర్ కళాశాల విద్యార్థులకు అవగాహన సదస్సు నిర్వహించారు ముఖ్య అతిథిగా షీ టీం ఇంచార్జ్ ఎస్సై లావణ్య మేడం పాల్గొన్నారు ఈ సందర్భంగా మాట్లాడుతూ మహిళల భద్రత మరియు ఆన్లైన్ మోసాలపై మరియు యాంటీ డ్రగ్స్ అనగా డ్రగ్స్ మరియు చెడు అలవాట్లకు అబ్బాయిలు దూరంగా ఉండాలని అమ్మాయి ల జోలికి వెళ్తే ఎలాంటి చెర్యలు తీసుకోబడుతాయానీ తెలిపారు ఈ సందర్భంగా మహిళల రక్షణ కోసం ప్రతి రోజు బస్టాండ్ మరియు ప్రధాన చౌరస్తాలో జన సమీకరణ ప్రాంతాల్లో కాలేజీల వద్ద షీ టీం నిరంతరంగా ఉంచడం జరుగుతుందని ఎవరైనా వేధింపులకు గురి చేస్తే మహిళలు విద్యార్థులు భయపడకుండా 6303923700 నంబర్ కు ఫోన్ చేసి సమస్య తెలపాలని కోరారు ఫోన్ చేసిన వారి వివరాలు గోప్యంగా ఉంచడం జరుగుతుందని స్పష్టం చేశారు అలాగే అత్యాశకు పోయి సైబర్ క్రైమ్ ఆన్లైన్ మోసాలు లోన్ యాప్స్ గురవుతున్నారని వాటికి జోలికి పోకుండా ఉండాలని ఎవరైనా ఆన్లైన్ మోసాలకు గురైతే సైబర్ క్రైమ్ హెల్ప్ లైన్ నెంబర్ 1930 కి సమాచారం ఇవ్వాలని, అలాగే మహిళలకు ఏదైనా ప్రమాదం ఉన్నట్లయితే బెదిరింపులకు గురైతే వెంటనే 100 నంబర్ కు డయల్ చేయాలని తెలిపారు ఈ కార్యక్రమంలో గాయత్రి విద్య సంస్థల చైర్మెన్ అల్లంకి శ్రీనివాస మరియు కళాశాల ప్రిన్సిపాల్ కుమార్, షీ టీమ్ సభ్యులు మౌనిక, సురేష్, స్నేహలత, మరియు కళాశాల అధ్యాపక బృందం,విద్యార్థులు పాల్గొన్నారు.

## గర్భస్థ శిశువు లింగ నిర్ధారణ వ్యతిరేక పగడ్బందీగా అమలు చేయాలి

- జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డా. వి. వాణిశ్రీ



పెద్దపల్లి ప్రతినిధి నవంబర్ 25 అక్షరం న్యూస్‌బీ

పెద్దపల్లి జిల్లా వైద్య, ఆరోగ్య శాఖాధికారి కార్యాలయంలో మంగళవారం పి.సి.పి.ఎన్.డి.టి. అడ్వైజరీ కమిటీ సమావేశం డా. వి. వాణిశ్రీ ఆధ్వర్యంలో నిర్వహించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ జిల్లాలో మొత్తం 32 స్కానింగ్ కేంద్రాలు రిజిస్టర్ అయ్యాయని, వాటిలో ప్రతినెల 8 నుంచి 10 కేంద్రాలను క్రమం తప్పకుండా తనిఖీ చేస్తూ, అన్ని కేంద్రాలు పరిశీలనకు లోబడేలా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ఈ నెల కూడా ఇప్పటికే తనిఖీలు పూర్తయ్యాయని పేర్కొన్నారు.గర్భస్థ శిశువు లింగ నిర్ధారణ వ్యతిరేక చట్టం %- 1994 (రాజాచీజు ాాఖ%) ప్రకారం గర్భంలోని బిడ్డ లింగాన్ని చెప్పడం నేరమని, ఈ నేరానికి పాల్పడిన వారికి లేదా అడిగిన వారికి మూడేళ్ల జైలు శిక్షతో పాటు రూ.10,000 జరిమానా విధించే అవకాశం ఉంటుందని గుర్తుచేశారు.జిల్లాలో ఈ చట్టాన్ని పకడ్బందీగా అమలు చేస్తున్నట్లు తెలిపారు. ప్రభుత్వ, ప్రైవేట్ ఆసుపత్రుల్లో గర్భిణులకు చేసే స్కానింగ్ వివరాలను ఫారం ఎఫ్ నింపడం తప్పనిసరి అని, ఆ వివరాలు సక్రమంగా నమోదు చేయాలని కమిటీ సభ్యులు సూచించారు.సమావేశంలో లిలిదా. రవీందర్ (పిల్లల వైద్య నిపుణులు), డా. ప్రవంతి (గైనకాలజిస్ట్), కె. రాజగోపాల్ (రెడ్ క్రాస్ అధ్యక్షులు), స్నేహ శ్రీపతి (జిల్లా


## కార్మిక రంగాన్ని నిర్వీర్యం చేస్తున్న కేంద్ర ప్రభుత్వం



చట్టబద్రత లేని నాలుగు కోడ్స్ ను వెంటనే రద్దు చేయాలి ఐఎన్టీయూసీ

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా/కొత్తగూడెం/ నవంబర్ 25/ అక్షరం న్యూస్: కేంద్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన చట్టబద్రత లేని నాలుగు కోడ్స్ నిర్ణయాన్ని ఖండిస్తూ బి. జనక్ ప్రసాద్, సెక్రటరీ జనరల్, ఐఎన్టీయూసీ, తెలంగాణ రాష్ట్ర మినిమం వేజెస్ అడ్వైజరీ బోర్డు చైర్మన్ ఆదేశాల మేరకు జేబీసీ ఆధ్వర్యంలో కొత్తగూడెం ఏరియాలోని మైన్స్, ఓపెన్ కాస్ట్, మరియు డిపార్ట్మెంట్లలో నిర్వహించిన ఆందోళనల్లో, ఐఎన్టీయూసీ శ్రేణులు పెద్ద ఎత్తున పాల్గొని నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన వ్యక్తం చేశారు. ఫిట్ కార్యదర్శుల అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ఐఎన్టీయూసీ వైస్ ప్రెసిడెంట్ యండి.రజాక్, జాక్ నాయకులు పాల్గొని, దేశీయ పారిశ్రామిక రంగాన్ని దేశ, విదేశీ పెట్టుబడిదారులకు ధారాదత్తం చేస్తున్న కేంద్ర ప్రభుత్వ విధానాలను తీవ్రంగా వ్యతిరేకిస్తూ, కొత్తగూడెం ఏరియా బొగ్గు గనుల్లో, ఓపెన్ కాస్ట్ గనుల్లో మరియు డిపార్ట్మెంట్లలో కార్యాలయాల్లో ఉద్యోగులు నల్లబ్యాడ్జీలు ధరించి ర్యాలీలు నిర్వహించారు. పెద్ద ఎత్తున నినాదాలు చేస్తూ గని యాజమాన్యాలకు మెమోరాండాలు సమర్పించి, కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన నాలుగు కోడ్స్ పత్రాలను దహనం చేసి నిరసన తెలిపారు. ఈ కార్యక్రమంలో జెపిసి నాయకులు సెంట్రల్ కమిటీ నాయకులు బ్రాంచ్ కమిటీ నాయకులు, ఫిట్ కార్యదర్శులు, ఆర్గనైజ్ సెక్రటరీ ఆల్ కమిటీ మెంబర్స్ పాల్గొని విజయవంతం చేశారు.

## ఘనంగా ఏఎంసీ వైస్ చైర్మన్ జన్మదిన వేడుకలు



పెద్దపల్లి జిల్లా,నవంబర్ 25 అక్షరం న్యూస్:

మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సబ్బని రాజమల్లు జన్మదిన వేడుకలను శ్రీరాంపూర్ మండల కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్ కార్యాలయ ఆవరణలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో కాంగ్రెస్ నాయకులు ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ రాజమల్లు ఆయురారోగ్యాలతో ఎల్లప్పుడూ సుఖ సంతోషాలతో ప్రజా సేవలో ఉండాలని ఆ దేవుని ప్రార్థిస్తున్నట్టు తెలిపారు ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ రామిడి తిరుపతిరెడ్డి, మాజీ సర్పంచ్ మాదాసి సతీష్, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు ఎనగంటి రవి, ధ్యాగేటి రామచంద్రం, మాజీ ఎంపిటిసి బంగారి రమేష్, యువజన సంఘం మండల అధ్యక్షులు సొన్నాయి టెంకం శివరామకృష్ణ నాయకులు సొన్నాయి టెంకం ప్రేమ్ సాగర్,రానవేన క్రాంతి, తాండ్ర సురేష్, మద్దుల నరేష్, ఎనగంటి నవీన్, పొట్టాల నరసయ్య, బొంకూరి రాజయ్య, కొంతం మధుకర్ తదితరులు పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోలు కేంద్రాల ఏర్పాటుతో అక్రమాలకు అడ్డుకట్ట

- రైతులకు మద్దతుధర కల్పించేందుకు విక్రయ కేంద్రాలు దోహదం
- ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో సౌకర్యాలు కల్పించండి
- పెనగడపలోధాన్యం కొనుగోలుకేంద్రాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే : కూనంనేని



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా/ చుంచుపల్లి/ నవంబర్ 25/ అక్షరం న్యూస్ : ధాన్యం కొనుగోలు కేంద్రాల ఏర్పాటుతో రైతుల శ్రమను దోచుకునే దళారి వ్యవస్థకు అడ్డుకట్టపడుతుందని, రైతులు కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకొని ఆర్థికాభివృద్ధి సాధించాలని కొత్తగూడెం శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావు అన్నారు. చుంచుపల్లి మండలం పెనగడప గ్రామంలో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం, కొత్తగూడెం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని మంగళవారం ఆయన ప్రారంభించారు. అనంతరం జరిగిన రైతు సభలో కూనంనేని మాట్లాడుతూ రైతులకు మద్దతుధర కల్పించేందుకు, రవాణాభారాన్ని తగ్గించేందుకు సహకార సంఘాల ద్వారా నియోజకవర్గ వ్యాప్తంగా కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేస్తున్నామని, రైతులు పండించిన ప్రతిగింజను కొనుగోలు చేసేవిధంగా ఏర్పాట్లు జరిగాయన్నారు. ధాన్యం కొనుగోలు విషయంలో అధికారులు ఎటువంటి అలసత్వం వహించకుండా, నాణ్యతా ప్రమాణాల పేరుతో రైతులను ఇబ్బంది పెట్టకుండా, తరుగు పేరుతో కోత విధించకుండా సత్వరమే కొనుగోలు ప్రక్రియను పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. క్షేత్రస్థాయిలో కొనుగోలు కేంద్రాల నిర్వహణలో ఏమైనా సమస్యలు తలెత్తితే, తమ దృష్టికి తీసుకురావాలని, తక్షణమే పరిష్కరించడానికి కృషి చేస్తానని రైతులకు హామీ ఇచ్చారు. ముఖ్యంగా, కొనుగోలు చేసిన ధాన్యం యొక్క బస్తాలను తరలించడంలో ఆలస్యం జరగకుండా, ఎప్పటికప్పుడు మిల్లులకు చేరేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. రైతులకు చెల్లించాల్సిన నగదును కూడా త్వరగా వారి ఖాతాల్లో జమ చేయాలన్నారు. టార్పాలిన్లు, తూకాల పరికరాలు, తగిన బస్తాల కొరత లేకుండా జాగ్రత్తలు తీసుకోవాల్సిన బాధ్యత అధికారులదేనన్నారు. ఈ నూతన కేంద్రం ఏర్పాటుతో పెనగడప పరిసర గ్రామాలకు చెందిన రైతులు తమ ధాన్యాన్ని అమ్ముకోవడానికి దూరం వెళ్లాల్సిన ఇబ్బందులు తొలగాయన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా, సంఘం అధ్యక్షులు మండే హన్మంతరావు, ఉపాధ్యక్షులు కూచిపూడి జగన్, తహసీల్దార్ కృష్ణ ప్రసాద్, ఎంపిడిఓ సుభాషిణి, ఏఓ రామేశ్వరి, నాయకులు సలిగంటి శ్రీనివాస్, వీరస్వామి, వి మల్లికార్జున్, సుధాకర్, మన్నే వెంకన్న, హుమయున్, తోట రాజు, జగదాంబ, స్థానిక రైతులు పాల్గొన్నారు



## డిసెంబర్ 31 లోపు పెండింగ్ ప్రీమెట్రిక్ స్కాలర్షిప్ దరఖాస్తులు సమర్పించాలి

- జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష
- అర్హులైన ప్రతి విద్యార్థి దరఖాస్తు చేసుకునేలా చర్యలు
- ప్రీ మెట్రిక్ స్కాలర్ షిప్ దరఖాస్తుల పై సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించిన జిల్లా కలెక్టర్



పెద్దపల్లి ప్రతినిధి, నవంబర్ 25 అక్షరం న్యూస్

జిల్లాలో పెండింగ్ ప్రీ మెట్రిక్ స్కాలర్షిప్ దరఖాస్తులు డిసెంబర్ 31 లోపు సమర్పించాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సంబంధిత అధికారులను ఆదేశించారు. మంగళవారం పెండింగ్ ఎస్సి విద్యార్థుల ప్రీ మెట్రిక్ స్కాలర్షిప్ దరఖాస్తుల పై సమీకృత జిల్లా కలెక్టరేట్ లో హాస్టల్ వెల్ఫేర్ అధికారులతో జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష రివ్యూ నిర్వహించారు.ఈ సందర్భంగా లిజిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ,లి ప్రభుత్వ విద్యా సంస్థల్లో 5 నుంచి 10వ తరగతి చదివే ఎస్సి విద్యార్థులకు, ప్రైవేట్ పాఠశాలలో 9 నుంచి 10వ తరగతి చదివే ఎస్సి విద్యార్థులకు ప్రీ మెట్రిక్ స్కాలర్ షిప్ ప్రభుత్వం అందిస్తుందని, అర్హులైన ప్రతి ఎస్సి విద్యార్థికి ఈ స్కాలర్ షిప్ చేరే విధంగా దరఖాస్తులు సమర్పించేలా చర్యలు చేపట్టాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. 5 నుంచి ఎనిమిదవ తరగతి చదివే ఎస్సీ బాలికలకు సంవత్సరానికి 1500 రూపాయలు, బాలురకు సంవత్సరానికి 1000 రూపాయలు, 9, 10వ తరగతి చదివే బాల బాలికలకు సంవత్సరానికి 3500 రూపాయల స్కాలర్షిప్ అందించడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారుప్రస్తుత విద్యా సంవత్సరానికి సంబంధించి విద్యార్థుల ప్రీ మెట్రిక్, దరఖాస్తులు క్షేత్ర స్థాయిలో వెంటనే డిసెంబర్ 31 లోపు సమర్పించాలని కలెక్టర్ తెలిపారుజిల్లాలోని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాల హెడ్మాస్టర్ల తో సమన్వయం చేసుకుంటూ ఎస్సి విద్యార్థుల్లో పెండింగ్ స్కాలర్ షిప్ దరఖాస్తులు సమర్పించేందుకు తగిన చర్యలు తీసుకోవాలని, అందుబాటులో ఉన్న బృందాలుగా విభజిస్తూ వెంటనే దరఖాస్తులు సమర్పించేలా చూడాలని తెలిపారు.పాఠశాలల వద్ద ఎస్సి విద్యార్థుల సమర్పించిన స్కాలర్షిప్ దరఖాస్తు హర్డ్ కాపీలను విద్యార్థుల బయోమెట్రిక్ ఆథాంటికేషన్ పూర్తిచేసి ఎస్సీ అభివృద్ధి అధికారి కార్యాలయంలో సమర్పించాలని కలెక్టర్ ఆదేశించారుపాఠశాలల్లో స్కాలర్షిప్ దరఖాస్తు చేసుకోని ఎస్సి విద్యార్థులకు వెంటనే సమాచారం అందించి ఈ రోజు%శ్రీజూం:7/ఇశ్రీఖఅఫ్మఖుఖువఖాఖూం.ఎన్గర్వ.గ్రశీఙ. ఆఅ% వెబ్ సైట్ లోదరఖాస్తు చేసుకునే విధంగా ప్రత్యేక శ్రద్ధ వహించాలని కలెక్టర్ సూచించారు.ప్రభుత్వ ప్రైవేటు విద్యా సంస్థలలో చివరి విద్యార్థి వరకు స్కాలర్షిప్ దరఖాస్తు బయోమెట్రిక్ ఆథాంటికేషన్ పూర్తి చేసుకొని హార్డ్ కాపీలను ఎస్సీ అభివృద్ధి అధికారి కార్యాలయంలో సమర్పించాలని కలెక్టర్ ఆదేశించారులిసకాలంలో స్కాలర్షిప్ దరఖాస్తు చేసుకోని పక్షంలో నష్టపోవాల్సి ఉంటుందని, దీని పరిగణలోకి తీసుకొని అత్యంత ప్రాధాన్యత క్రమంలో ఈ పని పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారుఈ సమావేశంలో జిల్లా ఎస్సీ అభివృద్ధి అధికారి రవీందర్, హెచ్.డబ్ల్యు.ఓ లు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## స్త్రీ భద్రత - సమాజ బాధ్యత

**యువత మహిళా వివక్ష ను అడ్డుకోవాలి.**

సుల్తానాబాద్, (పెద్దపల్లి జిల్లా) ,అక్షరం న్యూస్ ప్రతినిధి, నవంబర్ 25.

(మహమ్మద్ యూనుస్ అలీ)




ప్రపంచంలో స్త్రీ ను పూజించే ఏకైక అగ్రగామి దేశమని గొప్పలు చెప్పుకుంటూనే స్త్రీ భద్రతపై సమాధానం ఇవ్వలేని స్థితి లో మన సమాజముంది. తల్లిగా, చెల్లిగా, స్నేహితురాలిగా, ఉద్యోగినిగా అన్ని పాత్రల్లో మనకు సమానంగా, త్యాగాల్లో మనకంటే ఎంతో ముందుగా నిలబడే మహిళపై జరుగుతున్న హింసను మాత్రం ఆపలేకపోతున్నాం. ప్రతి కుటుంబం లోని మహిళా ఏదో ఒక రకపు వివక్షకు గురవుతూనే ఉంది. ఇంటి నుంచి బయటకు అడుగు వేయడం తో మొదలయ్యే వేధింపు జీవితపు చివరి ఊపిరి వరకు భరించడం మహిళ దురదృష్టం. అనేక మంది మహిళలు ప్రతి రోజూ గృహ హింస, లైంగిక దాడులు, వరకట్న వేధింపులు, ఉద్యోగ స్థల అవమానాలు, ఆన్‌లైన్ బెదిరింపులు, ప్రయాణ ఇబ్బందులు,ఇలా ఎన్ని రకాల వేదనలను అనుభవిస్తునే ఉన్నారు. పిర్యాదు చేస్తే కుటుంబం బాగోదు, సమాజం నవ్వుతుంది, నాలుగురు నాలుగు రకాలుగా అనుకుంటారు అనే ఒత్తిడి స్త్రీ నోరు మూయిస్తోంది. తమపై జరుగుతున్నా అన్యాయాన్ని బయటపెట్టడానికి కూడా భయపడాల్సిన పరిస్థితి, ఒక రకంగా చెప్పాలంటే ఇది మనం ఏర్పర్చుకున్నమన సమాజ చెడు ప్రతిబింబం. స్త్రీలపై అత్యాచారాలు, లైంగిక వేధింపుల కారణంగా అత్మనూన్యతా భావానికి లోనై స్త్రీలు ఆత్మహత్యలు చేసుకోవడం లాంటి సంఘటనలు నివారించేందుకు 1999 డిసెంబరు 17 వ తేదీన ఐక్యరాజ్యసమితి ప్రతి సంవత్సరం నవంబరు 25 న స్త్రీల హక్కుల పరిరక్షణ, స్త్రీ హింసా వ్యతిరేక దినంగా పాటించాలని నిర్ణయించింది. మన దేశం లో ఏళ్లుగా మహిళల పై జరుగుతున్న అణచివేత, పై ప్రభుత్వాలు తీసుకునే ప్రత్యామ్న చర్యలతో ఊహించినంత మార్పు సాధ్యం కావడం లేదు, ఇప్పటికీ మహిళలు ను వంట గదికే పరిమితం చేయాలని పట్టు బడుతున్న వారున్నారు. ప్రపంచంపు అన్నీ రంగాల్లో మహిళలు మగ వారితో సమానంగా,అంతకంటే కొంత ఎక్కువగానే తమను తాము నిరూపించుకుంటున్నారు.రక్షణ దళల్లో కూడ మహిళలు తాము నిరూపించుకుని సత్తా చాటారు, ఇంతగా పురోగతిని సాధిస్తున్నబాలికలను బరువుగా భావించే వారు, బాలిక జన్మ తో దుఃఖ పడేవారుండటం విచారకరం. లింగ భేదాలను రూపుమాపలేక పోతున్న నిస్సహాయ స్థితి లో మన సమాజం సాగుతుంది, ఇంకా స్త్రీ కు పూర్తి స్వేచ్ఛా లభించ లేదనేది కఠోర వాస్తవం. ఈ మధ్య కాలం లో మహిళా సాధికారత, స్వయం రక్షణ లాంటి విశయాల పై సామాజిక సంస్థలు, కళాశాలలు,రక్షణ విభాగ అధికారులు సదస్సు ల ద్వారా అవగాహన కల్పించే ప్రయత్నాలు చేస్తున్నారు. మహిళలను స్వీయ రక్షణ చేసుకునే విధంగా వారిని తీర్చిదిద్దే ప్రయత్నాలు ఇంకా జరుగుతూనే ఉన్నాయి. మహిళలు ముఖ్యంగా తమ హక్కుల పై అవగాహన పెంచుకుంటూ భారతీయ శిక్ష స్మృతి అందిస్తున్న ఈ ప్రత్యేక న్యాయ సలహాలను ఆచరించడం తో వివక్ష నుంచి బయట పడ వచ్చు. దేశంలో స్త్రీలను రక్షించే అనేక చట్టాలు ఉన్నప్పటికీ అమలు లో కఠినతరం లేక పోవడం తో ఫలితాలు అంతగా ప్రభావితం చేయలేక పోతున్నాయి. ఇక్కడొక విషయం గుర్తించుకోవాలి "స్త్రీని అణగదొక్కే దేశం అభివృద్ధి దిశగా సాగదు" ఇది చరిత్ర చెప్పే నిజం. ఆమె బలపడితేనే దేశం బలపడుతుంది మహిళ ఆర్థికంగా బలపడితే, విద్యతో ఎదిగితే, ఆత్మవిశ్వాసం పెరిగితే, హింసకు తలొగ్గదు. స్త్రీ పై హింసను నిలువరించడానికి ప్రభుత్వం మాత్రమే కాదు, కుటుంబం, పాఠశాల, సమాజం, యువత, అందరూ ముందుకు రావాలి. వీటన్నింటినీ అరికట్టే ప్రయత్నంలో ప్రతి పౌరుడు భాగస్వాములై ఉండాలి. అంతర్జాతీయ స్త్రీ హింసా వ్యతిరేక దినం,ఒక్కరోజు కార్యక్రమంతో ముగియకూడదు.

Printed, Published and Owned by Shaik Yacoob Pasha, at Sri Venkateshwara Printers. Published at 7-4-29, Medarabasti Kothagudem, Bhadradri Kothagudem Districrt-507 101, Districrt : Khammam Editor: Shaik Yacoob Pasha, RNI NO. TELTEL/2018/75419, e-mail: aksharamtsnews@gmail.com. Mobile : 9391690609

## 28న అఖండ-2 ప్రీరిలీజ్ ఈవెంట్

**ముఖ్య అతిథిగా రానున్న సిఎం రేవంత్**




నందమూరి బాలకృష్ణ, డైరెక్టర్ బోయపాటి శ్రీను కాంబోలో అఖండకు సీక్వెల్ గా వస్తున్న చిత్రం 'అఖండ-2. ఇప్పటికే రిలీజ్ చేసిన అఖండ 2 ఫస్ట్ గ్లిమ్స్ సంచలనం సృష్టించింది. ఇటీవల వచ్చిన ఈ సినిమా ఫస్ట్ సింగిల్ జాజికాయ జాజికాయ భారీ వ్యూస్ రాబట్టిన ఈ సెన్సేషన్ సినిమాకు థమన్ సంగీతం అందిస్తున్నాడు. డిసెంబర్ 5న అఖండ 2 వరల్డ్ వైడ్ గా రిలీజ్ కు రెడీ అయింది. ఈ నేపథ్యంలో ప్రమోషన్స్ లో జోరు పెంచింది టీమ్. అందులో భాగంగానే అఖండ 2 ప్రీ రిలీజ్ ఈవెంట్ ను నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. ఈ నెల 28న నిర్వహించబోయే అఖండ 2 ప్రీ రిలీజ్ ఈవెంట్ కు తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ముఖ్య అతిధిగా రాబోతున్నారు. ఇందుకు సంబంధించి అనౌన్స్ మెంట్ కూడా రాబోతుంది. అలాగే ఈ వేడుకకు ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ ని కూడా మరో అతిథిగా పిలిచేందుకు ప్లాన్ చేశారట మేకర్స్. కానీ బన్నీ ప్రస్తుతం అట్లీ సినిమా షూటింగ్ లో బిజీగా ఉండడం వల్ల రావడం కుదరడం లేదట. సినిమా రిలీజ్ అయ్యాక సక్సెస్ మీట్ కి బన్నీ వచ్చే అవకాశం ఉందని తెలుస్తోంది. మరోవైపు డిసెంబరు 4న రాత్రి నుంచే ప్రీమియర్లు ప్రదర్శించాలని నిర్మాతలు ప్లాన్ చేస్తున్నారు. అందుకు తగ్గ అనుమతుల కోసం నిర్మాతలు ఎదురు చూస్తున్నారు.

## రాజాసాబ్ పాటకు భారీగా వ్యూస్..లైక్స్

**మూవీపై నిర్మాతల్లో పెరిగిన విశ్వాసం**




ప్రభాస్ హీరోగా పాన్ ఇండియా సినిమా ది రాజా సాబ్ పై దేశవ్యాప్తంగా భారీ అంచనాలు నెలకొన్నాయి. గత ఏడాది కల్కితో వరల్డ్‌వైడ్ బ్లాక్‌బస్టర్ హిట్ అందుకున్న ప్రభాస్ సినిమాపై అభిమానులు, ప్రేక్షకులు ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. సంక్రాంతి రిలీజ్‌గా ఈ సినిమా సిద్ధమవుతుండటంతో హైప్ మరింత పెరిగింది. ఇదిలా ఉండగా, చిత్రబృందం నుంచి వచ్చిన తొలి పాట నవంబర్ 23 విడుదలైంది. కొంత ఆలస్యంగా వచ్చినప్పటికీ, ఆన్‌లైన్‌లో పాటకు మంచి స్పందన లభించింది. టాప్ రికార్డులను బద్దలు కొట్టకపోయినా,ఈ పాటకు వచ్చిన వ్యూస్, లైక్స్ మాత్రం ఆకట్టుకునే స్థాయిలో ఉన్నాయి. విడుదలైన తొలి 24 గంటల్లో ఈ పాటకు దాదాపు 14.92 మిలియన్ వ్యూస్, 335.4ఐ లైక్స్ వచ్చాయి. ఇది పెద్ద రికార్డ్ కాకపోయినా, ఆలస్యంగా వచ్చిన పాటకు ఇవి గుడ్ నెంబర్స్‌గా పరిగణిస్తున్నారు. ప్రభాస్ తాజాగా చేసిన సినిమాలతో పోలిస్తే, ఈ పాటలో ఆయన లుక్, స్క్రీన్ ప్రెజెన్స్ చాలా బాగుందని నెటిజన్లు పేర్కొంటున్నారు. ప్రత్యేకంగా, పాట యూట్యూబ్‌లో విడుదలైన తర్వాత కేవలం 23 నిమిషాల్లో 100ఐ లైక్స్ చేరుకోవడం పాటకు వచ్చిన వేగవంతమైన రెస్పాన్స్‌ను సూచిస్తోంది. ఇది ప్రభాస్ క్రేజ్‌కి నిదర్శనమని అభిమానులు సోషల్ మీడియాలో పోస్ట్ చేస్తున్నారు. పాట విడుదల సందర్భంగా హైదరాబాద్‌లోని విమల్ థియేటర్‌లో ఏర్పాటు చేసిన ప్రత్యేక స్క్రీనింగ్‌కు భారీగా అభిమానులు హాజరై మాస్ సెలబ్రేషన్స్ చేశారు. ప్రేక్షకుల నుంచి పాజిటివ్ రెస్పాన్స్ అందుకుంది. దీంతో 'ది రాజా సాబ్'పై అంచనాలు మరింతగా పెరిగాయి. త్వరలో రానున్న ట్రైలర్, మిగతా పాటలు ఎలా ఉండబోతున్నాయి, సంక్రాంతి సీజన్‌లో ఈ సినిమా ఎంతటి మాస్ స్టార్మ్ సృష్టించబోతుందో అనే ఆసక్తి పెరుగుతోంది.

## స్మృతి మంధాన పెళ్లి వాయిదాపై రూమర్స్

స్మృతి మంధాన, పలాశ్‌ముచ్చల్ ల వివాహంలో ట్విస్ట్ ల మీద ట్విస్ట్ లు చోటు చేసుకుంటున్నాయి. ముఖ్యంగా వీరి పెళ్లి వాయిదాపై అనేక రూమర్స్ నెట్టింట హల్ చల్ చేస్తున్నాయి. ముందుగా అనుకున్నట్లు నవంబర్ 23న వీరి పెళ్లి మహారాష్ట్రలోకి సాంగ్లీలో నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేశారు. ప్రీవెడ్డింగ్ షూట్ లో స్మృతి మంధాన, పలాశ్‌ముచ్చల్ ఫుల్ జోష్ గా డ్యాన్స్ లు చేశారు. ఒకరి మెడలో మరోకరు పూల మాలలు కూడా వేసుకున్నారు. మరికొన్ని గంటల్లో పెళ్లి వేడుక జరుగనుంది. ఇంతలో స్మృతి మంధాన తండ్రి శ్రీనివాస్ కు గుండెపోటు రావడంతో వెంటనే ఆస్పత్రికి తరలించారు. ఆ తర్వాత పెళ్లిని వాయిదా వేస్తున్నట్లు స్మృతి మంధాన కుటుంబ సభ్యులు ప్రకటించారు. మరుసటి రోజు పలాష్ ముచ్చల్ అస్వస్థతకు గురయ్యి వెంటనే కోలుకున్నాడు. ఆ తర్వాత స్మృతి మంధాన తన ఇన్ స్టాలోని వెడ్డింగ్, నిశ్చితార్థంకు సంబంధించిన అన్నిఫోటోలు, వీడియోలను డిలీట్ చేసింది. ఈ క్రమంలో అసలు వీరి మధ్య ఏంజరుగుతుందో అని నెట్టింట అనేక రూమర్స్ వార్తలు హల్ చల్ చేస్తున్నాయి.

# భాగ్యశ్రీతో డేటింగ్ అంతా ఉత్తిదే


**కొట్టిపడేసిన హీరో రామ్**



ఎనర్జిటిక్ స్టార్ రామ్ పోతినేని హీరోగా భాగ్యశ్రీ హీరోయిన్ జంటగా వస్తున్న మూవీ ఆంధ్రాకింగ్ తాలూకా నవంబర్ 27న రిలీజ్ కాబోతోంది. అయితే ఈ సినిమా మొదలైనప్పటి నుంచి రామ్, భాగ్య శ్రీ డేటింగ్ లో ఉన్నారంటూ ఓ రేంజ్ లో రూమర్లు వస్తున్నాయి. ఇద్దరూ ప్రైవేట్ గా కలుసుకుంటున్నారని.. విదేశాలకు టూర్లకు వెళ్తున్నారంటూ రకరకాల రూమర్లు వస్తూనే ఉన్నాయి. ఇక మూవీ రిలీజ్ డేట్ దగ్గర పడుతుండటం తో వరుస ప్రమోషన్లు చేస్తున్నారు. ఇందులో భాగంగా ఓ ఇంటర్వ్యూలో పాల్గొన్న రామ్.. దీనిపై క్లారిటీ ఇచ్చారు. డేటింగ్ రూమర్లు అన్నీ ఫేక్ అంటూ కొట్టి పారేశాడు. భాగ్య శ్రీ తనకు మంచి ఫ్రెండ్ అని క్లారిటీ ఇచ్చాడు. ఈ సినిమా కోసం నేను స్వయంగా ఓ లవ్ సాంగ్ రాశాను. అప్పటి నుంచి మా ఇద్దరి మధ్య ఏదో ఉందని అంతా అనుకుంటున్నారు. భాగ్య శ్రీపై ఇంట్రెస్ట్ లేకుండా ఇంత మంచి సాంగ్ రాయడు కదా అని అంతా అనుకుంటున్నారు. కానీ భాగ్యశ్రీని మా సినిమా కోసం తీసుకోక ముందే ఆ పాట రాశాను. సినిమాలోని హీరో, హీరోయిన్ పాత్రల మధ్య అంత మంచి బాండింగ్ ఉంటుంది కాబట్టే ఆ పాట బాగా వచ్చింది. అంతకు మించి మా మధ్య ఏమీ లేదు. భాగ్య శ్రీ మంచి యాక్టర్ అంటూ చెప్పాడు రామ్. భాగ్య శ్రీ కూడా ఇదే విషయంపై స్పందిస్తూ.. రామ్ తనకు మంచి ఫ్రెండ్ మాత్రమే అని తెలిపింది. రజనీకాంత్ అంటే నాకు చాలా ఇష్టం. చిన్నప్పటి నుంచి చెన్నైలో పెరిగాను. ఆయన సినిమాలన్నీ చూసేవాడిని. 'బాషా' సినిమా అనుభవాన్ని ఎప్పటికీ మర్చిపోలేను. ఆ సినిమాకు 100వ రోజు కూడా టికెట్స్ దొరకలేదు. చివరి నిమిషంలో రెండు టికెట్స్ దొరికాయి. దీంతో నేను మా ఫ్రెండ్ వెళ్లాం. ఆరోజు థియేటర్‌లో అభిమానులు ఆ సినిమాను సెలబ్రేట్ చేసుకోవడం చూసి ఆశ్చర్యపోయాను. అప్పటికే వాళ్లు ఆ సినిమాను ఎన్నోసార్లు చూసి ఉంటారు. డైలాగులు కూడా తెలిసిపోయి ఉంటాయి. అయినా అందరూ ఆసక్తిగా చూడడం చూసి నేను షాకయ్యానని రామ్ తెలిపాడు. ఎవరైనా సక్సెస్ కావాలంటే వారికి రెండు ప్రధాన కారణాలు ఉంటాయి. ఎవరికి వారు తాము చేసే పని మీద శ్రద్ధ కలిగిఉండాలి. అలాగే దానికోసమే పుట్టాం అనిపించేలా చాలా కష్టపడాలి. నాకు ఆ రెండు లక్షణాలు ఉన్నాయి. అందుకే ఎప్పటికైనా విజయం సాధిస్తాననే నమ్మకం ఉందన్నాడు.

## 28న నెట్‌ఫ్లిక్స్‌లో మాస్ జాతర రిలీజ్

మాస్ మహారాజా రవితేజ హీరోగా నటించిన 75వ చిత్రం 'మాస్ జాతర'. యంగ్ బ్యూటీ శ్రీలీల హీరోయిన్ గా కనిపించిన ఈ సినిమాకు భాను భోగవరపు దర్శకత్వం వహించాడు. అక్టోబరు 31న ప్రీమియర్స్ తో వరల్డ్ వైడ్ గా రిలీజ్ అయింది. కానీ ప్రీమియర్ షో నుండే ఈ సినిమా ప్లాప్ టాక్ తెచ్చుకుంది. రొటీన్ రెగ్యులర్ కథ, బోరింగ్ స్క్రీన్ ప్లేతో ఆడియెన్స్ కు విసుగుతెప్పించాడు దర్శకుడు. రాజేంద్ర ప్రసాద్ క్రింజ్ కామెడి నవ్వుతెప్పించకపోగా విసిగించింది. కనీసం మినిమం వసూళ్లు కూడా రాబట్టలేక రవితేజ కెరీర్ లో మరో డిజాస్టర్ గా మిగిలింది. రిలీజ్ కు ముందే మాస్ జాతర డిజిటల్ రైట్స్ ను నెట్ ఫ్లిక్స్ భారీ ధరకు కొనుగోలు చేసింది. థియేటర్ లో ప్లాప్ అయినా ఈ సినిమా ఓటీటీ రిలీజ్ డేట్ ఫిక్స్ చేసుకుంది. ఈ నెల 28 నుండి నెట్ ఫ్లిక్స్ ఈ సినిమాను స్ట్రీమింగ్ కు తీసుకురాబోతుంది. తెలుగు, తమిళ్, మలయాళం, కన్నడ భాషలలో ఈ సినిమాను స్ట్రీమింగ్ తీసుకువస్తుంది నెట్ ఫ్లిక్స్. థియేటర్ లో రిలిజ్ అయిన 28 రోజుల తర్వాత మాస్ జాతర ను స్ట్రీమింగ్ చేస్తుంది నెట్ ఫ్లిక్స్.



# చేతులెత్తేసిన టీమిండియా

- రెండో ఇన్నింగ్స్ లోనూ అదే తడబాటు
- 27 పరుగులకే 2 వికెట్లు సమర్పణ
- భారత్ ముందు 549 పరుగుల భారీ లక్ష్యం
- 260/5 స్కోర్ వద్ద రెండో ఇన్నింగ్స్ డిక్లేర్
- 522 పరుగుల వెనుకంజలో టీమిండియా
- విజయానికి 8 వికెట్ల దూరంలో సౌతాఫ్రికా



సౌతాఫ్రికాతో రెండో టెస్ట్‌లో టీమిండియా చేతులెత్తేసింది. 549 పరుగుల భారీ లక్ష్యంతో రెండో ఇన్నింగ్స్ ప్రారంభించిన టీమిండియా నాలుగో రోజు ఆట ముగిసే సమయానికి 15.5 ఓవర్లలో 2 వికెట్లు కోల్పోయి 27 పరుగులు చేసింది. ఓపెనర్లు యశస్వి జైస్వాల్(13), కేఎల్ రాహుల్(6) దారుణంగా విఫలమయ్యారు. నైట్‌వాచ్‌మన్‌గా కుల్దీప్ యాదవ్(2 బ్యాటింగ్) బ్యాటింగ్‌కు రాగా.. సాయి సుదర్శన్(2 నాటౌట్)మరో వికెట్ పడకుండా ఆటను ముగించాడు. ప్రస్తుతం భారత్ 522 పరుగుల వెనుకంజలో ఉంది. ఈ మ్యాచ్‌లో భారత్ ఓటమిని తప్పించుకోవాలంటే ఆఖరి రోజైన బుధవారం మొత్తం బ్యాటింగ్ చేయాలి. లేదంటే టీమిండియా ఘోర పరాజయం తప్పదు. సౌతాఫ్రికా విజయానికి 8 వికెట్లు కావాలి. ప్రస్తుతం సౌతాఫ్రికా బౌలర్లు ఉన్న ఫామ్ నేపథ్యంలో భారత ఓటమి పెద్ద కష్టమేం కాదనిపిస్తోంది. ఇప్పటికే పిచ్‌పై పగుళ్లు ఏర్పడి స్పిన్నర్లకు అడ్వాంటేజ్‌గా మారింది. ఆఖరి రోజు పిచ్ స్పిన్నర్లకు మరింత అనుకూలంగా మారనుంది.అంతకుముందు 26/0 ఓవర్‌నైట్ స్కోర్‌తో నాలుగో రోజు ఆటను ప్రారంభించిన సౌతాఫ్రికా 78.3 ఓవర్లలో 260/5 స్కోర్ వద్ద రెండో ఇన్నింగ్స్‌ను డిక్లేర్ చేసింది. దాంతో తొలి ఇన్నింగ్స్ ఆధిక్యం 288 పరుగులు కలుపుకొని మొత్తం 548 పరుగుల ఆధిక్యం సాధించింది. సఫారీ బ్యాటర్లలో ట్రిస్టన్ స్టబ్స్(180 బంతుల్లో 9 ఫోర్లు, సిక్స్‌తో 94) తృటిలో సెంచరీ చేజార్చుకోగా.. టోనీ డీ జోర్జీ(68 బంతుల్లో 4 ఫోర్లు, సిక్స్‌తో 49) హాఫ్ సెంచరీ మిస్ చేసుకున్నాడు. భారత బౌలర్లలో రవీంద్ర జడేజా ఒక్కడే(4/62) నాలుగు వికెట్లు తీయగా.. వాషింగ్టన్ సుందర్(1/67) ఒక వికెట్ పడగొట్టాడు. ఈ మ్యాచ్‌లో ఈ మ్యాచ్‌లో ముందుగా బ్యాటింగ్ చేసిన సౌతాఫ్రికా తొలి ఇన్నింగ్స్‌లో 489 పరుగుల భారీ స్కోర్ చేసింది. సెనరన్ ముత్తుసామి(206 బంతుల్లో 10 ఫోర్లు, 2 సిక్స్‌లతో 109) సెంచరీ సాధించగా.. మార్కో జాన్సెన్(91 బంతుల్లో 6 ఫోర్లు, 7 సిక్సర్లతో 93) తృటిలో శతకాన్ని చేజార్చుకున్నాడు.అనంతరం భారత్ తొలి ఇన్నింగ్స్‌లో 201 పరుగులకే ఆలౌటైంది. యశస్వి జైస్వాల్(58), వాషింగ్టన్ సుందర్(48) మినహా మరే బ్యాటర్ రాణించలేదు. మార్కో జాన్సెన్ 6 వికెట్లతో భారత్ పతనాన్ని శాసించాడు. ఈ మ్యాచ్‌లో భారత్ ఓటమి తప్పించుకోవాలంటే ఈ రోజు మిగిలిన 20 ఓవర్లతో పాటు ఆఖరి రోజు పూర్తిగా బ్యాటింగ్ చేయాలి. లేదంటే ఘోర పరాజయాన్ని భారత్ మూటగట్టుకుంటుంది. ఇప్పటికే ఈ సిరీస్‌లో సౌతాఫ్రికా 1-0తో ఆధిక్యంలో ఉంది. ఈ మ్యాచ్ డ్రా అయినా సిరీస్‌ను ఆ జట్టే కైవసం చేసుకుంటుంది. ఈ క్రమంలోనే భారత జట్టుపై నెటిజన్లు విమర్శలు గుప్పిస్తున్నారు. 549 పరుగుల భారీ లక్ష్యాన్ని చూసి ఈ మ్యాచ్ గెలిచినట్టేనని నిట్టూరుస్తున్నారు. టెస్ట్‌ల్లో టీమిండియా మరో ఘోర పరాజయం తప్పేలా లేదని అసహనం వ్యక్తం చేస్తున్నారు. ఈ సిరీస్‌లో టీమిండియా టాప్ ఆర్డర్ నుంచి మిడిల్ ఆర్డర్ వరకు దారుణంగా విఫలమైంది. సీనియర్ ఆటగాళ్లు కూడా పరుగులు చేయడానికి చాలా ఇబ్బంది పడుతున్నారు. కేఎల్ రాహుల్ అత్యధిక స్కోరు కేవలం 39 పరుగులు కాగా, రిషభ్ పంత్, రవీంద్ర జడేజా ఇద్దరి అత్యధిక స్కోరు కూడా 27 పరుగులే. ధ్రువ్ జురెల్ అయితే ఒక్క ఇన్నింగ్స్‌లో కూడా 20 పరుగుల మార్కును దాటలేకపోయాడు. అయితే ఈ సిరీస్‌లో భారత్ తరపున అత్యధిక పరుగులు చేసిన బ్యాట్స్‌మెన్ వాషింగ్టన్ సుందర్. మూడు ఇన్నింగ్స్‌లలో కలిపి 108 పరుగులు (అత్యధికం 48) చేశాడు. సుందర్ ఒక్కడే 100 పరుగుల మార్కును దాటగా, మిగతా స్టార్ బ్యాట్స్‌మెన్‌లు ఎవరూ వంద పరుగులు కూడా చేయలేకపోయారు.భారత బ్యాట్స్‌మెన్‌లకు సెంచరీ సాధించడం ఈ సిరీస్‌లో ఒక కలగా మారింది. టీమిండియాకు ఇప్పుడు గౌహతి టెస్టులో నాలుగో, ఆఖరి ఇన్నింగ్స్‌లో మాత్రమే బ్యాటింగ్ చేసే అవకాశం ఉంది. ఒకవేళ ఈ చివరి ఇన్నింగ్స్‌లో కూడా ఏ ఒక్క భారత బ్యాట్స్‌మెన్ సెంచరీ చేయలేకపోతే, అది ఒక చెత్త రికార్డుగా నమోదవుతుంది. గత 30 సంవత్సరాలలో భారత గడ్డపై జరిగిన టెస్ట్ సిరీస్‌లలో, టీమిండియా తరపున కనీసం ఒక్క సెంచరీ కూడా నమోదు కాని సందర్భం ఇదే మొదటిసారి అవుతుంది. ఈ రికార్డును తప్పించుకోవాలంటే ఆఖరి ఇన్నింగ్స్‌లో కనీసం ఒక బ్యాట్స్‌మెన్ అయినా సెంచరీ చేయాల్సి ఉంటుంది.సంక్షిప్త స్కోర్లు..

సౌతాఫ్రికా తొలి ఇన్నింగ్స్ 489 ఆలౌట్
భారత్ తొలి ఇన్నింగ్స్ 201 ఆలౌట్
సౌతాఫ్రికా రెండో ఇన్నింగ్స్ 260/5 డిక్లేర్డ్
భారత్ రెండో ఇన్నింగ్స్ 27/2

## వారణాసి లెవల్లో ఎన్టీఆర్-నీల్ మూవీ ప్రమోషన్ ?

వారణాసి మూవీ టైటిల్‌ను భారీ ఈవెంట్ ద్వారా ప్రకటించిన విషయం తెలిసిందే. భారతీయ సినిమా ప్రమోషన్స్‌కు ఇది కొత్త నిర్వచనంగా మారింది. ఈ వినూత్న ప్రయత్నం దేశవ్యాప్తంగా మాత్రమే కాదు, హాలీవుడ్ మీడియా దృష్టిని కూడా ఆకర్షించి గ్లోబల్ లెవెల్‌లో పెద్ద చర్చగా మారింది. సాధారణంగా టైటిల్స్‌ను పోస్టర్, గ్లింప్స్ లేదా సోషల్ మీడియా పోస్టుల ద్వారా ప్రకటిస్తారు. కానీ వారాణాసి యూనిట్ మాత్రం పాత్రలు, కథ, థీమ్ వివరించే క్రమంలో స్టేజ్ ఈవెంట్ ఏర్పాటు చేసి ప్రమోషన్‌లో కొత్త మైలురాయి సృష్టించింది. దీనికి మంచి రెస్పాన్స్ రావడంతో ఇప్పుడు ఇదే స్ట్రాటజీని ఎన్టీఆర్-ప్రశాంత్ నీల్ కాంబోలో రూపొందుతున్న సినిమాకి ఉపయోగించనున్నట్టు తెలుస్తోంది. ఎన్టీఆర్-ప్రశాంత్ నీల్ మూవీ టైటిల్‌పై భారీ ఆసక్తి నెలకొనగా, మూవీకి డ్రాగన్ అనే పేరు ఖరారు చేసినట్టు టాక్ వినిపిస్తుంది. అయితే డ్రాగన్' పేరు ఇంకా నిర్ధారణ కాలేదని మైత్రి మూవీ మేకర్స్ ప్రొడ్యూసర్ రవి శంకర్ స్పష్టం చేశారు. 'డ్రాగన్ కూడా ఓ ఆప్షన్ మాత్రమే. అధికారికంగా ఏ టైటిల్ ఫైనల్ కాలేదు. ఇది పూర్తిగా అంతర్జాతీయ స్థాయిలో తెరకెక్కుతున్న భారీ ప్రాజెక్ట్. ప్రశాంత్ నీల్ విజన్‌లో ఎన్టీఆర్ కొత్త అవతరం చూపించ బోతున్నాడు. టైటిల్, ఫస్ట్ గ్లింప్స్ వారణాసి మాదిరిగానే ప్రాజెక్ట్‌కి తగ్గ స్థాయిలో గ్రాండ్‌గా రిలీజ్ చేస్తామని తెలిపారు. ఫిల్మ్ ప్రమోషన్‌లో భారీ ఈవెంట్ మోడల్ ఎన్నో ప్రయోజనాలను కలిగిస్తోంది. సినిమా థీమ్‌ను స్పష్టంగా ప్రేక్షకులకు చెప్పే అవకాశం కలుగుతుంది. ఇలా చేస్తే గ్లోబల్ ఆడియన్స్‌ను చేరుకునే అవకాశం ఉంటుంది. హాలీవుడ్ మీడియా సహా విదేశీ ప్రెస్ అటెన్షన్, తక్కువ సమయంలో భారీ బజ్ క్రియేట్ చేయగలగడం, కంటెంట్‌పై తప్పుదారులు వెళ్లకుండా క్లారిటీ ఇవ్వడం కొత్త ట్రెండ్‌ను ఆమోదించేలా చేశాయి. వారణాసి ఈవెంట్ తర్వాత భారతీయ సినీ పరిశ్రమలో 'టైటిల్ రివీల్ ఈవెంట్' అనే కొత్త ప్రమోషనల్ ట్రెండ్ ప్రారంభమైంది. అదే మోడ్‌లో ఎన్టీఆర్ -నీల్ ప్రాజెక్ట్ కూడా అడుగులు వేస్తుండటం అభిమానుల్లో భారీ అంచనాలను పెంచింది.

## స్థానిక సంస్థల్లో కమ్యూనిస్టులను ఆదరించండి




మహబూబాబాద్ /కేసముద్రం /నవంబర్ 25/అక్షరం న్యూస్ :-

స్థానిక గ్రామపంచాయతీ ఎన్నికల్లో కమ్యూనిస్టులను ఆదరించాలని సిపిఐ మండల కన్వీనర్ చొప్పరి శేఖర్ సిపిఐ మండల నాయకులు ఏఐటీయూసీ మండల కార్యర్శి మంద భాస్కర్ అన్నారు.కేసముద్రం మండల కేంద్రంలోని సిపిఐ కార్యాలయంలో జరిగిన సమావేశంలో మాట్లాడుతూ గ్రామపంచాయతీ పాలకవర్గంలో కమ్యూనిస్టులు ఉండటం వలన ప్రజా సమస్యలు పరిష్కారం అవుతాయని అన్నారు.ప్రజా సమస్యల కోసం పోరాడేది కమ్యూనిస్టులేనని గుర్తు చేశారు. కాబట్టి కమ్యూనిస్టులను ఎంతో అవసరం అని అన్నారు. అధికారం ఉన్నా లేకున్నా ప్రజల పక్షాన పోరాడిది కమ్యూనిస్టులే అని అన్నారు. అందుకే కమ్యూనిస్టులను గెలిపించాలని అన్నారు. రాబోయే స్థానిక ఎన్నికల్లో ఐదు గ్రామపంచాయతీలో సిపిఐ పార్టీ 5 సర్పంచులుగా, 70 వార్డ్ మెంబర్ గా పోటీ చేస్తున్నమని తెలిపారు. మడత నారాయణ, దాసరి సాయిలు, బిక్షపతి తదితరులు పాల్గొన్నారు.

## సాగు చేసుకుంటున్న రైతుల భూములకు పట్టాలి ఇవ్వాలి



మహబూబాబాద్ /కేసముద్రం /నవంబర్ 25/అక్షరం న్యూస్ :- కేసముద్రం మండలం తహసిల్దార్ కార్యాలయంలో ఎం సి పి ఐ యు పార్టీ ఆధ్వర్యంలో భూములు సాగు చేసుకుంటున్న రైతులను కలుపుకొని అట్టి భూములకు పట్టాలివ్వాలని కోరుతూ వినతి పత్రం ఇవ్వడం జరిగింది.ఖీఈ సందర్భంగా ఎం సిపిఐ యు పార్టీ మహబూబాబాద్ జిల్లా కార్యదర్శి కంచ వెంకన్న మాట్లాడుతూ సంవత్సరాలు తరబడి రైతులు అసైన్డ్ భూములు సాగు చేసుకుంటున్నారని అట్టి భూములకు పట్టాలు లేకపోవడం మూలంగా బ్యాంకు రుణాలు గాని,ఖీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు గాని వర్తించడం లేదని,ఖీ అట్టి రైతులకు భద్రత లేకుండా పోవుచున్నదని,ఖీ కుటుంబం ఆర్థిక ఇబ్బందులు ఉన్నచో అమ్ముకునే పరిస్థితి లేదని కాబట్టి తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం అట్టి రైతులకు పట్టాలు ఇవ్వాలని ఆయన అన్నారు.ఖీ వీటి సాధన కొరకు దశలవారీగా పోరాటాలు అట్టి రైతులను కలుపుకొని చేపడతామని ఆయన తెలియజేశారు.ఖీ ఈ వినతి పత్రం ఇచ్చిన కార్యక్రమంలో పాల్గొన్నవారు:ఖీ కంచ రమేష్,ఖీ బట్ట మేకల రాజు,ఖీ దుబ్బాకుల యాదగిరి,ఖీ బానోతు బిక్య నాయక్,ఖీ బట్టు మురళి,ఖీ సకినాల నరేష్,ఖీ బానోత్ శ్రీను,ఖీ బానోత్ గణేష్ శీలం వెంకటేశ్వర్లు,ఖీ భానోత్ సురేష్,ఖీ భానోత్ శివ,ఖీ భానోత్ బాలాజీ తదితరులు పాల్గొన్నారు.ఖీ

## స్వదేశానికి వచ్చిన ఎమ్మెల్యే కాంతారావు కు డిసీసీ అధ్యక్షుడు స్వాగతం



మద్నూర్ / నవంబర్ 25 (అక్షరం న్యూస్ - కామారెడ్డి )

జుక్కల్ శాసన సభ్యులు కాంతారావు విదేశం నుండి స్వదేశానికి రావడం జరిగింది. మంగళవారం రోజున హైదరాబాద్ లోని ఎయిర్ పోర్ట్ లో కామారెడ్డి జిల్లా నూతన డీసీసీ అధ్యక్షుడు మల్లికార్జున్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర యువ నాయకుడు సాయి పటేల్ ( అవాల్గవ్ కర్ ) ఎమ్మెల్యే కాంతారావు కు స్వాగతం పలికారు. కామారెడ్డి జిల్లా డిసీసీ అధ్యక్షుడు మల్లికార్జున్ కు ఎమ్మెల్యే కాంతారావు శాలువా, పుష్పగుచ్చం అందించి శుభాకాంక్షలు తెలిపారు. డిసీసీ అధ్యక్షుడు ఎమ్మెల్యే యొక్క ఆశీర్వాదలు తీస్కొని ప్రత్యక ధన్యవాదములు తెలిపారు. యువతకు జిల్లా స్థాయి పదవి అప్పగించడం తో యువత రాజకీయ అభివృద్ధికి నంది అనీ పలికారు. యువకులు కూడా రాజకీయంగా ఎదగాలని ఎమ్మెల్యే కాంతారావు అన్ని వర్గాల వారికి సమూచిత స్థానాలు కల్పిస్తూ ప్రాధాన్యత ఇవ్వడం జరుగుతుంది. ఎయిర్ పోర్ట్ లో ఎమ్మెల్యే కాంతారావు కు మద్నూర్ మండల సూసైటీ చైర్మన్ శ్రీనివాస్ పటేల్, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ పరమేష్ పటేల్, నాగేష్ పటేల్, మాజీ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వాటనల్ వార్ రమేష్, సీనియర్ పాత్రేకేయులు సంగయప్ప, అమూల్, తదితరులు స్వాగతం పలికారు .



# సిపిస్సి సంస్థ హెల్త్ టెస్టులను రద్దు చేయాలి

- **భవన నిర్మాణ కార్మికులకు వెల్ఫేర్ బోర్డు నుండే సంక్షేమ పథకాలు అందించాలి**



పెద్దపల్లి టౌన్ నవంబర్ 25 అక్షరం న్యూస్

తెలంగాణ భవన నిర్మాణ కార్మిక సంఘాల జాయింట్ యాక్షన్ కమిటీ ఆధ్వర్యంలో సిపిస్సి సంస్థ హెల్త్ టెస్టులను రద్దు చేయాలి, భవన నిర్మాణ వెల్ఫేర్ బోర్డు స్కీములను ప్రైవేటు ఇన్సూరెన్స్ కంపెనీలకు ఇవ్వాలనే జీవో నెం. 12ను సవరించి, కార్మికులకు వెల్ఫేర్ బోర్డు నుండే సంక్షేమ పథకాలు అందించాలని పెద్దపల్లి జిల్లా కలెక్టర్ గారికి వినతి పత్రం ఇవ్వడం జరిగింది ఈ సందర్భంగా సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి సీపెల్లి రవీందర్ ఐఎఫ్టీయూ జిల్లా అధ్యక్షులు డి లక్మన్, టీయూసీఐ జిల్లా కార్యదర్శి జి వైకుంఠం,మాట్లాడుతూ తెలంగాణ భవన మరియు ఇతర నిర్మాణ కార్మిక సంక్షేమ బోర్డు అమలు చేస్తున్న ప్రమాద మరణానికి రూ.10 లక్షలు, సహజ మరణానికి 2 లక్షలకు పెంచుతూ, శాశ్వత, పాక్షిక అంగవైకల్యం ఈ నాలుగు స్కీములను ప్రైవేట్ ఇన్సూరెన్స్ కంపెనీల ద్వారా అమలు చేయాలని రాష్ట్ర ప్రభుత్వం జీవో నెం. 12ను జూలై తేది: 22-07-2025న విడుదల చేసింది. జీఓ విడుదల చేసిన రెండు రోజులకే ప్రైవేట్ బీమా కంపెనీలైన క్రెడిట్ యాక్సిస్ లైఫ్ ఇన్సూరెన్స్ కంపెనీకి రూ.250 కోట్లు, ఎర్గో జనరల్ ఇన్సూరెన్స్ కంపెనీకి రూ.94 కోట్లు, ట్రెయిల్ బ్లెజర్ అనే బ్రోకర్స్ సంస్థ ద్వారా రూ.346 కోట్లు ప్రైవేట్ బీమా కంపెనీలకు అక్రమంగా బదిలీ చేశారు.1996 భవన నిర్మాణ కార్మికుల కేంద్ర చట్టం నిబంధనలకు విరుద్ధంగా ఇవ్వడం దుర్మార్గం కార్మికులకు అవసరం లేని సిపిస్సి సంస్థ హెల్త్ టెస్టు చేస్తూ బోర్డు నిధులను దుబారా చేస్తున్నారు.తక్షణమే సిపిస్సి హెల్త్ టెస్టను రద్దు చేసి కార్మికులకు హెల్త్ కార్డులు ఇవ్వాలనీ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు 1996 భవన నిర్మాణ కార్మికుల కేంద్ర చట్టం ప్రకారం వెల్ఫేర్ బోర్డు అడ్వైజరీ కమిటీని నియమించి వారి నిర్ణయం ప్రకారమే బోర్డు నిధులను ఖర్చు చేయాలి. కానీ వెల్ఫేర్ బోర్డు అడ్వైజరీ కమిటీని నియమించకుండా ప్రభుత్వం కార్మిక శాఖ అధికారులు కమిషన్లకు కక్కుర్తి పడి ఎలాంటి గుర్తింపు లేని ఇన్సూరెన్స్ కంపెనీలకు స్కీములను అప్పగించి కార్మికుల నోట్లో మట్టిగొట్టాలని చూస్తున్నారనీ అన్నారు రాష్ట్రవ్యాప్తంగా 2009 నుండి 2025 వరకు బోర్డులో నమోదు చేసుకున్న కార్మికులు 28 లక్షల మంది ఉండగా, 15 లక్షల మందిని మాత్రమే రెన్యువల్ చేసి ఒక్కొక్క కార్మికుడికి ప్రీమియం రూ.2,309/-ల చొప్పున 15 లక్షల మంది కార్మికులకు రూ.346,36 కోట్లు ప్రైవేట్ బీమా కంపెనీలకు అప్పనంగా కట్టబెట్టారు.13 లక్షలకు పైగా కార్మికుల కార్డులు రెన్యువల్ చేయకుండా వారికి అన్యాయం చేస్తున్నారు. ప్రస్తుతం బోర్డు అమలు చేస్తున్న 12 రకాల స్కీముల్లో 4 మాత్రమే ఇన్సూరెన్స్ కంపెనీలకు ఇచ్చి, మిగతా 8 స్కీములైన వివాహ కానుక, ప్రసూతి కానుక, హాస్పిటల్ ఖర్చులు, దహన సంస్కారాల ఖర్చుల వంటి తదితర స్కీములను ప్రభుత్వం, బోర్డు అధికారులు కార్మికులకు అందకుండా చేస్తున్నారనీ అన్నారు. కార్మికులకు హెల్త్ టెస్ట పేరుతో సిపిస్సి సంస్థకు రూ.463 కోట్లు దోచి పెట్టారు, నిబంధనలకు విరుద్ధంగా అక్రమంగా దారి మళ్ళిస్తూ కార్మికులకు ఇవ్వాల్సిన నష్టపరిహారాలు సకాలంలో ఇవ్వకుండా నిర్లక్ష్యం చేస్తున్నారు. ప్రభుత్వం వెంటనే జీఓ నెం. 12ను సవరించి ఇన్సూరెన్స్ కంపెనీలకు కాకుండా ప్రభుత్వమే వెల్ఫేర్ బోర్డు ద్వారా కార్మికులకు సంక్షేమ పథకాలు అందించాలి, అక్రమంగా బీమా కంపెనీలకు ఇచ్చిన రూ.346 కోట్లు బోర్డులో జమ చేయాలి, పెండింగ్లో ఉన్న క్లెయిమ్స్ కు నిధులు వెంటనే విడుదల చేయాలి, రెన్యువల్ కాని 13 లక్షల మంది కార్మికుల బోర్డు కార్డులను యుద్ధప్రాతిపదికన రెన్యువల్ చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు లేని పక్షంలో ఆందోళన కార్యక్రమాలు చేపడతామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు సావనపల్లి వెంకటస్వామి, రాజు, నాయకులు తదితరులు పాల్గొన్నారు

# గంట పెద్ద వీరయ్య కుటుంబానికి సమ్మి గౌడ్ చిలువేరు పరామర్శ





- **అనంతరం మృతుని కుటుంబానికి 1 క్వింటా బియ్యం,రూ.5 వేలు ఆర్థిక సాయం**

మహబూబాబాద్ /కేసముద్రం /నవంబర్ 25/అక్షరం న్యూస్ :-

కేసముద్రం మండలం ఉప్పరపల్లి గ్రామానికి చెందిన యువత యూత్ సెక్రటరీ,కాంగ్రెస్ పార్టీ యువకుడు గంట రవి కుమార్ నాన్నమ్మ మూడు నెలల క్రితం గంట కమలమ్మ అనారోగ్యంతో మృతిచెందగా అదే కుటుంబంలో వారి కుమారుడైన గంట పెద్ద వీరయ్య ఇటీవల అనారోగ్యంతో మృతి చెందడం జరిగింది. విషయం తెలియజేసిన వెంటనే వారి కుటుంబాన్ని కేసముద్రం మున్సిపాలిటీ పరిధిలో గల సమ్మి గౌడ్ ఫౌండేషన్ అధినేత చిలువేరు సమ్మయ్య గౌడ్ వారి అనుచరులు ఉప్పరపల్లి గ్రామ కాంగ్రెస్ పార్టీ ముఖ్యులు యువత యూత్ క్లబ్ సభ్యులు,గ్రామ పెద్దలు కలిసి వారి కుటుంబాన్ని పరామర్శించి,ప్రగాఢ సానుభూతి తెలిపారు. అనంతరం సమ్మి గౌడ్ వారి కుటుంబానికి 1 క్వింటా బియ్యం, రూ.5000 ఆర్థిక సహాయం అందజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలోలి గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నూకల వెంకటేశ్వర్లు,బండారు దయాకర్,చాగంటి రాములు,అరిగే విజేందర్,తండా సంపత్,పబ్బతి సారంగం,ఎటురోజు సత్యనారాయణ,పలుస వెంకన్న,కట్ల పాపయ్య, మంద విక్రమ్,తండా శీను,కట్టయ్య,రాకేష్, సందీప్,షబ్బీర్,రమేష్, శ్రీకాంత్,గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.



### రామగుండం బి థర్మల్ పవర్ స్టేషన్లో ఎన్టిపిసి 800 మెగావాట్ల యూనిట్

# నిర్మాణానికి క్యాబినెట్ ఆమోదం.. ఎన్టిపిసి అంగీకరించేనా!?

జ్యోతి నగర్ ఎన్టిపిసి నవంబర్ 25 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్ రామగుండం బి థర్మల్ పవర్ స్టేషన్ స్థానంలో 800 మెగావాట్ల సూపర్ థర్మల్ యూనిట్ నిర్మించడానికి తెలంగాణ రాష్ట్ర క్యాబినెట్ మంగళవారం నిర్ణయం తీసుకుంది. అయితే ఎన్టిపిసి రామగుండం పక్కనే 800 మెగా పట్ల ఐదు యూనిట్ల నిర్మించడానికి ఎన్టిపిసి నిర్ణయించుకున్నది. రాష్ట్ర విభజన చట్టంలో ఎన్టిపిసి ఆధ్వర్యంలో 4000 మెగావాట్లు తెలంగాణ రాష్ట్రానికి అందించాలనే నిబంధన ఉంది. ఈ మేరకు ఎన్టిపిసి రామగుండం లోనే 5 యూనిట్లు నిర్మించడానికి నిర్ణయించుకొని బడ్జెట్ కేటాయించింది. 800 మెగా వట్ల రెండు యూనిట్లు నిర్మించడానికి 2016 లోనే ప్రారంభించింది. ఈ యూనిట్ల నిర్మాణం 2022 23 లో పూర్తయింది. అయితే మిగతా మూడు యూనిట్లు నిర్మించడానికి కూడా ఇక్కడే స్థలం ఉంది ఈ మూడు యూనిట్ల నిర్మాణానికి కూడా పర్యావరణా అనుమతులు లభించాయి. తెలంగాణ రాష్ట్రం ఆవిర్భవించిన రోజుల్లోనే ఎన్ టి పి సి ని ఆనాటి ప్రభుత్వం 5 యూనిట్లను నల్గొండ యాదాద్రి జిల్లాలలో ఏర్పాటు చేయాలని సూచించింది. అయితే కొత్తగా స్థల సేకరణ సమస్యగా మారడం బొగ్గు రవాణాకు దూరం పెరగడం తదితర కారణాలతో ఎన్ టి పి సి ఆసక్తి చూపించలేదు. ఆ రోజుల్లో రాష్ట్ర ప్రభుత్వం కూడా పెద్దగా ఒత్తిడి చేయలేదు. దీంతో ఎన్టిపిసి రెండు యూనిట్లు నత్త నడకన ప్రారంభమయ్యాయి మిగతా మూడు యూనిట్ల గురించి ఒత్తిడి కూడా లేదు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత ఈ మూడు యూనిట్ల నిర్మాణం పట్ల కూడా పెద్దగా ఆసక్తి చూపించలేదు పైగా పవర్ పర్చేజ్ అగ్రిమెంట్ చేయడానికి కూడా ముందుకు రాలేదు. రాబోయే కాలంలో సోలార్ పవర్ తక్కువ రేటుకు రావడం గ్రీన్ ఎనర్జీని ప్రోత్సహించడం తదితర కారణాలతో ఎన్టిపిసి తో అంగీకారం కుదరలేదు. దీంతో మూడు యూనిట్ల నిర్మాణం ముందడుగు పడలేదు. అయితే ఒక యూనిట్ మాత్రమే పవర్ పర్చేజ్ అగ్రిమెంట్ జరిగినట్టుగా తెలిసింది. అయినప్పటికీ ఎన్టిపిసి ఇక్కడ యూనిట్లో నిర్మించడానికి నిర్ణయించుకున్నది. ప్రస్తుతం రాష్ట్ర ప్రభుత్వం రామగుండంలో 800 మెగావాట్ల థర్మల్ యూనిట్ నిర్మించే బాధ్యతను ఎన్టిపిసికి అప్పగించాలని నిర్ణయించుకున్నది. అయితే రాష్ట్ర ప్రభుత్వ బడ్జెట్ సమకూరుస్తుందా లేదా ఎన్టిపిసి సమకూర్చుకొని సొంతంగా నిర్మిస్తుందా అనే విషయంలో స్పష్టత లేదు. తెలంగాణ కోసం నిర్మించే మూడు యూనిట్లలో ఒక దానిని రామగుండం థర్మల్ స్థానంలో నిర్మిస్తే ఇరువర్గాలకు లాభదాయకంగా ఉండే అవకాశం ఉంది. రామగుండం థర్మల్ స్థానంలో 800 మెగావాట్ల యూనిట్ నిర్మించడానికి తగిన స్థలం నీరు బొగ్గు రవాణా తదితర ఏర్పాట్లకు అదనపు ఖర్చు తక్కువగానే ఉంటుందని భావిస్తున్నారు. రామగుండం థర్మల్ స్థానంలో ఎన్టిపిసి నిర్మిస్తే ఈ ప్రాంతం మరింత అభివృద్ధి జరిగే అవకాశం ఉంది

# సైబర్ నేరాలపట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

- సీబీఐ, ఈడి, ఐబీ, రా వంటి ప్రముఖ ఏజెన్సీల పేరుతో ఘరానా మోసాలు
- డిజిటల్ అరెస్ట్, ఇన్వెస్ట్మెంట్ ఫ్రాడ్, పార్ట్ టైం జాబ్ వంటి సైబర్ నేరాలు
- సైబర్ నేరాల నివారణకు అప్రమత్తతే ప్రధాన ఆయుధం కొత్తగూడెం డీఎస్పీ : అబ్దుల్ రెహెమాన్
- సైబర్ క్రైమ్ బారినపడి నగదును కోల్పోయిన బాధితుడికి 3,21,000/- రూపాయల రిఫండ్




భద్రాద్రి కొత్తగూడెం జిల్లా/ కొత్తగూడెం/ నవంబర్ 25/అక్షరం న్యూస్: సైబర్ నేరాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని కొత్తగూడెం డీఎస్పీ అబ్దుల్ రెహెమాన్ సూచనలు జారీ చేసారు. జూలూరుపాడు మండలానికి చెందిన జ్యోతిబసు అనే సైబర్ క్రైమ్ బాధితుడికి సైబర్ నేరంలో అతడు పోగొట్టుకున్న మొత్తం నగదు 3,21,000/- రూపాయల నగదును భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సైబర్ సెక్యూరిటీ బ్యూరో అధికారులు మరియు జూలూరుపాడు పోలీస్ అధికారుల సహాయంతో తిరిగి అతని ఖాతాలో జమ చేయించడం జరిగింది. జ్యోతిబసు అనే ఆటో డ్రైవర్ కి ఒక గుర్తు తెలియని వ్యక్తి గత నెలలో చుంచుపల్లి లోని ఒక పెట్రోల్ బంకు వద్ద పరిచయమై అతని వద్ద నుండి 3,21,000/- రూపాయలను ఆన్లైన్ బ్యాంకింగ్ ద్వారా మోసం చేయడం జరిగింది. డబ్బులు పోగొట్టుకున్న బాధితుడు కొత్తగూడెం సైబర్ సెక్యూరిటీ బ్యూరోను సంప్రదించి ఫిర్యాదు చేయగా తక్షణమే స్పందించిన సైబర్ క్రైమ్ పోలీసులు నిందితుల అకౌంట్లోని బాధితుని డబ్బును ఫ్రీజ్ చేయించడం జరిగింది. అనంతరం జూలూరుపాడు పోలీస్ అధికారుల సహాయంతో కోర్టు ఉత్తర్వుల ద్వారా బాధితుడికి తన సొమ్మును తిరిగి అతని అకౌంట్లో జమ చేయించారు.

### సైబర్ నేరాలకు ప్రజలు గురికాకుండా చూడాలి కొత్తగూడెం సైబర్ క్రైమ్ డిఎస్పి : బి.అశోక్

గత కొంతకాలంగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో సైబర్ నేరస్తులు మీసేవ కేంద్రాలు, మినీ ఏటిఎం సెంటర్లు,పెట్రోల్ బంకులు, వ్యాపారస్తులను లక్ష్యంగా చేసుకొని సైబర్ నేరాలకు పాల్పడుతున్నారనీ కొత్తగూడెం సైబర్ క్రైమ్ డిఎస్పి బి.అశోక్ తెలిపారు.

సైబర్ నేరగాళ్లు వ్యాపారస్తుల వద్దకు వచ్చి తమకు నగదు అవసరం ఉందని, తమ బంధువులు ఆన్లైన్ ద్వారా డబ్బులు పంపిస్తారని, ఎంతోకొంత కమీషన్ ఆశ చూపించి వారిని నమ్మించి, ఆన్లైన్లో మరొక సైబర్ నేరస్తుడి ద్వారా డబ్బులు వేయించి, వీరి వద్దనుండి కమీషన్ మినహాయించి నగదును తీసుకొని వెళ్ళిపోతారు. అనంతరం డబ్బులు ఆన్లైన్లో పంపిన వ్యక్తి చేత సైబర్ క్రైమ్ జరిగినట్లుగా ఫిర్యాదు చేస్తారు. దీనివల్ల కమిషన్ తీసుకొని డబ్బులు ఇచ్చిన వారి అకౌంట్ ఫ్రీజ్ అవుతుంది. అతని అకౌంట్ కి వచ్చిన డబ్బుకు సమానమైన డబ్బు హోల్డ్ అయ్యి, నిందితులకి వెళ్ళిపోతుంది. అంతేకాకుండా వారి మీద సైబర్ క్రైమ్ రిపోర్ట్ అవుతుంది. కాబట్టి అందరూ ఇటువంటి సైబర్ నేరాలపట్ల అప్రమత్తంగా ఉండాలని, ఎవరైనా కొత్త వ్యక్తులు మీ వద్దకు వచ్చి, ఆన్లైన్ ట్రాన్స్ఫర్ చేస్తాము,మాకు నగదు ఇవ్వండి అని సంప్రదిస్తే వాళ్లు కచ్చితంగా సైబర్ నేరస్తులే అయి ఉంటారని గ్రహించాలి. వెంటనే స్థానిక పోలీస్ స్టేషన్ కి రహస్యంగా సమాచారం అందించి సైబర్ నేరాలకు ప్రజలు గురికాకుండా చూడాలని కొత్తగూడెం సైబర్ క్రైమ్ డిఎస్పి బి.అశోక్ తెలిపారు.

### సైబర్ మోసానికి గురైతే వెంటనే 1930 టోల్ ఫ్రీ నెంబర్ కి కాల్ చేసి ఫిర్యాదు చేయాలి కొత్తగూడెం డిఎస్పీ : రెహమాన్

భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో గత కొంతకాలంగా నమోదవుతున్న డిజిటల్ అరెస్ట్,ఇన్వెస్ట్మెంట్ ఫ్రాడ్స్, పార్ట్ టైం జాబ్ ఫ్రాడ్స్ వంటి సైబర్ నేరాలు పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని కొత్తగూడెం డిఎస్పీ రెహమాన్ తెలిపారు. సీబీఐ, ఈడి, ఐబీ, రా

వంటి ప్రముఖ ఏజెన్సీల పేరుతో నకిలీ అధికారులు ఆడియో, వీడియో కాల్స్ ద్వారా వారి పేరు మీద లేదా వారి కుటుంబ సభ్యుల పేరు మీద కేసు నమోదయిందని, విచారణ జరుగుతుందని, వారి వివరాలు, బ్యాంక్ అకౌంట్లు, ఫిక్స్ డిపాజిట్ వివరాలు అన్నీ తెలియజేయాలని బెదిరిస్తే ఎవరూ నమ్మవద్దని సూచించారు. స్థానిక పోలీసుల ముందస్తు సమాచారంతో మాత్రమే ఎటువంటి విచారణయినా జరుగుతుందని ప్రజలందరూ గ్రహించి అప్రమత్తంగా ఉండాలని అన్నారు. డబ్బును సులభంగా, వేగంగా సంపాదించాలనే అత్యాశతో లేదా ఫేస్బుక్, ఇన్స్టాగ్రామ్ వంటి సోషల్ మీడియా ద్వారా పరిచయమైన వ్యక్తుల వలలో పడి వారు చెప్పిన విధంగా నకిలీ కంపెనీలలో ఇన్వెస్ట్మెంట్ చేస్తూ చదువుకున్నవారే పెద్ద మొత్తంలో నగదును నష్టపోతున్నారని తెలిపారు. సైబర్ నేరాల నివారణకు అప్రమత్తతే ప్రధాన ఆయుధమని, సైబర్ నేరాలకు గురికాకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని, అపరిచిత వ్యక్తులు, అపరిచిత వ్యక్తుల నుండి వచ్చే ఫోన్ కాల్స్ కు, మెసేజ్ లకు స్పందించవద్దని,సైబర్ నేరాలను స్థానిక పోలీస్ స్టేషన్లో గాని,జిల్లా సైబర్ సెక్యూరిటీ బ్యూరోలో గానీ లేదంటే 1930 టోల్ ఫ్రీ నెంబర్ కి కాల్ చేసి ఫిర్యాదు చేయాలని సూచించారు.



# వైజ్ఞానిక ప్రదర్శనకు అన్ని ఏర్పాట్లు పూర్తి



- కొత్తగూడెం సెయింట్ మేరీస్ పాఠశాలలో ప్రతిష్టాత్మకంగా వైజ్ఞానిక ప్రదర్శన
- వైజ్ఞానిక ప్రదర్శనలో పాల్గొననున్న మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు
- వైజ్ఞానిక ప్రదర్శన నిర్వహణ ఏర్పాట్లను పరిశీలించిన జిల్లా విద్యాశాఖాధికారిణి :నాగలక్ష్మి

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా/ కొత్తగూడెం/ నవంబర్ 25/ అక్షరం న్యూస్:



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా విద్యా శాఖ ఆధ్వర్యంలో, 26 , 27 తేదీల్లో కొత్తగూడెం పోస్టాఫీస్ సెంటర్ లోని సెయింట్ మేరీస్ పాఠశాలలో ప్రతిష్టాత్మకంగా నిర్వహించనున్న వైజ్ఞానిక ప్రదర్శనకు జిల్లా విద్యాశాఖాధికారిణి నాగలక్ష్మి పేర్కొన్నారు . వైజ్ఞానిక ప్రదర్శన ఏర్పాట్లను విద్యాశాఖాధికారిణి నాగలక్ష్మి పరిశీలించారు . అనంతరం జరిగిన సమీక్షా సమావేశంలో నాగలక్ష్మి మాట్లాడుతూ గత వైజ్ఞానిక ప్రదర్శనలో జరిగిన తప్పిదాలను అనుభవాలను దృష్టిలో ఉంచుకొని, ఎలాంటి పొరపాట్లకు తావు లేకుండా వైజ్ఞానిక ప్రదర్శనను విజయవంతం చేసేందుకు కృషి చేయాలన్నారు. ముఖ్యంగా భోజనాలు, మంచి నీటి సౌకర్యం, దూర ప్రాంతాల నుండి హాజరయ్యే వారికీ రాత్రి బస చేసే విద్యార్థులకు వసతి, విద్యార్థులు కష్టపడి తయారు చేసిన ప్రదర్శనలను, వాటినిప్రదర్శించే



సమయంలో న్యాయ నిర్ణేతలు ఖచ్చితంగా అనుసరించవలసిన విధానాలపై పలు రకాల కమిటీల బాధ్యులు, వారు నిర్వహించనున్న పనితీరుల పై జిల్లా విద్యాధికారి నాగలక్ష్మి ప్రతి ఒక్కరిని అడిగి తెలుసుకున్నారు. ఆ సందర్భంలో పలు సూచనలు చేసారు .ప్రతి ఒక్క కమిటీ బాద్యులందరూ సమిష్టి కృషితో పనిచేసి వైజ్ఞానిక ప్రదర్శనను విజయవంతం చేయాలన్నారు.

### వైజ్ఞానిక ప్రదర్శనలో పాల్గొననున్న మంత్రులు

నవంబర్ 26న ఉదయం10 గంటలకు కొత్తగూడెం శాసనసభ్యులు కూనంనేని సాంబశివరావు అధ్యక్షతన జరిగే వైజ్ఞానిక ప్రదర్శన ప్రారంభ కార్యక్రమంలో ముఖ్య అతిధులుగా రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, మంత్రి వాకిటి



శ్రీహరి, పొంగులేటి శ్రీనివాసరెడ్డి, తుమ్మల నాగేశ్వరావు, పార్లమెంట్ సభ్యులు, శాసనసభ్యులు మరియు ప్రజా ప్రతినిధులు జిల్లా అధికారులు పాల్గొనున్న ఈ కార్యక్రమంలో ప్రోటోకాల్ సమస్య ఉత్పన్నం కాకుండా చూడాలన్నారు .ఈ సమావేశం లో జిల్లా సైన్స్ అధికారి సంపత్ కుమార్, జిల్లా డిసి.ఈ.బి కార్యదర్శి నీరజ, జిల్లా మానిటరింగ్ అధికారులు నాగ రాజ శేఖర్, సతీష్, సైదులు, కొత్తగూడెం మండల విద్యాధికారి మధురవాణి, సెయింట్ మేరీస్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు సిస్టర్ రూబీ మండల విద్యాధికారులు బాలాజీ, జు%శీ%కిలాల్, ప్రధానోపాధ్యాయులు సంజీవరావు, సత్యనారాయణ, సత్యనారాయణ రెడ్డి మీడియా ఇంచార్జి షేక్ దస్తగిరి తదితరులు పాల్గొన్నారు.



## బదిలీ పై వెళ్తున్న ఎస్. ఐ. కు సన్మానం చేసిన అశోక్ పటేల్



మద్నూర్ /నవంబర్ 25 (అక్షరం న్యూస్ - కామారెడ్డి )

మద్నూర్ పోలీస్ స్టేషన్ లో ఎస్. ఐ.గా విధులు నిర్వహించి బదిలీ (ట్రాన్స్ఫర్ ) గా వెళ్తున్న కొండా విజయ్ కు జంషెడ్ వార్ అశోక్ పటేల్ శాలువా, పుష్పగుచ్ఛం అందించి అయన సేవాలను కొనియాడారు. అశోక్ పటేల్ మాట్లాడుతూ ఎస్. ఐ. గా విజయ్ కొండా ఉమ్మడి మండలం లో నేరాలు అదుపు చేస్తూ ప్రజలు చట్టాలను గౌరవించే విధంగా, యువతకు మంచి మార్గం వైపు నడుచేట్లు అవగాహన కల్పించి, గ్రామాలలో ప్రజలు సోదర భావం తో ఉండే విధంగా ప్రజలకు ఫ్రెండ్లి పోలీస్ సేవాలు అందించిన విషయాన్నీ తెలియ జెశారు. రోడ్డు ప్రమాదాలు జరగకుండా రోడ్డు భద్రత వారోత్సవాల ద్వారా వాహన దారులకు అవగాహన కల్పించి ప్రజలను జాగృతం చేసిన విషయాన్నీ తెలియ జెశారు. ఎస్. ఐ. విజయ్ కొండా అశోక్ పటేల్ కు ప్రత్యక ధన్యవాదములు తెలిపారు.

## నేరాల నియంత్రణకు సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలి

- రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల దృశ్యా ప్రజలు పోలీసు వారికి సహకరించాలి ఇల్లందు డిఎస్పీ : చంద్రభాను
- ఇల్లందు సబ్ డివిజన్ పోలీసుల ఆధ్వర్యంలో ఇండ్లతండాలో కమ్యూనిటీ కనెక్ట్ ప్రోగ్రాం



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా/ ఇల్లందు/ నవంబర్ 25/ అక్షరం న్యూస్:

రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ప్రజలు పోలీసు వారికి సహకరించాలి ఇల్లందు డిఎస్పి చంద్రభాను పేర్కొన్నారు. జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఆదేశాల మేరకు ఇల్లందు డిఎస్పి చంద్రభాను ఆధ్వర్యంలో మంగళవారం కొమరారం పోలీస్ స్టేషన్ పరిధిలోని ఇండ్లతండా గ్రామంలో కమ్యూనిటీ కనెక్ట్ ప్రోగ్రాంను నిర్వహించడం జరిగింది. ఇందులో భాగంగా గ్రామంలోని ఇండ్లలో సోదాలు నిర్వహించడం జరిగింది. నెంబర్ ప్లేట్లు లేని ద్విచక్ర వాహనాల పత్రాలను పరిశీలించి సరిగ్గా పత్రాలు ఉన్న వాహనాలను తిరిగి యజమానులకు అప్పగించారు. అనంతరం గ్రామస్తులతో సమావేశాన్ని ఏర్పాటు చేసి ఇల్లందు డిఎస్పి చంద్రభాను పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాబోయే పంచాయితీ ఎన్నికల దృష్ట్యా ఎలాంటి ఆవాంచనీయ సంఘటనలు జరగకుండా ఎన్నికల నియమావళిని అనుసరిస్తూ పోలీసు వారికి ప్రజలు సహకరించాలని కోరారు. చట్టవ్యతిరేక, అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వ్యక్తుల గురించి సమాచారం తెలిస్తే వెంటనే పోలీసు వారికి సమాచారం అందించాలని కోరారు. తమ ప్రాంతంలో ఎలాంటి సమస్యలు ఉన్నా తమ దృష్టికి తీసుకువస్తే సంబంధిత అధికారులతో మాట్లాడి వాటి పరిష్కారానికి కృషి చేస్తామని తెలిపారు. మట్కా, జూదం, బెట్టింగ్, గంజాయి రవాణా వంటి అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వ్యక్తులపై ప్రత్యేకంగా నిఘా ఏర్పాటు చేయడమైనదని తెలిపారు. అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వ్యక్తుల సమాచారం తెలిపిన వారి వివరాలు గోప్యంగా ఉంచబడతాయని తెలియజేసారు. సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. నేరాల నియంత్రణ కొరకు తమ నివాస ప్రాంతాలలో సీసి కెమెరాలను ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గుండాల సిఐ రవీందర్, ఇల్లందు సీఐ సురేష్, టేకులపల్లి సీఐ సత్యనారాయణ, ఎస్సైలు రవూఫ్, నాగుల్ మీరా, సోమేశ్వర్ రాజేందర్, శ్రీనివాసరెడ్డి లతో పాటు సుమారుగా 100 మందికి పైగా పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## లక్ష్యంతో ముందుకు సాగినప్పుడే ఉన్నత శిఖరాలను అధిరోహించవచ్చు



మహబూబాబాద్ /కేసముద్రం /నవంబర్ 25/అక్షరం న్యూస్ :-కే కిషోర్ బాబు మంగళవారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కల్వల యందు కెరీర్ గైడెన్స్ పై అవగాహన కార్యక్రమం పాఠశాల ప్రధానోపాధ్యాయులు బండారు నరేందర్ అధ్యక్షతన జరిగినది.ఈ కార్యక్రమానికి ఇండియా లిటరసీ ప్రాజెక్ట్ బాధ్యులు కే కిషోర్ బాబు ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రణాళిక బద్దంగా,లక్ష్యంతో చదివినప్పుడు మాత్రమే విద్యార్థులు ఉన్నత శిఖరాలను అధిరోహిస్తారని పేర్కొన్నారు.పదో తరగతి తర్వాత తమ ఇష్టప్రకారం కోర్సులను ఎంపిక చేసుకోవాలని, కోర్స్ గురించి ముందుగా పూర్తిగా క్షుణ్ణంగా తెలుసుకోవాలని సూచించారు.కాగా పిల్లలకి సైకోమెట్రీ పరీక్షను కూడా నిర్వహించినారు.విద్యార్థుల సందేహాలను నివృత్తి చేయడం, వారికి తగిన సలహాలు, సూచనలు ఇవ్వడం జరిగింది.ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయ బృందం ఆర్. ఏకాంబరం, తండా సదానందం, ఎం . యాకాంబరం, వి నాగేందర్, రాగి బిక్షపతి, జి నాగరాజు, మార్గం శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థినిల పట్ల చిత్తశుద్ధితో విధులు నిర్వహించండి






జాతీయ ఎస్టి కమిషన్ సభ్యులు జాటోతు హుస్సేన్ నాయక్

మహబూబాబాద్ /కేసముద్రం /నవంబర్ 25/అక్షరం న్యూస్ :-మహబూబాబాద్ జిల్లా కేసముద్రం మండలం కాల్వల మోడల్ స్కూల్ మరియు హాస్టల్ లో విద్యార్థులు ఆహారం మరియు ఇతర ఇబ్బందులకు గురవుతున్నారని నేడు పర్యటించడం జరిగింది. విద్యార్థినిలకు సరైన భోజనం అందించడం లేదు కనీస సౌకర్యాలు లేకపోవడం బాధాకరమైన విషయం.హాస్టల్ లో విద్యార్థినిలు ప్రశ్నిస్తే ఇష్టారీతిలో మాట్లాడుతూ తిడుతున్నారు అంటూ విద్యార్థులు ఆవేదన వ్యక్తం చేయడం అధికారుల చిత్తశుద్ధి అనేది ఇక్కడ స్పష్టం అవుతుంది.రేపటి తరాలకు బంగారు భవిష్యత్తును అందించడంలో అధికారులు నిర్లక్ష్యం వహిస్తే సహించేది లేదు ఈ సందర్భంగా పేర్కొన్నారు.

## ఇందిరమ్మ మోడల్ హౌస్ ను లబ్ధిదారులకు చూపించాలి

- ఎంసిపిఐ మండల కార్యదర్శి మర్రిపెల్లి మొగిలి



మహబూబాబాద్ /కేసముద్రం /నవంబర్ 25/అక్షరం న్యూస్ :-కేసముద్రం మండలంలో ఇందిరమ్మ పథకంలో మంజూరైన లబ్దిదారులు ప్రభుత్వం ఇస్తున్న డబ్బులు సరిపోక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఎంసిపిఐ మండల కార్యదర్శి మర్రిపెల్లి మొగిలి అన్నారు. కేసముద్రం ఎంపీడీవో కార్యాలయ ఆవరణలో నిర్మించిన ఇందిరమ్మ మోడల్ హౌస్ వద్ద మంగళవారం ఆయన మాట్లాడుతూ ఒక్కో లబ్దిదారునికి ప్రభుత్వం రూ.5లక్షలు ఇస్తుండగా అప్పులు చేసి రూ.20లక్షల వరకు ఖర్చుపెడుతూ ఇంటిని నిర్మాణం చేస్తున్నారని, దీనివల్ల లబ్దిదారులు అప్పులపాలవుతున్నారని అన్నారు. దీనికి కారణం లబ్దిదారులు నిర్మించాల్సిన ఇంటిపై అవగాహన లేకపోవడమేనని అన్నారు. మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో నిర్మించిన నమూనా ఇందిరమ్మ ఇల్లును లబ్దిదారులకు చూపకపోవడంతో వారికి ఇష్టం వచ్చిన రీతిలో అధిక ఖర్చుతో ఇల్లు నిర్మించుకునేందుకు అప్పులు చేస్తున్నారని తెలిపారు. ప్రభుత్వం సూచించిన ప్రమాణాలతో నిర్మిస్తే రూ.5లక్షలు సరిగ్గా లబ్దిదారులకు సరిపోయి లక్ష్యం నెరవేరడమే కాకుండా ఇల్లు తయారవుతుందని తెలిపారు. రెండో దశ ఇందిరమ్మ ఇళ్ల పథకంలో ఎంపికైన లబ్దిదారులకు మండల పరిషత్ కార్యాలయ ఆవరణలోని నమూనా ఇంటిని చూపి, అవే ప్రమాణాలతో నిర్మించేలా చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ మేరకు కేసముద్రం ఎంపీడీవో క్రాంతికి మంగళవారం పార్టీ తరపున వినతిపత్రాన్ని అందజేశారు. ఆయన వెంట పార్టీ మండల కార్యవర్గ సభ్యుడు జాటోతు బిచ్యానాయక్, దయ్యాల కుమారస్వామి ఉన్నారు.

## అధికారుల నిర్లక్ష్యం- విద్యార్థుల చదువుకు ఆటంకం

- కల్వల మోడల్ స్కూల్ హాస్టల్ కేర్ టేకర్ నీ విధుల నుంచి తొలిగించాలి.
- విధుల పట్ల నిర్లక్ష్యంగా ఉన్న జీసీడిఓ ను సస్పెండ్ చెయ్యాలి



మహబూబాబాద్ /కేసముద్రం /నవంబర్ 25/అక్షరం న్యూస్ :-కేసముద్రం మండలంలోనీ కల్వలలో ఉన్న తెలంగాణ స్టేట్ మోడల్ స్కూల్ హాస్టల్ నీ పరిశీలించడానికి వచ్చిన జాతీయ ఎస్టీ కమిషన్ సభ్యులు హుస్సేన్ నాయక్ కి డెమొక్రటిక్ స్టూడెంట్స్ అసోసియేషన్ విద్యార్థి సంఘం తరపున కలువల మోడల్ స్కూల్ అలాగే హాస్టల్ కు సంబంధించిన సమస్యలకు సంబందించి వారికీ వినతిపత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా డిఎస్ఎ రాష్ట్ర కన్వీనర్ కామగోని శ్రావణ్ మాట్లాడుతూ దాదాపు యాభై మంది విద్యార్థినిలు ఉన్న హాస్టల్లో గత కొన్ని సంవత్సరాల నుండి వారికీ నాణ్యమైన భోజనం విషయంలో అలాగే రక్షణ పరమైన సమస్యలు ఉన్నాయాని ఆయా సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లిన వారు స్పందించడం లేదని, వెంటనే విద్యార్థుల ఆరోగ్యం, రక్షణను దృష్టిలో పెట్టుకుని పౌష్టికమైన ఆహారంతో పాటు స్కూల్ చుట్టూ కాంపౌండ్ వాల్ నిర్మాణం ఎత్తు పెంచి, చుట్టూ ఫెన్సింగ్ ఏర్పాటు చేసి, పాఠశాలకు మంజూరు ఐనటువంటి వంటగది, డైనింగ్ హాల్ నిర్మాణాలను త్వరితగతిన నిర్మాణం చేపట్టి విద్యార్థులకు అందుబాటులోకి తీసుకువచ్చే విధంగా అధికారులను అదేశించాలని, అలాగే స్కూల్ లో నీటి సమస్య లేకుండా శాశ్వత పరిష్కారం చేపట్టాలని, విద్యార్థుల నాణ్యమైన డిమాండ్లను ఎన్ని సార్లు మేరపెట్టుకున్న నెరవేర్చని జీసిడిఓ, ఎస్ఓలపై విచారణ చేపట్టి వారిపై చర్యలు తీసుకోవాల్సిందిగా డిమాండ్ చేసారు. ఈ కార్యక్రమంలో డిఎస్ఎ నాయకులు భువన్, నాని తదితరులు పాల్గొన్నారు.

### కాంగ్రెస్ ప్రభుత్వం అండదండలతో

# ఇసుక మాఫియా చెలరేగిపోతుంది




- ప్రజల అవసరాల కోసం 24 కోట్లతో నిర్మించిన చెక్ డ్యాము ను కూల్చివేసిన ఇసుక మాఫియా
- స్థానిక కాంగ్రెస్ నాయకుల అండతో రేవంత్ రెడ్డి పాలనలో ఇసుక మాఫియా చెలరేగిపోతుంది
- హరీష్ రావు ఘాటు విమర్శ

ఓదెల /పెద్దపల్లి నవంబర్ 25 (అక్షరం న్యూస్) ఓదెల మండలం గుంపుల వద్ద పేల్చిన చెక్ డ్యామ్‌ను గంగుల కమలాకర్, పాడి కౌశిక్ రెడ్డి, దాసరి మనోహర్ రెడ్డి, రసమయి బాలకిషన్, నారదాసు లక్ష్మణ్‌రావుతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..మానేరు నదిపై నిర్మించిన చెక్ డ్యామ్‌ను కూల్చివేసింది కాంగ్రెస్ నేతలేనన్నారు. కాంగ్రెస్ హయంలో చెరువులు, చెక్ డ్యామ్‌ల పేల్చివేత నిత్య చర్యగా మారిందన్నారు. గతంలో పెద్దపల్లి భోజన్న పేట వద్ద హుస్సేన్ మియావాగుపై కూడా చెక్ డ్యామ్ పేల్చివేశారని ఆరోపించారు. గుంపుల వద్ద చెక్ డ్యామ్ కూడా కులలేదని.. పేల్చారని ఇక్కడి రైతులే చెప్తున్నారన్నారు. ఇసుక మాఫియానే కూల్చివేసిందని, కాంగ్రెస్ పాలనలో వేల కొద్ది లారీల్లో ఇసుక తరలిస్తున్నారన్నారు. రాత్రికి రాత్రి చెక్ డ్యామ్ పేల్చేశారని.. భోజన్నపేటలో హుస్సేన్ మియావాగుపై చెక్ డ్యామ్ పేల్చివేస్తుంటే రైతులే పట్టుకున్నారన్నారు. అప్పుడు రైతులే కేసులు పెట్టారని.. పోలీసులు ఇప్పటివరకు దోషులను పట్టుకోలేదని ఆరోపించారు. తాజాగా మరో చెక్ డ్యామ్ పేల్చారని.. అప్పుడే పోలీసులు దోషులను శిక్షిస్తే.. ఈ రోజు గుంపుల చెక్ డ్యామ్‌కు ఈ పరిస్థితి రాకుండేదన్నారు. ఈరోజు వరకు పోలీసులు వాళ్లను పట్టుకోలేదని.. మూడు రోజులు అయిన ఇక్కడి పేల్చవేత దోషులను పోలీసులు పట్టుకోలేక పోయారని ఆరోపించారు. కాంగ్రెస్ పార్టీ వాళ్లను కాపాడుతుందని.. ఆనాడు గుండాలను అరెస్ట్ చేస్తే ఈ రోజు ఇక్కడి చెక్ డ్యామ్ పేల్చకపోయేవాళ్లని.. హైదరాబాద్‌లో ఇండ్లు, ఇక్కడ చెరువులు, చెక్ డ్యామ్‌లు కూలగొొడుతున్నారన్నారు. కేసీఆర్ కట్టుడు.. కాంగ్రెసోళ్ల కూలగొట్టుడని.. మానేరు నది మీద చెక్ డ్యామ్‌లు కట్టి సస్యశ్యామలం చేశామన్నారు. పొంగులేటి శ్రీనివాస్‌కు చెందిన రాఘవ కన్‌స్ట్రక్షన్ కట్టిందని.. చర్యలు తీసుకోవాలంటే పొంగులేటిపై తీసుకోవాలన్నారు. రాఘవ కంపెనీని బ్లాక్ చేయాలన్నారు. పొంగులేటి నుంచి రికవరీ చేయాలని డిమాండ్ చేశారు. ఏడాదికి 6 లక్షల ఎకరాలు నీళ్లు ఇస్తామని ఉత్తమ్ కుమార్ చెప్పిండని..



ఎక్కడ ఇచ్చారో చెప్పాలన్నారు. కమిషన్ల పేరిట కాలయాపన చేస్తున్నారని.. రెండేళ్లు అయిన కాళేశ్వరం రిపేర్ చేయడం లేదని.. కాళేశ్వరం కింద ఉన్న కాలువలు తవ్వడం లేదన్నారు. కాలువలు తవ్వితే కేసీఆర్‌కు పేరు వస్తుందని రైతును గోసపెడుతున్నారన్నారు. కాళేశ్వరం కూలిందని రేవంత్ రెడ్డి అంటున్నాడని.. మల్లన్న సాగర్ నుంచి హైదరాబాద్‌కు తీసుకుపోతున్న నీళ్లు కాళేశ్వరంవికావా అంటూ ప్రశ్నించారు. ఈ బ్లాస్టింగ్స్ చూస్తే కాళేశ్వరం కూడా పేల్చారని అనుమానం వస్తుందన్నారు. పెద్దపల్లిలో జిలిటెన్ స్టిక్స్‌తో కాంగ్రెస్ నాయకులు రెడ్ హ్యాండెడ్‌గా దొరికారని.. ఇసుక మాఫియాతో రూ.24 కోట్లు రికవరీ చేయాలన్నారు. ఎండాకాలం లోపే చెక్ డ్యామ్ నిర్మించాలని.. ఇసుక మాఫియాలో మంత్రుల వాటా ఉందని.. రాత్రిపూట పెద్దశబ్దం వినపడిందని అని మత్స్యకారులు చెప్తున్నారన్నారు. లక్ష క్యూసెక్కుల వరద వస్తే కూడా ఈ చెక్ డ్యామ్ చెక్కు చెదరలేదన్నారు. కూలితే రాత్రే ఎందుకు కూలింది? కూలలేదు కూల్చారు అంటూ ఆరోపించారు. కాంగ్రెస్‌కు రైతుల కన్నా ఇసుక మాఫియా ముఖ్యమన్నారు. టెర్రరిస్టులు కూడా ఇలాంటి పనులు చేయరని, టెర్రరిస్టులకు మించిపోయారని.. ఇసుక మాఫియా దోషులను శిక్షించకుంటే రాష్ట్రంలో మరిన్ని చెక్ డ్యామ్‌లు పేలుస్తారన్నారు. కేసీఆర్‌పై కోపంతో రాష్ట్ర రైతుల నోట్లో మట్టికొడుతున్నారని.. కాళేశ్వరం కూలిందని రేవంత్‌రెడ్డి అంటున్నాడని.. కాళేశ్వరంలో భాగంగా కట్టిన మల్లన్న సాగర్ నుంచి రూ.8వేల కోట్లతో హైదరాబాద్‌కు పైపులైన్ వేస్తా అంటున్నాడన్న హరీశ్‌రావు.. మల్లన్న సాగర్ ఎవరు కట్టారు నీ తాత కట్టిండా..? కేసీఆర్ కాదా? అంటూ ప్రశ్నించారు. ఇసుక మాఫియాపై ఉన్నత స్థాయి విచారణ జరగాల్సిందేనన్నారు. నిందితులు ఎవరైనా వారి నుంచి రూ.24కోట్లు రికవరీ చేయాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కంశ్ రెడ్డి కరీంనగర్ ఎమ్మెల్యే గంగుల కమలాకర్ మాజీ ఎమ్మెల్యేలు రవిశంకర్ సంజయ్ రసమయి బాలకిషన్ దాసరి మనోహర్ రెడ్డి మాజీ జెడ్పిటిసి గంట రాములు తోపాటు వివిధ గ్రామాల పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారుల

### ఎమ్మెల్యే కార్యాలయం ముట్టడిని

# అడ్డగించిన పోలీసులు.. మాజీ ఎమ్మెల్యే చందర్ అరెస్ట్

జ్యోతి నగర్ ఎన్టిపిసి నవంబర్ 25 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్



కూల్చివేతకు గురైన చిరు వ్యాపారులకు సింగరేణి ద్వారా నిర్మాణం చేస్తున్న వ్యాపార సముదాయంలో ఉచితంగా కేటాయించాలని, రామగుండం ప్రజల మనోభావాలు దెబ్బతీసేలా పారిశ్రామిక ప్రాంతంలో కూల్చివేతకు గురైన 46 మైసమ్మ గుడులను వెంటనే నిర్మాణం చేసి, కూల్చివేసిన వారిపై పోలీసు కేసులు నమోదు చేయాలని డిమాండ్ చేస్తూ రామగుండం మాజీ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు కోరుకంటి చందర్ పిలుపునిచ్చిన ‘ఛలో ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం’ కార్యక్రమాన్ని పోలీసులు భగ్నం చేశారు. సోమవారం రాత్రి పలువురు బీఆర్ఎస్ నాయకులను అరెస్టు చేసి గోదావరిఖని వన్ టౌన్ పోలీస్ స్టేషన్, మంచిర్యాల జిల్లా జైపూర్ పోలీస్ స్టేషన్ కు తరలించగా, మంగళవారం క్యాంపు కార్యాలయం ముట్టడికి పలువురు బీఆర్ఎస్ శ్రేణులతో కలిసి స్థానిక కళ్యాణ్ నగర్ నుండి ర్యాలీగా బయలుదేరిన చందర్ ను వన్ టౌన్ సీఐ ఇంద్రసేనా రెడ్డి ఆధ్వర్యంలో పోలీసులు అదుపులోకి తీసుకుని, జైపూర్ పోలీస్ స్టేషన్ కు తరలించారు. క్యాంపు కార్యాలయం వద్ద పోలీసులు గట్టి బందోబస్తు చేపట్టారు. ప్రజలు, వాహనదారులు, నాయకులు, కార్యకర్తల రాకపోకలను నిశితంగా గమనించారు. ఈ సందర్భంగా చందర్ మాట్లాడుతూ రామగుండంలో ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ నియంతలా వ్యవహరిస్తూ ప్రజలపై, చిరు వ్యాపారులపై బుల్డోజర్ పాలన కొనసాగిస్తున్నారని మండిపడ్డారు. మైసమ్మ గుడులను కూల్చిన వారిపై కేసులు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకోవాలని, అలాగే కూల్చివేతకు గురైన చిరు వ్యాపారులకు సింగరేణి నిర్మిస్తున్న నూతన వ్యాపార సముదాయంలో ఉచితంగా దుకాణాలు ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. మైసమ్మ గుడులను ఎవరు కూల్చారో ప్రజలకు నిజానిజాలు చెప్పాల్సిన బాధ్యత ఎమ్మెల్యేపై ఉందని అన్నారు. ప్రజల ఆత్మగౌరవం దెబ్బతీసేలా వ్యవహరించిన అధికారులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. రామగుండంలో ప్రజాపాలన కాదు, పోలీసు పాలన నడుస్తోందని ఆయన విమర్శించారు. ఇంకా ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు బొడ్డు రవీందర్, బాదె అంజలి, చెలకలపల్లి శ్రీనివాస్, మేడి సదానందం, నారాయణదాసు మారుతి, నూతి తిరుపతి, మెతుకు దేవరాజ్, జక్కుల తిరుపతి, దొమ్మేటి వాసు, బుర్రి వెంకటేష్, సట్టు శ్రీనివాస్, నీరటి శ్రీనివాస్, ఇరుగురాళ్ల శ్రావణ్, జిట్టవేన ప్రశాంత్ కుమార్, కిరణ్ జీ, చింటూ, ఆవునూరి వెంకటేష్, ముద్దసాని సంధ్యా రెడ్డి, లక్ష్మి, రాజేష్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.



## ఉపాధి అవకాశాల కల్పనే యాదవ ట్రస్ట్ లక్ష్యం

- 28న పెద్దపల్లిలో మెగా ఉద్యోగ మేళా
- వైసీటి జిల్లా అధ్యక్షుడు మారం తిరుపతి యాదవ్




పెద్దపల్లి టౌన్ నవంబర్ 25 అక్షరం న్యూస్

జిల్లాలోని నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలను కల్పించాలనే లక్ష్యంతో యాదవ చారిటబుల్ ట్రస్ట్ తొమ్మిదవ వార్షికోత్సవం సందర్భంగా ఈ నెల 28న పెద్దపల్లిలో మెగా ఉద్యోగ మేళా నిర్వహించనున్నట్లు ట్రస్ట్ జిల్లా అధ్యక్షులు మారం తిరుపతి యాదవ్ తెలిపారు. మంగళవారం పెద్దపల్లి ప్రెస్ క్లబ్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన ట్రస్ట్ సభ్యులతో కలిసి ఉద్యోగ మేళాకు సంబంధించిన పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈసందర్భంగా మారం తిరుపతి యాదవ్ మాట్లాడుతూ సుమారు1000 మంది నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు కల్పించే లక్ష్యంతో దాదాపు18 కంపెనీలు ఈ మేళాలో పాల్గొంటాయని వివరించారు. ఈ కార్యక్రమం పెద్దపల్లి శాంతినగర్‌లోని సబ్-రిజిస్ట్రార్ కార్యాలయం భవన ఆవరణంలో ఉదయం 10 గంటల నుండి ఉద్యోగ నియామకాలకు ఇంటర్వ్యూలు నిర్వహించనున్న పేర్కొన్నారు. ఈ కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించనున్నారని తెలిపారు. ఈ జాబ్ మేళాను జిల్లాలోని అన్ని వర్గాల నిరుద్యోగ యువతీ యువకులు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. ఈ సమావేశంలో ట్రస్ట్ నాయకులు బత్తిని లక్ష్మణ్ యాదవ్, మల్లెత్తుల నాగరాజు యాదవ్, తమ్మడ బోయిన ఓదెలు యాదవ్, సభ్యులు ఎలుక కొమరయ్య, తువ్వ సతీష్ తదితరులు పాల్గొన్నారు

## కార్పొరేషన్ అభివృద్ధికి శక్తివంచన లేకుండా కృషి

- ప్రజల మౌలికావసరాలు తీర్చే బాధ్యత విస్మరించను
- ప్రతి బస్తి, గ్రామాన్ని అన్నివిధాలా అభివృద్ధి చేస్తున్నాం
- గాజులరాజం బస్తీలో రూ.45లక్షల అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే కూనంనేనీ శంకుస్థాపన
- అభివృద్ధి పనుల్లో నాణ్యత లోపిస్తే ఉపేక్షించేదిలేదు




భద్రాద్రి కొత్తగూడెం జిల్లా/ కొత్తగూడెం/ నవంబర్ 25 /అక్షరం న్యూస్: కొత్తగూడెం కార్పొరేషన్ అభివృద్ధికి శక్తివంచన లేకుండా కృషి చేస్తున్నానని, గడిచిన రెండేళ్లకాలంలో వివిధ పథకాల్లో మంజూరైన నిధులతో రోడ్లు, డ్రైన్లు, అంతర్గత రహదారులు, విద్యుత్ వంటి అభివృద్ధి పనులు ఎనభై శాతం మేర పూర్తి చేశామని కొత్తగూడెం శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావు అన్నారు. కొత్తగూడెం కార్పొరేషన్ 57వ డివిజన్ పరిధిలోని గాజులరాజం బస్తి, హనుమాన్ బస్తి పరిధిలో రూ.35 లక్షల వ్యయంతో చేపట్టనున్న సిసి రోడ్డుకు, రూ.10 లక్షల వ్యయంతో చేపట్టనున్న కమ్యూనిటీ హాల్ అదనపు పనులకు మంగళవారం కూనంనేని శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటైన సభలో కూనంనేని మాట్లాడారు. ప్రజలకు కావాల్సిన మౌలిక వసతులు కల్పించే భాధ్యతను విస్మరించబోమని, ప్రతి సమస్యను, ప్రజల ఫిర్యాదులతో పనిలేకుండా వారి అవసరాలను గుర్తించి వాటి పరిష్కారం కోసం కృషిచేస్తున్నామని అన్నారు. పట్టణంలో శంకుస్థాపనలు పూర్తయిన అభివృద్ధి పనులు నాణ్యతతో పదికాలాలపాటు నిలిచివుండేలా చేపట్టాలని, నాణ్యత లోపిస్తే ఉపేక్షించేదిలేదని స్పష్టం చేశారు. తమ ప్రాంతంలో జరుగుతున్న అభివృద్ధి పనులను పర్యవేక్షించాల్సిన బాధ్యత కేవలం అధికారులదేకాదని ప్రజలు సైతం ఎలాంటి అనుమానాలున్న సంబంధిత ధికారులకు ఫిర్యాదు చేసి అవినీతికి చోటులేకుండా బాధ్యతా వ్యవహరించాలని కోరారు. పనులను త్వరితగతిన పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తేవాలని అధికారులు, గుతేదారులను ఆదేశించారు. కార్యక్రమంలో మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్, సీపీఐ జిల్లా కార్యదర్శి ఎస్ కే సాబీర్ పాషా, గ్రంధాలయ చైర్మన్ వీరబాబు, కాంగ్రెస్ నాయకులు నాగా సీతారాములు, కార్పొరేషన్ కమిషనర్ సుజాత, ట్రైని కమిషనర్ అభిలాష్, డిఈ రవి కుమార్, ఏఈ శ్రీకాంత్, మెప్మా డిఎంసీ రాజేష్, మాజీ కౌన్సిలర్ సాహెరా బేగం, 3టౌన్ పట్టణ కార్యదర్శి, మాజీ కౌన్సిలర్ ఎండి యూసఫ్, అబ్దుల్ రహమాన్, మసూద్, జోగం రామ్మూర్తి, బండారి రాములు, డి శ్రీను, మౌలాన, రాజు, పాపారావు, పిల్లి రామస్వామి, జయలక్ష్మి, రమ, సరోజ, రాజకుమారి, కటుకూరి అనూష తదితరులు పాల్గొన్నారు.



# మహిళల ఆర్థికాభివృద్ధికి ప్రభుత్వ చేయూత అభినందనీయం

- వడ్డీలేని రుణాలతో మహిళా సాధికారతకు చేయూత
- పొదుపుసంఘాల మహిళలు వ్యాపార రంగంలో రాణించాలో ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు
- మహిళా సంఘాలు పటిష్టంగా ఉంటేనే గ్రామీణ ఆర్థిక వ్యవస్థ బలోపేతం జిల్లా కలెక్టర్: జితేష్ వి పాటిల్
- నియోజకవర్గ గ్రామీణ మహిళలకు వడ్డీలేని రుణాల చెక్కులు అందించిన ఎమ్మెల్యే, జిల్లా కలెక్టర్



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా/కొత్తగూడెం/ నవంబర్ 25/ అక్షరం న్యూస్:

పొదుపు సంఘాలకు వడ్డీలేని రుణాలు అందించడం మహిళా సాధికారతకు చేయూత అందించడమేనన, మహిళలకోసం మరిన్ని పథకాలు ప్రవేశపెట్టి అమలుచేయాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని కొత్తగూడెం శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావు అన్నారు. కొత్తగూడెం క్లబ్ లో మంగళవారం జరిగిన కార్యక్రమంలో చుంచుపల్లి, పాల్వంచ, సుజాతనగర్, లక్ష్మీదేవిపల్లి మండలాల గ్రామీణ పొదుపు సంఘాల మహిళలకు ప్రభుత్వం మంజూరు చేసిన వడ్డీలేని రుణాల చెక్కులను జిల్లా కలెక్టర్ తో కలిసి ఎమ్మెల్యే కూనంనేనీ అందించారు. ఈ సందర్భంగా ఏర్పాటైన సభలో కూనంనేని మాట్లాడుతూ వడ్డీలేని రుణాలు మహిళల ఆర్థికాభివృద్ధికి, వ్యాపార విస్తరణకు ఎంతో దోహదపడతాయని అన్నారు. ఈ నిధులను పొదుపు సంఘాల సభ్యులు సద్వినియోగం చేసుకొని, వ్యాపారాల్లో రాణించి, మరింత మందికి ఉపాధి కల్పించే స్థాయికి ఎదగాలని సూచించారు. మహిళల ఆర్థికాభివృద్ధి కోసం ప్రభుత్వం తనవంతు కృషి చేస్తోందని, ఈ కృషి మరింత మెరుగుపర్చి స్త్రీ శక్తిని ప్రోత్సహించాలని కోరారు. జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ మాట్లాడుతూ మహిళా సంఘాలు పటిష్టంగా ఉంటేనే గ్రామీణ ఆర్థిక వ్యవస్థ బలోపేతం అవుతుందని, అందుకే పొదుపు సంఘాలకు ప్రభుత్వం అత్యధిక ప్రాధాన్యత ఇస్తూ ప్రోత్సహిస్తుందని, దీన్ని పూర్తిస్థాయిలో గ్రామీణ మహిళలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో కార్యక్రమంలో మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ సిపిఐ జిల్లా కార్యదర్శి సాబీర్ పాషా, చుంచుపల్లి మండల కార్యదర్శి వాసిరెడ్డి మురళి, సహకార సంఘ అధ్యక్షులు మండే హనుమంతరావు, మాజీ డిసిసిబి చైర్మన్ కొత్వాల శ్రీనివాస్, గ్రంథాలయ చైర్మన్ పసుపులేటి వీరబాబు, కొత్తగూడెం తాసిల్దార్ పుల్లయ్య, అదనపు డిఆర్ డిఏ నీలేష్, చుంచుపల్లి ఎంపీడీఓ సుభాషిణి, డ్వాక్రా సంఘాలు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.





## యాదవట్రస్టు ఆద్వర్యంలో 28న మెగా ఉద్యోగమేళా

- సద్వినియోగం చేసుకోవాలని నేతల పిలుపు..




పెద్దపల్లి, ప్రతినిధి నవంబర్ 25 అక్షరం న్యూస్‌బీ

యాదవ చారిటబుల్ ట్రస్టు ఆద్వర్యంలో నవంబర్ 28న మెగా ఉద్యోగమేళా నిర్వహించనున్నట్లు యాదవ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మారం తిరుపతి యాదవ్, రాష్ట్ర ఉపాధ్యక్షులు శిలారపు పర్వతాలు తెలిపారు. మంగళవారం పెద్దపల్లి ప్రెస్ క్లబ్బులో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ, యాదవ చారిటబుల్ ట్రస్టు 9వ వార్షికోత్సవం సందర్భంగా జాబ్ మేళా చేపడుతున్నట్లు, వెయ్యిమంది మంది నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు కల్పించేవిధంగా ప్రణాళికలు చేసినట్లు వివరించారు. నిరుద్యోగులు జాబ్ మేళాను సద్వినియోగం చేసుకోవాలని వారు పిలుపునిచ్చారు. పెద్దపల్లి సబ్ రిజిస్ట్రారు కార్యాలయం వద్ద ఉదయం 10గంటల నుండి ఉద్యోగ నియామకాలకు ఇంటర్వ్యూలు జరుగునని తెలిపారు. అనంతరం జాబ్ మేళా పోస్టరును ఆవిష్కరించారు. ఈ సమావేశంలో నాయకులు పలువురు నాయకులు పాల్గొన్నారు.

## సామాజిక కార్యకర్త జడ్సన్ అరెస్టు అప్రజాస్వామికం

- రిటైర్డు ఎంప్లాయిస్ అసోసియేషన్ నేతలు..




పెద్దపల్లి, టౌన్న వంబర్ 25 అక్షరం న్యూస్‌బీ

పదవి విరమణ పొందిన ఉద్యోగుల పక్షాన ఉద్యమిస్తున్న సామాజిక కార్యకర్త బక్క జడ్సన్ అరెస్టు అప్రజాస్వామికమని రిటైర్డు ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షుడు మహేందర్ రెడ్డి అన్నారు. ఈమేరకు మంగళవారం విడుదల చేసిన ఒక ప్రకటనలో ఆయన మాట్లాడుతూ, 2004 మార్చి నుండి రిటైర్డు ఉద్యోగులకు రావాల్సిన బకాయిలను చెల్లించకుండా కాంగ్రెస్ ప్రభుత్వం ఇబ్బందులకు గురిచేస్తున్నదని, ఇదేవిషయమై రాష్ట్రవ్యాప్తంగా ఆందోళన కార్యక్రమాలు చేపట్టినా ఫలితం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. తమకు మద్దతుగా రాష్ట్ర గవర్నరును కలవడానికి వెళ్ళగా జడ్సన్ ను అరెస్టు చేశారని ఆయన తెలిపారు. ప్రభుత్వం ఇప్పటికైనా తమ సమస్యలను పరిష్కరించాలని ఉపాధ్యక్షులు దామోదరరెడ్డి, ప్రధాన కార్యదర్శి సత్యనారాయణ, కోశాధికారి సురేష్, గౌరవ అధ్యక్షులు సత్యనారాయణ, మహిళా కార్యదర్శి రమాదేవి, రాష్ట్ర కార్యదర్శి నంబయ్య తదితరులు ఆ ప్రకటనలో డిమాండ్ చేశారు.

## మాతృ మరణాలపై అవసరమైన చర్యలు తీసుకోవాలి

- జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డా. వి. వాణిశ్రీ
- వైద్య ఆరోగ్య సిబ్బందితో నివారణపై ప్రత్యేక సమీక్ష




పెద్దపల్లి ప్రతినిధి నవంబర్ 25 అక్షరం న్యూస్‌బీ

పెద్దపల్లి జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ కార్యాలయంలో మంగళవారం మాతృ మరణాలపై సమీక్ష సమావేశాన్ని జిల్లా వైద్య మరియు ఆరోగ్యశాఖ అధికారి డా. వి. వాణిశ్రీ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూజిల్లాలో ఇటీవల రెండు మాతృ మరణాలు నమోదయ్యాయని, వాటిలో ఒకటి ˊద్దలపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో, మరోటి ఓదెల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో చోటుచేసుకున్నాయని తెలిపారు. ఈ రెండు ఘటనలపై స్థానిక సిబ్బందితో సమగ్ర సమీక్ష చేపట్టి, కారణాలను పరిశీలించినట్టు చెప్పారు. మాతృ మరణాలను పూర్తిగా నివారించడానికి ఎర్లీ రిజిస్ట్రేషన్‌ను ప్రోత్సహించడం, గర్భిణులకు నాలుగు %ూచీజం% తప్పనిసరిగా చేయించడం, ముందస్తుగా బర్త్ ప్లానింగ్ చేయించడం అత్యంత ముఖ్యమన్నారు. అదనంగా, హై రిస్క్ గర్భిణీలను ముందుగానే గుర్తించి, వారికి తగిన చికిత్సలు, వైద్య సేవలు సమయానుసారం ఆసుపత్రులలో అందేలా చూడాలని సూచించారు. సమావేశంలో ప్రోగ్రామ్ అధికారులు డా. బి. శ్రీరాములు, కె.వి. సుధాకర్ రెడ్డి, గైనకాలజిస్ట్ డా. స్రవంతి, పిల్లల వైద్య నిపుణులు డా. రవీందర్, గద్దలపల్లి వైద్య అధికారి డా. సృజన్, ఓదెల వైద్య అధికారి షబాజ్ ఖాన్, నర్సింగ్ సూపరింటెండెంట్ శ్రీమతి వి. జమున సహా ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

Printed, Published and Owned by Shaik Yacoob Pasha, at Sri Venkateshwara Printers. Published at 7-4-29, Medarabasti Kothagudem, Bhadradri Kothagudem Districrt-507 101, Districrt : Khammam Editor: Shaik Yacoob Pasha, RNI NO. TELTEL/2018/75419, e-mail: aksharamtsnews@gmail.com. Mobile : 9391690609